ఆదివారం
గత వారం జిల్లాపై ట్వోస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 225 పేజీలు: 8+16 వెల: 6.50

గాంధీ ఆసుపత్రిలో మహిళా డాక్టర్‌పై దాడి 3

సెమీ కండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్: ప్రధాని 5

# కబ్జాదారులు జైలుకే

## చెరువులు, నాలాల్లోని ఆక్రమణలన్నీ కూల్చివేస్తాం

### ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ వాసులు గడువులోగా ఖాళీ చేయాలి

### మూసీలోని ఆక్రమణలను తొలగించి వారికి డబుల్ బెడ్ ఇళ్లు: ఎస్‌ఐల పాసింగ్ ఔట్ పెరేడ్‌లో సిఎం రేవంత్



బుధవారం హైదరాబాద్‌లోని పోలీసు అకాడెమిలో ఎస్‌ఐల పాసింగ్‌ఔట్ పెరేడ్‌లో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో చెరువులు, నాలాల ఆక్రమణలను తొలగించే విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకోసం ఏర్పాటైన హైడ్రాను మరింత పటిష్టం చేస్తామని, ఈ విషయంలో మరో ఆలోచనే లేదని, కబ్జాదారులను జైళ్లకు పంపుతామని ఆయన పేర్కొన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో ఇళ్లు నిర్మించుకున్న వారు గడువులోగా ఖాళీ చేయాల్సిందేనని, మూసీ సుందరీకరణలో భాగంగా ఇందులోని ఆక్రమణ లను తొలగించి ఇక్కడున్న వారికి డబుల్ బెడ్ రూంలు కేటాయించి వారు గౌరవంగా బతికేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. శివార్లలోని హిమాయత్ సాగర్‌లో గల రాజ్‌బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమిలో బుధవారం ఉదయం జరిగిన ఎస్‌ఐల పాసింగ్ అవుట్ పరేడ్‌కు సిఎం ముఖ్య అతిథిగా హాజరై వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైడ్రా ఏర్పాటుకు గల కారణాలను, చెరువులు, నాలాల ఆక్రమ ణల వల్ల తలెత్తుతున్న సమస్యల గురించి సవివరంగా చెబుతూ ఈ విషయంలో సర్కారు వైఖరిని పునరుద్ఘటించారు. హైదరాబాద్ మహా నగరంలో చెరువులు, నాలా >>7

**262 అక్రమ నిర్మాణాలు కూల్చివేత**

111.72 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం: ప్రభుత్వానికి హైడ్రా నివేదిక 2




## 70 యేళ్లు నిండిన వృద్ధుల వైద్యానికి 5లక్షలు

### ఆయుష్మాన్ భారత్‌లో 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి

### జలవిద్యుత్ ప్రాజెక్టులకు రూ.1,21,471 కోట్లు

### మిషన్ మౌసమ్ కోసం రూ.2 వేల కోట్లు: కేంద్రకేబినెట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆయుష్మాన్‌భారత్‌పథకాన్ని 70 ఏళ్లు నిండిన వృద్ధులందరికీ వర్తింపచేస్తు నిర్ణయం తీసుకుంది. దీనితో దేశంలోని ఆరుకోట్లమంది వృద్ధులకు ప్రయోజనం కలుగుతుంది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని కూడా పెంచేఏందుకు కేంద్రం భారీ నిధులు కేటాయించింది. అలాగే జలవిద్యుత్‌ప్రాజెక్టులద్వారా విద్యుత్ ఉత్పత్తిని >>2

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా సెప్టెంబరు '17'

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

### హైదరాబాద్‌లో రేవంత్, జిల్లాల్లో మంత్రుల పతాకావిష్కరణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్11:** సెప్టెంబర్ 17పై రేవంత్‌రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 17న ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు. 32 జిల్లాల్లో జెండా ఆవిష్కరించే ప్రజాప్రతినిధుల పేర్లను ప్రభుత్వం ఖరారు చేసింది. గత కొంతకాలంగా సెప్టెంబర్ 17 నిర్వహణపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా పేర్కొంటూ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆ రోజు మంత్రులు,ప్రజాప్రతినిధులు ఆయా జిల్లాలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఈ మేరకు వారి పేర్లతో కూడిన జాబితాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ శాంతికుమారి విడుదల చేశారు. ఆదిలాబాద్-షబ్బీర్ అలీ(ప్రభుత్వ సలహాదారు),భద్రాద్రి కొత్తగూడెం-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హనుమకొండ-మంత్రి కొండాసురేఖ,జగిత్యాల-ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్,జయశంకర్ భూపాలపల్లి-పోడెం వీరయ్య (కార్పొరేషన్ చైర్మన్),జనగాం-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,జోగులాంగ గద్వాల-ఏపి జితేందర్‌రెడ్డి (ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి), కామారెడ్డి-పటేల్ రమేశ్‌రెడ్డి(కార్పొరేషన్ చైర్మన్) కరీంనగర్-మంత్రి శ్రీధర్‌బాబు,ఖమ్మం-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, కుమురంభీం అసిఫాబాద్-బండ ప్రకాశ్(మండలి వైస్ చైర్మన్)మహబూబాబాద్-ప్రభుత్వ విప్ జె.రామచందర్ నాయక్)మహబూబ్‌నగర్-మంత్రి జూపల్లి కృష్ణారావు, మంచిర్యాల-హర్కర వేణుగోపాల్‌రావు(ప్రభుత్వ సలహాదారు) మెదక్- కె.కేశవరావు (ప్రభుత్వ సలహాదారు) మేడ్చల్-ఎమ్మెల్సీ పట్నంమహేందర్‌రెడ్డి, >>2

## కట్టుబట్టలే మిగిలాయి..

### ఇళ్లు, పంటలు కొట్టుకుపోయాయి..

### దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆవేదన

### తండాలలో గుండెలుపగిలే దైన్యం..

### రక్షించాలని కేంద్ర బృందాన్ని వేడుకొన్న వరద బాధితులు



ఖమ్మం జిల్లాలో బుధవారం కేంద్ర బృందానికి గోడు వెళ్లబోసుకుంటున్న వరద బాధితులు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** వరదలు బీభత్సాన్ని సృష్టించాయి. పంటలు, ఇంట్లో సామాన్లు, నిత్యావసర సరుకులు కళ్లముందే కొట్టుకుపోయాయి. ఒంటి మీద బట్టలు మినహా మరేమి మిగలకుండా ఇండ్లను వదలి గూడు చెదిరి దిక్కుతొచని స్థితిలో ఉన్నాం. ఆదుకోండి మహాప్రభో అంటూ వరద బాధితులు కేంద్ర బృందం ముందు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర బృందం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించింది. ఆరుగురు ప్రతినిధుల కేంద్ర బృందం జిల్లాకు వచ్చి రెండు గ్రూపులుగా విడిపోయారు. ఒక గ్రూపు పంట నష్టం, మరో గ్రూపు రోడ్లు, వంతెనలు, ఇండ్లు, రహదారుల నష్టాన్ని అంచనా వేసే పనిలో భాగంగా పర్యటించారు. పంట నష్టం అంచనా వేసే గ్రూపు కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం, పాలేరు వరద కాలువను పరిశీలించారు. రెండో గ్రూపు ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లోని రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, నష్టపోయిన ప్రాంతాల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హైద్రాబాద్ నుంచి కారులో వచ్చిన కేంద్ర బృందం కూసుమంచి మండలం నాయకన్‌గూడెం సమీపంలో గల టోల్‌ప్లాజా సమీపంలో ఆగి ఇక్కడ దెబ్బతిన్న నేషనల్ రోడ్డును పరిశీలించారు. అక్కడే నిల్చోని పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. పాలేరు సమీపంలో గండ్లు పడిన నాగార్జున సాగర్ ఎడుమ కాలువను సందర్శించారు. ఇక్కడే జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న బాధితులు భారీ వర్షాల వల్ల మున్నేరు పొంగి ప్రవహిస్తుండటంతో వరితోపాటు, మిగిలిన పంటలన్ని కొట్టుకుపోయాయి. ప్రభుత్వం ఆదుకోకపోతే భవిష్యత్తులో వ్యవసాయంచేసే స్థితిలో లేమని రైతులు వారు ఆవేదనను వ్యక్తం చేశారు.లోక్యాతండాకు చెందిన హలావత్ నరిసింహారావు బాధితుడు అనే రైతు మాట్లాడుతూ ఈ నష్టం పూడేదట్లా మేము బ్రతికేది ఎట్లా మా పిల్లలను బ్రతికించుకునేది ఎట్లా అంటూ తీవ్రమైన ఆవేదనను వెలబుచ్చడంతో బృందంలోని సభ్యులు సైతం ఆ రైతును సముదాయించారు. అటు తర్వాత మల్లాయిగూడెం వద్ద కొట్టుకుపోయి ఆనవాళ్లు లేకుండా పోయిన రోడ్డు చూసి ఆశ్చర్యపోయారు. తదనంతరం ఎర్రగడ్డ తండా వద్ద గల భక్తరామదాసు ప్రాజెక్టును పరిశీలన చేయగా రెండు మోటర్ల యూనిట్లు నీట మునిగి ఒండు మట్టితో నిండిపోయాయి. ఇవి తక్షణమే బాగుచేయాలని బాగు చేసి భక్తరామదాసు >>2

## వరదనష్టంపై అమిత్‌షాకు చౌహాన్ నివేదిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు కేంద్ర వనయవసాయ శాఖమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వివరించారు. బుధవారం న్యూఢిల్లీలో తెలుగురాష్ట్రాలవరదనష్టానికి సంబంధించిన తొలి నివేదికను హోంమంత్రి అమిత్‌షాకు వ్యవసాయ మంత్రిశివరాజ్‌సింగ్ చౌహాన్ అందచేసారు.చౌహాన్ తనసోషల్‌మీడియా ఖాతాలో ఈ సమాచారం వెల్లడించారు. ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగురాష్ట్రాల్లో వరదనీరు పోటెత్తింది. దీనితో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మంజిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ఈ రెండుజిల్లాల్లోని పలుప్రాంతాలు ఇప్పటికీ జల దిగ్బంధంలో ఉన్నట్లు ఆయన నివేదికలో వెల్లడించారు. పదులసంఖ్యలోమరణాలుకూడా సంభవించాయి. వేలాదిమందిప్రజలునిరాశ్రయులయ్యారని నివేదికలో వెల్లడించిన కేంద్ర మంత్రి రాష్ట్రాలలో జరుగుతున్న సహాయకచర్యలు కూడా తన నివేదికలోప్రస్తావించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా శివరాజ్‌సింగ్‌చౌహాన్ స్వయంగా రెండు తెలుగురాష్ట్రాల్లోపర్యటించి నేరుగాప్రజలను కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు. తక్షణసాయం కింద ఇప్పటికే 3300 కోట్ల తక్షణసాయం కేంద్రంప్రకటించింది.



## పదేళ్లుగా ప్రజాస్వామ్యం విచ్ఛిన్నం

### అమెరికా మీడియాతో రాహుల్ గాంధీ



### విదేశీ గడ్డపై భారత్‌ను అవమానించడం రాహుల్‌కు అలవాటే: కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

**వాషింగ్టన్, సెప్టెంబర్ 11:** ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ బిజెపి విధానాలపై చేస్తున్న వ్యాఖ్యలు అధికార బిజెపికి తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి. గత పదేళ్లలో భారత్‌లో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని, కానీ ప్రస్తుతం నిలదొక్కుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీచేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రులు, కీలక బిజెపినేతలు సైతం విమర్శల దాడిచేస్తున్నారు. న్యూఢిల్లీలోని సోనియా నివాసం వద్ద బిజెపి కార్యకర్తలు పెద్దపెట్టున నిరసన ప్రదర్శన నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అగ్రనేతలపైనా నిరసన నినాదాలు చేసారు. రాహుల్ గాంధీ తన అమెరికా పర్యటనలో వాషింగ్టన్ డిసిలోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ భారతప్రజాస్వామ్య వ్యవస్థ విచ్ఛిన్నం అయిందని, ఇటీవలి కాలంలోనే కొంత నిలదొక్కుకుంటున్నదని పరోక్షంగా ఇండియా కూటమి విజయాన్ని ప్రస్తావిస్తూ చెప్పారు.ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ దానిని పడగొడుతున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని మా నుంచి దూరం చేశారు. అదంతా నా కళ్ల ముందే జరిగింది. మా శాసన సభ్యులు అనూహ్యంగా బిజెపి సభ్యులయ్యారు. దేశ ప్రజాస్వామ్యంపై దాడి జరిగింది. బలహీనంగా మారిపోయింది. ఇప్పుడు >>2

## పనుల్లో వేగం పెంచండి

### భూ నిర్వాసితులకు సత్వర పరిహారం

### ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులను గౌరవించాలి

### 2025 మార్చికి విద్యుదుత్పత్తి లక్ష్యం చేరాలి

### రెండవ యూనిట్‌లో ట్రయల్‌రన్ ప్రారంభం

### సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి



బుధవారం యాదాద్రి రెండో యూనిట్ ట్రయల్‌రన్ స్విచ్ అన్ చేస్తున్న డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చేందుకు దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో టిజెన్‌కో అధ్వర్యంలో 4000 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి టీజెన్‌కో అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. వైటిపిఎస్ అభివృద్ధి, రెండవ యూనిట్లో అయిల్ సింక్రోనైజేషన్ ప్రక్రియపై సంబంధిత టీజెక్కో ఉన్నతాధికారులతో సమీక్షించారు. స్టేజ్-1లో భాగంగా ఒకటి,రెండు యూనిట్‌ట్రయల్‌రన్ అధికారికంగా నిర్వహించారు. >>2

## విద్యార్థులా.. కూలీలా?



### అగమ్య గోచరంగా ఇంజినీరింగ్ స్టూడెంట్స్ భవిష్యత్తు

### చిన్న చిన్న సర్కారీ కొలువులకు సైతం దరఖాస్తులు

### 15 నుంచి 20 శాతం మందికే అవకాశాలు

### యేటా 70 వేల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు

### సివిల్ ఇంజనీరింగ్ చేసి బిల్డర్ వద్ద సైట్ ఇంజనీర్‌గా ఉద్యోగం

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కొన్నేళ్ల క్రితం వరకు ఇంజనీరింగ్ చదవడం అంటే చాలా గగనంగా ఉండేది. ఇంజనీరింగ్ చదవడం కూడా ఎంబీబీఎస్ చదవడం అంత కష్టంగా ఉండేది.. సీటు దొరకడం కూడా అంతే కష్టంగా ఉండేది. కానీ 2008లో రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకి విపరీతంగా అనుమతులు ఇవ్వడంతో ఇంజనీరింగ్ విద్య చాలా మందికి అందుబాటులోకి వచ్చింది. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకి అనుమతులు ఇచ్చిన తరువాత.. పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అప్పటి వైఎస్ సర్కార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయడంతో.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకి చెందిన విద్యార్థులు కూడా ఇంజనీరింగ్ విద్య చదవడం ప్రారంభించారు. అయితే ఇంజనీరిగ్ విద్యను పూర్తి చేసిన వారికి మాత్రం ఉపాధి అవకాశాలు లేకుండా .. వారి భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతోంది. ఇంజనీరింగ్ పూర్తయిన తరువాత వారికిసరైన ఉద్యోగం దొరక్కపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పనులకి వెళుతున్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగాల కోసం అయితే గతంలో జరిగిన విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్(వీఆర్ఏ) పోస్టులకి సైతం దరఖాస్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్‌లో 90శాతం మార్కులతో పాసైన వారు అమెరికా వంటి దేశాలకి >>2

## సవరణ

బుధవారం (11-9-24) సంచికలో ప్రచురించిన 'గణేశ నిమజ్జన' వార్తలో టాంక్ బండ్‌లో గణేశ నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా పొరబాటున ప్రచురితమైనందుకు చింతిస్తున్నాం. 2021లో ఇచ్చిన ఆదేశాలే అమలవుతాయనీ, టాంక్‌బండ్‌లో విగ్రహ నిమజ్జనంపై ఆంక్షలు కొనసాగుతాయనీ, పిఒపి విగ్రహాలు జిహెచ్‌ఎంసి ఏర్పాటు చేసిన పాండ్లలోనే నిమజ్జనం చేయాలనీ హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను కొట్టివేస్తూ, మూడేళ్లుగా ఎందుకు పిటిషన్‌దాఖలు చేయలేదని ప్రశ్నించింది. పిఒపి విగ్రహాల తయారీపై ఎలాంటి నిషేధం లేదని తెలిపింది.

-ఎడిటర్



న్యూఢిల్లీలో బుధవారం తెలుగు రాష్ట్రాల వరద నష్టం నివేదికను కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు అందజేస్తున్న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# వృద్ధుల వైద్యానికి 5లక్షలు

>> పెంచేందుకు నిధులు కేటాయించింది. కేబినెట్ సమావేశం వివరాలను కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. దేశంలో 70 ఏళ్లుపైబడిన సీనియర్‌సిటిజన్లకు కూడా ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యబీమా పథకం వర్తింపచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనిర్ణయంలో కేంద్రం గొప్ప మానవతా దృక్పథం ఉందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సుమారు ఆరుకోట్లమంది సీనియర్‌సిటిజన్లకు ఐదు లక్షలవరకూ ఉచిత చికిత్స సౌకర్యం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. 2018లో ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యబీమా పథకం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి వ్యక్తికి ఆయుష్మాన్ హెల్త్‌కార్డులు అందిస్తారు. ఏదైనా అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరితే ఈకార్డును ఉపయోగించి ఐదు లక్షలవరకూ వైద్యసేవలు ఉచితంగా అందుకుంటారు. తాజా కేంద్రనిర్ణయం వల్ల 4.5 కోట్లవరకూ ఉన్న కుటుంబాల్లోని ఆరుకోట్ల సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరుగుతుందని వెల్లడించారు. ఇప్పటికే వేరువేరుపథకాల్లోరిజిస్టరు అయి ఉన్న వృద్ధులు తమకు నచ్చిన పథకాన్ని కొనసాగించుకోవచ్చని వెల్లడించింది. ఇక జలవిద్యుత్ ప్రాజెక్టులకోసం కేంద్రం 1,21,471 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులతో 31,359 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టుచేపట్టింది. అలాగేపీఎం ఈ డ్రైవ్ కార్యాచరణకోసం మరో 10,900 కోట్లుకేటాయిస్తూ తీర్మానించింది. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈనిర్ణయం ప్రకటించింది టూవీలర్లు, త్రీవీలర్లు, అంబులెన్స్‌లు, ట్రక్కులకోసం కూడా ఈ పథకాన్నివర్తింపచేయాలని నిర్ణయించింది. అలాగే దేశంలోని 88,500 ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది.

అలాగే పీఎం ఈబస్, పేమెంట్‌సెక్యూరిటీ మెకానిజం కోసం అదనంగా 3435 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి గాంవ్‌సడక్ యోజన కింద రోడ్లనిర్మాణానికి 70,125 కోట్లుకేటాయించడం విశేషం. గ్రామీణప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో రోడ్లను నిర్మించేందుకు ఈనిర్ణయం ప్రకటించింది. అలాగే వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేవిధంగా సాంకేతికతను అభివృద్ధిచేసేందుకు మిషన్ మౌసమ్‌కోసం రూ.2000 కోట్లు కేటాయించింది. వాతావరణశాఖకు మరింత ఆధునిక టెక్నాలజీ అందించడం, నెక్స్ట్ జనరేషన్ రాడార్స్, శాటిలైట్లను వినియోగించడం, హైపర్‌ఫార్మెన్స్ ఉన్న కంప్యూటర్ల వినియోగం కోసం ఈ నిధులు వినియోగించాలని కేంద్ర కేబినెట్‌నిర్ణయించింది.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా సెప్టెంబరు '17'

>> ములుగు-మంత్రి అనుసూయ సీతక్క, నాగర్‌కర్నూల్-జి.చిన్నారెడ్డి, వైస్ చైర్మన్ ప్లానింగ్ బోర్డ్)నల్లగొండ-మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నారాయణపేట్-గురునాథ్‌రెడ్డి(చైర్‌పర్సన్-పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్) నిర్మల్-సిరిసిల్ల రాజయ్య(ఫైనాన్స్ కమిషన్ చైర్మన్) నిజామాబాద్-అనిల్ ఎరావత్రి(కార్పొరేషన్ చైర్మన్) పెద్దపల్లి-నేరెళ్ల శారద(మహిళా కమిషన్ చైర్‌పర్సన్)రాజన్న సిరిసిల్ల-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రంగారెడ్డి-ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సంగారెడ్డి-మంత్రి దామోదర రాజనర్సింహ్మ, సిద్దిపేట-మంత్రి పొన్నం ప్రభాకర్, సూర్యపేట-మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వికారాబాద్-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వనపర్తి-ప్రీతం(కార్పొరేషన్ చైర్మన్)వరంగల్-మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి-మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేస్తారు.

# విచ్ఛిన్నం

>> దానిని నిలబెట్టేందుకు పోరాటం జరుగుతోంది అని రాహుల్ అన్నారు. ఎన్నికల ఫలితాలు చూస్తే భారత ప్రజాస్వామ్యంపై మరింత ఆశ కలుగుతోందన్నారు. మేం ఎన్నికల్లో పోటీ చేసేముందు మా పార్టీ బ్యాంకు ఖాతాలన్నీ స్తంభించాయి. ఏదైనా ప్రజస్వామ్య దేశంలో ఇలా జరిగి ఉంటుందో, లేదో నాకు తెలియదు. ఇలాంటి పరిస్థితులు సిరియా, ఇరాక్‌లలో ఉండవచ్చు. ఎన్నికల ముందు మా కోశాధికారిని అడిగితే డబ్బు లేదన్నారు. కానీ మా ముందు ఓటరు ఉన్నాడు. అతడితోనే మేం మాట్లాడాం. నాపై దాదాపు 20 కేసులు పెట్టారు. భారత చరిత్రలో పరువునష్టం కేసులో జైలు శిక్షను ఎదుర్కొన్న ఏకైక వ్యక్తిని నేను. మా ముఖ్యమంత్రి ఒకరు ఇప్పుడు జైల్లోనే ఉన్నారు. కానీ మాకు భారతీయ ఓటరు ఉన్నాడు. అతడు రాయివలె దృఢంగా నిలబడి ఉన్నాడు. కానీ అతడు పనిచేయడానికి కావాల్సిన ఆర్కిటెక్చర్ అక్కడ లేదు అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. '21 శతాబ్దంలో ఆధునిక దేశ ప్రధానమంత్రి ఒకరు నేను దేవుడితో మాట్లాడుతున్నానని చెప్తున్నారు. నేను అందరికంటే భిన్నం అంటారు. తనని తాను జీవసంబంధమైన వ్యక్తిని కాదంటారు. ఆ ప్రధానిని మేం ఓడించామని మాకు తెలుసు' అని తెలిపారు. అలాగే ప్రజాస్వామ్యంలో వ్యవస్థల పనితీరు దెబ్బతినడం వల్ల తాము జోడో యాత్ర చేయవలసి వచ్చిందని వెల్లడించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలతో మమేకం కావడం మినహా మాకు మరో మార్గం కనిపించలేదన్నారు. భారత్‌లో అన్ని రాష్ట్రాలు సమానమేనన్న ఆలోచనను ఆర్‌ఎస్‌ఎస్ అర్థంచేసుకోలేకపోతోందని రాహుల్ విమర్శలు చేసారు. అయితే రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి మండిపడ్డారు. దేశాన్ని విభజించే కుట్రలుచేస్తున్న శక్తులకు అండగా నిలుస్తారన్నారని, కాంగ్రెస్‌పార్టీకి, రాహుల్‌కు ఇదొక అలవాటుగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేసారు. జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన దేశ వ్యతిరేక రిజర్వేషన్ల వ్యతిరేక అజెండాకు మద్దతు ఇవ్వడమైనా సరే విదేశీ గడ్డపై భారత వ్యతిరేక ప్రకటనలైనాసరే ఆయన ప్రతిసారి కూడా దేశభద్రతకు ముప్పుతెస్తున్నారని ధ్వజమెత్తారు. భారతీయుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, ప్రాంతీయ వాదం, మతం, భాషపరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటనతో బయటపడిందన్నారు. రిజర్వేషన్ల రద్దుపై మాట్లాడి వాటిపై కాంగ్రెస్ వ్యతిరేకతను మరోసారి మనముందుప్రస్తావించారని, ఆయన మనసులో మెదిలే ఆలోచనలే చివరకు మాటల రూపంలో బయటపడ్డాయని అమిత్‌షా స్పష్టం చేసారు. దేశంలో బిజెపి ఉన్నంతకాలం రిజర్వేషన్లను ఎవ్వరూ రద్దుచేయలేరని, దేశభద్రతతో ఆటలాడలేరని తీవ్ర వ్యాఖ్యలుచేసారు.

# 262 అక్రమ నిర్మాణాలు కూల్చివేత

## 111.72 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం: ప్రభుత్వానికి హైడ్రా నివేదిక

**హైదరాబాద్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** కొన్నిరోజుల నుంచి హైదరాబాద్ పరిసరాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా, ఇప్పటివరకు 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. మొత్తం 23ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో కట్టిన 262 అనధికారిక నిర్మాణాలు కూల్చివేసినట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. రాంనగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పాచెరువులో 14, అమీన్‌పూర్ పెద్దచెరువు పిరధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 ఆక్రమ నిర్మాణాలను తొలగించినట్లు వెల్లడించింది. అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10ఎకరాలు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.కాగా హైడ్రాకు ఐపిఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని కేటాయిస్తూ డిజిపి కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15మంది సిఐ స్థాయి, 8మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూలినచవేత కోసం పనిచేయనున్నారు. దీంతో హైడ్రా చర్యలు మరింత వేగవంతం కానున్నాయి.

# విద్యార్థులా.. కూలీలా?

>> ఉద్యోగాల కోసం వెళుదామన్న ఇప్పుడున్న పరిస్థితుల్లో అక్కడ కూడా ఉద్యోగాలు దొరకని పరిస్థితి. దానికితోడు ఇపుడు వచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ)తో ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఇంజనీరింగ్ పూర్తయిన వారు ఉద్యోగాల కోసం చదువురాకుండా భవనాలను నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు, బిల్డర్ల దగ్గర సైతం పనిచేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. 2008లో మొదలైన ఇంజనీరింగ్ కాలేజీల్లో కోర్సు పూర్తయ్యే సరికి 2012 వచ్చింది. 2008లో ప్రారంభమైన తరువాత ప్రతి ఏడాది ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకు చేరే వారు. తెలంగాణ ప్రాంతంలో.. అదీ హైదరాబాద్.. దానిచుట్టు పక్కలనే ఎక్కువ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలోనే ఎక్కువ మంది ఇంజనీరింగ్ విద్యార్థులు చేరేవారు. అలా చేరుతున్న వారిలో తెలంగాణకి చెందిన వారితోపాటు.. ఏపీ వారు కూడా ఉండేవారు. 2014లో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత ఏపీ నుంచి తెలంగాణకి వచ్చే వారి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది.

ప్రస్తుతం తెలంగాణలో 2014 నుంచి సుమారు 70వేల ఇంజనీరింగ్ సీట్లు భర్తీ అవుతున్నాయి. 70వేల సీట్లు భర్తీ అయిన తరువాత వారిలో ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేస్తున్న వారు 55వేల నుంచి 60వేల మంది మాత్రమే ఉంటున్నారు. ఇంజనీరింగ్‌లో చేరుతున్న వారిలో 10వేల నుంచి 15 వేల వరకు ఫెయిల్ కావడమో లేకపోతే ఇతర కోర్సులవైపు వెళ్లడమో జరుగుతోంది. అలా ప్రతి ఏడాది సుమారు 60వేల మంది వరకు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ బయటికొస్తున్నారు. అయితే కోర్సు పూర్తి చేస్తున్న వారిలో 5 శాతం వరకు కాలేజీల్లో నిర్వహించే ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. వారంతా క్రీమ్ ఆఫ్ ద ఇంజనీరింగ్‌గా ప్లేస్‌మెంట్ తీసుకుంటున్న సంస్థలు చెబుతున్నాయి. వారు కాకుండా మిగిలిన వారిలో 10 నుంచి 15 శాతం వరకు వారు తమకు నచ్చిన సంస్థల్లో.. తమకు అవకాశం వచ్చిన సంస్థల్లో చేరుతున్నారు. ఇక మిగిలిన వారిలో 20 నుంచి 30 శాతం వరకు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకుండా ఉండిపోతున్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారిలో 5 నుంచి 10 శాతం వరకు ఎంటెక్ వైపు వెళుతున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారిలో చాలా మంది తక్కువ వేతనానికి వారి చదువుకి సంబంధం లేకుండా ఉండే ఉద్యోగాలను చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్యార్థుల స్కిల్స్‌పై సర్వే నిర్వహించగా.. వారి పరిశీలనలో కూడా ఇంజనీరింగ్ పూర్తయిన వారిలో కేవలం 25 శాతం నుంచి 30 శాతం మందికి మాత్రమే స్కిల్స్ ఉన్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అందుకు సంబంధించిన జీవో జారీ చేసి.. యూనివర్సిటీ నిర్మాణానికి భూమి పూజను సైతం నిర్వహించారు.

ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన తరువాత స్కిల్స్ లేకపోవడంతో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారు భవనాలు నిర్మించే కాంట్రాక్టర్ దగ్గర, బిల్డర్ల దగ్గర రూ. 15వేల నుంచి రూ. 20వేల వేతనంతో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. అలాగే ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తయిన వారు సైతం ఇలాగే ఏవో చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. 2008లో హైదరాబాద్‌తోపాటు, చుట్టుపక్కల ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో 100కి పైగా మూతపడ్డాయి. 2014 నాటికి రాష్ట్రంలో 280కిపైగా ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా.. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు 175 మాత్రమే ఉన్నాయి. ప్రతి ఏడాది 60వేల మంది ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేస్తున్నారు. గతంలో టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షలకి ఇంజనీరింగ్ విద్యార్థులు, పీహెచ్‌డీ పూర్తయిన వారు సైతం జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మొదలుకొని పోలీస్‌కానిస్టేబుల్, వీఆర్‌ఏ, వీఆర్‌వో పోస్టులకి సైతం పోటీ పడ్డారు.

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యకు గత 15 ఏళ్లుగా ప్రాధాన్యం పెరిగింది. 2008లో కొత్తగా ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకి అనుమతులు ఇచ్చినప్పటి నుంచి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వాటిలో కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు మూసివేయబడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో 70 శాతం కాలేజీలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లోనే ఉన్నాయి. మిగిలిన 30 జిల్లాల్లో కలిపి కేవలం 30 శాతం కాలేజీలు మాత్రమే ఉన్నాయి. అంటే సరాసరి జిల్లాకొక కాలేజీ మాత్రమే ఉన్నాయి. ప్రత్యేకంగా చూసుకుంటే కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఒక్క ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీ కూడా లేదు. అలాగే నిర్మల్, ములుగు జిల్లాలో కూడా ఇంజనీరింగ్ కాలేజీ లేదు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో రెండు బ్రౌన్‌ఫీల్డ్ యూనివర్సిటీలు.. అంటే ఇప్పటికే ఇంజనీరింగ్ కాలేజీలు కొనసాగుతుండగా.. ఆయా ఇంజినీరింగ్ కోర్సులను వారు ప్రారంభించిన ప్రైవేటు యూనివర్సిటీలో అడ్మిషన్లు తీసుకుంటారు. అవికాకుండా అయితే రాష్ట్రంలో 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. వాటిలో హైదరాబాద్‌లో 20 కాలేజీలు, రంగారెడ్డి జిల్లాలో 44 కాలేజీలు ఉండగా.. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 45 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. మూడు జిల్లాలోలన కలిపి 109 కాలేజీలు ఉన్నాయి. మొత్తం 154లో 109 కాలేజీలు పోనూ.. మిగిలిన 30 జిల్లాల్లో కేవలం 45 కాలేజీలు ఉన్నాయి. మొత్తం 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,12,069 సీట్లు అందుబాటులో ఉన్నాయి.



ఖమ్మం జిల్లాలో బుధవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పంటనష్టాన్ని పరిశీలిస్తున్న కేంద్రబృందం

# కట్టుబట్టలే మిగిలాయి..

>> కాలువ ద్వారా నీరు విడుదల చేయాలని రైతులు కోరారు. నాయకున్‌గూడెం టోల్‌ప్లాజా వద్ద బోజనం అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, బూడిదంపాడు, కస్నాతండాలలో సుడిగాలి పర్యటన చేశారు. దెబ్బతిన్న పంటలను పోలాలను, పరిశీలించారు. ఈ సందర్భంగా తనగంపాడు వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. రైతు సంఘం నాయకులు భూక్య వీరభద్రంలు రైతుల బాధల గురించి వివరించారు. నా జీవితంలో ఇలాంటి విపత్తును ఎన్నడూ చూడలేదని పంట దెబ్బతిన్న ఎకరం పోలానికి లక్ష రూపాయలు, అలాగే ఇండ్లు కోల్పొయిన వారికి లక్షరూపాయలు ఇచ్చి ఇండ్లను ప్రభుత్వమే కట్టించాలని పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకపోతే దేశానికి అన్నం పెట్టే రైతులు బిక్షాటన చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తదనంతరం తిరుమలాపాలెం మండలంలోని రాకాసితండాలో బాధితులతో కలిసి ప్రతి ఇల్లు తిరిగారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఆకేరు పొంగి ఒకేసారి వరద మా తండాను చిన్నాభిన్నం చేసిందని గ్రామానికి చెందిన మంగెమ్మ అనే బాధితురాలు కన్నీళ్ల పర్యంతమైంది. గ్రామాన్ని వరద సునామిలా చుట్టేసిందని నాలుగువైపులా నీరు చేరి మమ్మల్ని ఎటు కదలనీయకుండా చేశాయని పోతులగడ్డ రామయ్య, సహదేవ్‌లు వివరించారు. ఇంతా భారీ వర్షం వందేళ్ల చరిత్రలో ఎప్పుడు చూడలేదని మా పూర్వికులు సైతం చూడలేదంటున్నారని ఈ భీభత్సం నుంచి తమను రక్షించాలని భూక్య దేశ్యా అనే రైతు కేంద్ర బృందం సభ్యులకు చేతులు జోడించి నమస్కరించారు. ఈ బృందంలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ జిల్లాలో జరిగిన వరద భీభత్సాన్ని పలు ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని నివేదికల ద్వారా కేంద్ర బృందానికి అందించడంతోపాటు రైతులు, వరదల వల్ల దెబ్బతిన్న బాధితులు కేంద్ర బృందానికి ఇన్‌ఫాక్ట్ అయ్యేలా చేసి వారి సమస్యలను బృందానికి అర్థమయ్యేలా చేయగలిగారు. ఈ బృందంలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటి అధికారి కెపి సింగ్, నాయక్‌కుమార్, శివయ్య, జాతీయ రహదారుల ఎస్‌సి.ఎస్‌కె.కుసుహుహా, కేంద్ర గ్రామీణాభివృద్ధి అధికారి మేల్‌ఖాన్‌సింగ్, ఎన్‌ఆర్‌ఎస్‌ఎస్ ఎస్‌సి శెట్టివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ అధికారి అరవిందకుమార్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్రకుమార్, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
నవమి రా.11.33,
మూల రా.9.52
వర్జ్యం : ఉ.5.31-7.09
దు.ఉ.10.09-10.58,
(2) మ.3.04-3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** మానసిక ఉల్లాసంతో ముందుకుసాగి కొత్తపనులు సైతం ప్రారంభిస్తారు.

**వృషభం :** అన్ని వ్యవహారాలలో ఊహించని విధంగా విజయం సాధిస్తారు. ధన, వస్తులాభాలు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం :** భూ వివాదాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో పరిచయాలు.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో అప్రమత్తంగావుండటం అన్నివిధాలా మంచిది.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా కార్యరూపం దాలుస్తాయి. మిత్రుల కలయిక.

**తుల :** మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వస్తుకొనుగోలు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత సంతోషం కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. చేపట్టిన పనులలో జాప్యం తప్పదు.

**మకరం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**మీనం :** కుటుంబ సభ్యుల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పనుల్లో వేగం పెంచండి

>> ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహోన్నతమైన ఆశయం కొరకు థర్మల్ ప్లాంట్‌కు రైతులను గౌరవించాలని, భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం అందించాలన్నారు. టిజెన్‌కో రూ.30వేల కోట్లతో 2017లో ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ 2025 మార్చి నాటికి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పాధన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. యాదాద్రి అల్ట్రా మెగా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు చెందిన వారిలో అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్లాంట్ నిర్మాణ పనుల్లో అలస్యం వల్ల అంచనా వ్యయం పెరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిర్ధేశిత లక్ష్యాలను చేరుకొని 5 యూనిట్ల ద్వారా 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పాధన కార్యక్రమానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్లాంట్లో పనిచేసే కూలీల సంఖ్యను పెంచాలని, పవర్‌ప్లాంట్ నుండి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాల కొరకు నాలుగు లైన్ల ప్రత్యేక రహదారి పనుల్లో వేగం పెంచాలన్నారు. 1,2 యూనిట్లను పూర్తి చేసి జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. బొగ్గు రవాణాకు విష్ణుపురం నుండి ప్లాంట్ వరకు నిర్మిస్తున్న ఎనిమిది కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైటిపిఎస్‌తో పాటు, పులిచింతల ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయిన వారికి తక్షణమే వారి కుటుంబాలలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆదేశించిన ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నలుగు సంవత్సరాలు అలస్యమైనప్పటికీ ప్రాజెక్టను త్వరితగతిన పూర్తి చేయాలని తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. భూములు ఇచ్చిన వారికి జాబితా రూపొందించి వారికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్, మహేశ్ కుమార్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ఆయనతో పాటు నూతన టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా వెళ్లారు. గురువారం పార్టీ అధినాయకత్వం పెద్దలతో భేటీ కానున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 586969
2nd Prize Rs.7000/- 33628
3rd Prize Rs.3500/-
13921 30469 31362 34313 35965
49503 56586 70689 86876 91391
4th Prize Rs.200/-
0376 1905 2262 3306 4452
5403 6458 7980 8751 9135
5th Prize Rs.100/-
0033 1913 2328 2633 3549
3831 5313 5632 9157 9329
6th Prize Rs.50/-
0064 1468 3257 4781 6355 8244
0108 1899 3314 4846 6471 8334
0271 1972 3706 5057 6492 8568
0289 2000 3710 5271 6511 8634
0570 2088 3888 5339 6539 8712
0596 2104 4096 5369 6644 8718
0677 2459 4206 5391 6703 8745
0721 2532 4221 5419 6768 8840
0793 2547 4267 5423 7053 9146
0831 2679 4347 5464 7173 9250
1009 2790 4350 5478 7308 9393
1154 2862 4450 5576 7566 9481
1164 2903 4555 5733 7571 9611
1210 2971 4595 5738 7748 9799
1220 3072 4621 5876 7870 9899
1453 3111 4654 5967 8064
1459 3133 4681 6245 8214

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 891787
2nd Prize Rs.7000/- 28369
3rd Prize Rs.3500/-
01575 29820 30049 53918 55148
63802 65343 86328 88986 98029
4th Prize Rs.200/-
0134 0327 3387 3657 3984
4061 5595 7419 9099 9510
5th Prize Rs.100/-
0687 1363 1549 2515 3005
3219 3258 6905 9316 9586
6th Prize Rs.50/-
0243 1722 3636 5506 6989 8586
0300 1834 4059 5566 7254 8782
0403 2010 4199 5864 7374 8788
0528 2030 4230 5866 7436 8981
0611 2175 4264 5909 7555 9055
0632 2181 4277 5953 7594 9066
0682 2580 4293 5955 7760 9085
0756 2738 4347 6009 7789 9178
0777 2786 4359 6033 7825 9202
0801 2914 4470 6096 7926 9307
0808 3050 4652 6161 8101 9328
0937 3094 4800 6238 8417 9337
1222 3155 4841 6268 8426 9686
1352 3471 5090 6530 8440 9815
1366 3511 5272 6540 8450 9873
1444 3590 5435 6642 8465
1595 3635 5451 6808 8579

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 274619
2nd Prize Rs.7000/- 09027
3rd Prize Rs.3500/-
09765 17617 20921 26646 44385
61682 85077 87433 96501 96968
4th Prize Rs.200/-
0095 2426 2942 4047 4856
5556 7920 8328 8536 9350
5th Prize Rs.100/-
1111 2317 2580 5020 6902
6906 7949 8065 8685 9369
6th Prize Rs.50/-
0002 1864 3408 5438 6756 8566
0052 1987 3421 5505 6819 8732
0194 1994 3443 5527 6847 8789
0203 2085 3658 5610 6953 8839
0254 2123 3796 5645 7019 8952
0275 2198 3825 5746 7103 8961
0321 2286 3905 5814 7116 8966
0542 2530 4057 5815 7161 9056
0731 2558 4112 6014 7555 9152
0737 2610 4542 6067 7689 9262
0828 2835 4604 6226 7769 9516
0866 2924 4700 6305 7809 9601
1230 3019 4763 6308 7850 9624
1257 3224 5228 6347 8340 9657
1523 3241 5249 6434 8479 9878
1777 3293 5323 6585 8544
1824 3392 5354 6606 8545

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 945129
2nd Prize Rs.7000/- 73690
3rd Prize Rs.3500/-
01870 20392 30523 53871 55800
62600 64101 67338 71884 85903
4th Prize Rs.200/-
3291 3403 3792 6738 7040
7185 7385 7791 9666 9936
5th Prize Rs.100/-
0620 1630 2486 5365 5520
6574 8399 8423 8565 8662
6th Prize Rs.50/-
0022 1650 4148 5959 7096 8263
0153 1721 4149 5991 7103 8511
0256 2001 4217 6209 7159 8653
0295 2206 4285 6391 7219 9111
0334 2822 4364 6462 7271 9181
0556 2889 4420 6560 7278 9260
0652 2890 4616 6573 7401 9370
0668 3010 4656 6687 7429 9372
0702 3274 5214 6703 7610 9405
0745 3314 5227 6737 7630 9416
0845 3447 5228 6798 7792 9493
0918 3476 5300 6821 7932 9531
1071 3628 5335 6954 7934 9633
1163 3857 5719 6956 7941 9766
1197 4086 5743 6980 7995 9951
1284 4107 5904 7050 8046
1323 4125 5906 7067 8182

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 417733
2nd Prize Rs.7000/- 05445
3rd Prize Rs.3500/-
19058 24916 29099 32286 39537
41361 46033 59690 95560 96609
4th Prize Rs.200/-
0014 0357 0462 3792 4290
5533 5977 6473 6968 9489
5th Prize Rs.100/-
0708 3001 3312 3347 3602
6522 6570 7459 9506 9840
6th Prize Rs.50/-
0153 1706 3213 4728 6102 7868
0170 1875 3217 4743 6182 7976
0173 1991 3443 4967 6290 8013
0441 2100 3495 5073 6442 8139
0568 2131 3655 5103 6509 8362
0637 2218 3726 5258 6514 8702
0807 2547 3740 5260 6621 8869
0810 2552 3808 5271 6643 8967
0894 2648 3862 5348 6694 9115
0947 2668 3864 5406 6769 9120
0950 2708 4140 5564 6808 9385
1087 2798 4266 5569 6874 9449
1306 2813 4276 5699 7036 9716
1355 2893 4322 5737 7351 9895
1369 2925 4652 5784 7401 9995
1418 3084 4654 5986 7487
1610 3164 4711 6098 7544

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592286
2nd Prize Rs.7000/- 42128
3rd Prize Rs.3500/-
12797 30792 40230 43068 50194
61220 65467 67508 80295 96388
4th Prize Rs.200/-
0018 1879 2157 3131 3215
4102 6433 6532 7536 8566
5th Prize Rs.100/-
1042 1163 2227 2371 4473
5058 5310 5645 6916 9268
6th Prize Rs.50/-
0003 1804 3389 5020 7684 9130
0123 2008 3447 5142 7693 9142
0195 2054 3531 5268 7854 9309
0277 2198 3681 5407 8295 9317
0290 2232 4041 5537 8328 9348
0340 2252 4128 5542 8468 9474
0394 2277 4302 5616 8479 9495
0443 2287 4387 5866 8538 9539
0474 2449 4395 5930 8553 9750
0548 2456 4404 6016 8568 9804
0551 2529 4405 6206 8815 9810
0815 2672 4465 6317 8841 9816
0827 2691 4532 6744 9020 9866
1316 2997 4567 6915 9051 9883
1536 3195 4861 7147 9117 9992
1537 3373 4871 7272 9125
1759 3380 4997 7635 9129

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 968324
2nd Prize Rs.7000/- 27627
3rd Prize Rs.3500/-
16753 35958 38328 39173 43588
61440 67341 68793 95021 99670
4th Prize Rs.200/-
0045 0124 1774 5472 6499
7050 7709 8584 8923 8940
5th Prize Rs.100/-
0161 2122 2419 2627 3005
4879 5876 6186 7921 9939
6th Prize Rs.50/-
0075 1320 2880 4136 6197 8358
0099 1567 2936 4277 6287 8360
0262 1779 3010 4325 6389 8872
0370 1848 3026 4391 6544 8990
0468 1879 3036 4522 6659 9046
0473 1908 3055 4607 6791 9112
0482 1981 3105 4839 7001 9160
0528 1996 3280 4952 7295 9236
0672 2146 3508 5070 7309 9302
0696 2264 3561 5071 7380 9412
0705 2326 3688 5086 7411 9522
0780 2580 3758 5190 7443 9543
1089 2600 3825 5207 7593 9688
1109 2692 3914 5329 7874 9756
1170 2807 4005 5346 7971 9869
1175 2839 4094 5888 8025
1200 2872 4133 6068 8316

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 429187
2nd Prize Rs.7000/- 44284
3rd Prize Rs.3500/-
13597 19408 20058 23384 28690
59272 68053 81864 82661 92357
4th Prize Rs.200/-
0533 1059 1502 3376 5483
5487 5561 6657 7663 9326
5th Prize Rs.100/-
0345 2082 2500 3281 5532
6006 7001 7386 8664 9457
6th Prize Rs.50/-
0105 1553 3213 4720 6912 8253
0199 1628 3323 5026 7004 8357
0272 1772 3378 5155 7021 8616
0287 1821 3519 5452 7133 8780
0301 1876 3730 5480 7167 8822
0310 2011 3779 5605 7242 8843
0690 2430 3981 5665 7517 8870
0704 2435 4028 5687 7553 8908
0747 2471 4038 5882 7668 8910
0748 2484 4082 5919 7750 8961
0804 2488 4328 5927 7775 9094
1041 2595 4342 6116 7797 9587
1168 2749 4375 6392 7822 9847
1175 2976 4419 6609 7909 9859
1261 3005 4455 6690 7946 9960
1316 3116 4464 6777 7993
1404 3159 4640 6879 8238

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 742865
2nd Prize Rs.7000/- 26614
3rd Prize Rs.3500/-
07768 16167 19045 20819 26665
36314 40509 68806 80430 95648
4th Prize Rs.200/-
0869 1182 3282 3758 4504
5159 5565 5991 6581 8116
5th Prize Rs.100/-
1079 1611 3023 3984 4533
5331 5427 6859 7335 9327
6th Prize Rs.50/-
0150 2627 4165 6364 7912 9205
0256 2835 4653 6583 7916 9242
0414 2856 4734 6607 7951 9250
0428 2857 4762 6650 8070 9273
0809 2985 4852 6710 8153 9377
0835 3063 4990 6760 8182 9419
0840 3167 5027 6855 8310 9614
0866 3193 5097 6965 8346 9712
0880 3279 5119 7152 8386 9719
0966 3286 5186 7252 8406 9734
1040 3637 5255 7258 8490 9802
1116 3737 5533 7598 8506 9860
1325 3747 5534 7695 8649 9915
1957 3839 5811 7773 8796 9957
2367 3863 5916 7795 8840 9983
2395 3991 5964 7820 8942
2451 4107 6116 7900 9044

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 958248
2nd Prize Rs.7000/- 26012
3rd Prize Rs.3500/-
00241 11224 12930 16984 17309
19070 62563 82298 84082 95355
4th Prize Rs.200/-
0050 5660 6463 7874 7999
8418 8872 9552 9693 9836
5th Prize Rs.100/-
0922 1484 4207 4269 5568
6457 6958 7551 8913 9968
6th Prize Rs.50/-
0200 1521 2784 5045 7154 8722
0257 1610 2860 5308 7235 8861
0278 1659 3007 5393 7263 8890
0285 1758 3253 5408 7329 8932
0290 1792 3656 5487 7365 8969
0338 1863 3717 5554 7522 9092
0499 1890 3804 5823 7534 9153
0603 1931 4002 5830 7636 9235
0748 1953 4038 5975 7656 9256
0812 2047 4061 6033 7766 9359
0862 2067 4111 6458 7776 9483
1080 2175 4162 6500 7777 9590
1086 2210 4279 6592 7846 9627
1185 2231 4357 6725 8160 9827
1187 2471 4422 6775 8482 9937
1382 2500 4431 6985 8569
1432 2596 4754 7045 8655

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 187955
2nd Prize Rs.7000/- 43398
3rd Prize Rs.3500/-
19581 21277 32460 54299 54629
65368 76331 87134 87335 98498
4th Prize Rs.200/-
0758 2475 2659 3139 3595
3631 4491 5680 5691 5989
5th Prize Rs.100/-
0724 0784 1465 2040 5020
5358 5909 7235 7934 7956
6th Prize Rs.50/-
0044 1682 2768 4345 6592 8439
0135 1718 2801 4382 6642 8466
0145 1825 2815 4441 6770 8473
0302 1874 2922 4497 6913 8525
0386 2018 2938 4595 6941 8660
0458 2106 3066 4767 7036 8944
0503 2197 3073 4921 7062 9037
0518 2221 3216 5000 7081 9229
0536 2265 3276 5713 7385 9405
0642 2286 3339 5754 7584 9454
0699 2454 3570 5902 7639 9783
0933 2486 3731 5998 7690 9846
1032 2497 3774 6081 7871 9855
1193 2578 3901 6124 7968 9885
1266 2694 4207 6236 8018 9960
1390 2722 4279 6338 8140
1598 2749 4281 6534 8289

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 153322
2nd Prize Rs.7000/- 64257
3rd Prize Rs.3500/-
18409 18721 29603 31728 42305
42840 53859 64881 75752 86897
4th Prize Rs.200/-
1591 2109 3088 3221 4655
5274 5674 6693 6748 8269
5th Prize Rs.100/-
0230 0448 1030 1651 4591
4915 5209 5392 6186 6572
6th Prize Rs.50/-
0099 2236 4130 5427 7233 8204
0103 2429 4145 5474 7363 8256
0170 2495 4330 5480 7419 8622
0566 2592 4356 5664 7430 8672
0615 2613 4585 5910 7452 8676
1168 2701 4646 5948 7456 8849
1364 2874 4680 5978 7461 9122
1488 3025 4716 6218 7483 9159
1501 3266 4724 6335 7577 9229
1552 3443 4742 6422 7597 9410
1580 3528 4906 6484 7666 9417
1587 3565 5064 6552 7705 9436
1740 3646 5303 6617 7876 9492
1755 3814 5377 6810 8037 9700
1934 3949 5397 6837 8047 9901
2063 3965 5410 6938 8086
2172 4122 5421 7141 8140

# ఎన్‌డిఎస్‌ఏ నివేదిక త్వరగా ఇవ్వడానికి ప్రయత్నించండి

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టు చత్తీస్‌గఢ్ అనుమతిపై శ్రద్ధపెట్టాలి

## లష్కర్ నియామకాలను వేగవంతం చేయాలి

## నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


**హైదరాబాద్,సెప్టెంబర్11,ప్రభాతవార్త:** మేడిగడ్డ సుందిళ్ళ అన్నారం ప్రాజెక్టులపై జాతీయ ఆనకట్టల భద్రతాప్రాధికారసంస్థ నుంచి తుది నివేదిక త్వరితగతిన తెప్పించడానికి అధికార యంత్రంగాం పూనుకోవాలని రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రమంజిల్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలంలో నిర్వహించాల్సిన పరీక్షలు నిర్వహించి తుది నివేదికను ఎన్‌డిఎస్‌ఏ నిపుణులకు సమర్పించాలని సూచించారు. సమ్మక్క-సారక్క ప్రాజెక్టు నష్టపరిహారం విషయంలో చత్తీస్‌ఘడ్‌నుంచి రావాల్సిన అనుమతులు వెంటనే పొందేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో సమ్మక్క సారక్కసాగర్‌లో ముంపుకు గురయ్యే ప్రాంతాలపై చర్చలు జరిపి ఒప్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల సలహాదారు ఆదిత్యాదాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఇఎన్‌సి అడ్మిన్‌అండ్ జనరల్ జి.అనిల్‌కుమార్, ఓఎం ఇఎన్‌సి నాగేందర్ రావు, ఇఎన్‌సి గజ్వేలు హరేరాం, సిఇలు రమణారెడ్డి, అజయ్‌కుమార్, విజయ్ భాస్కర్‌రెడ్డి లతో పాటు డిప్యూటి ఇఎన్‌సి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చత్తీస్‌ఘడ్ నుంచి పొందాల్సిన అనుమతుల ప్రక్రియ మరింత వేగం చేయాలని అన్నారు. కేంద్రజల సంఘం లేవనెత్తిన అంశాలపై సత్వరమే నివృత్తిచేయాలని ఆయన సూచించారు. మార్చి 2025 వరకు సమ్మక్కసారక్క బ్యారేజి పూరినత చేస్తేకొత్త ఆరులక్షల ఆయకట్టు ఏర్పడుతందని ఉత్తమ్ అన్నారు. ఆనకట్టల భద్రతకు అవసరమైన 1800మందఇఆ లష్కరులను నియించాలని సూచించారు. ఆర్థికశాఖ నుంచి అనుమతులు పొందాలని దీనికి ఆర్థిక కార్యదర్శి రామకృష్ణరావుతో కూడా మాట్లాడుతానని ఉత్తమ్ అన్నారు. ప్రజాప్రతినిధుల విన్నపాలను వెంటనే స్పందించాలని క్షేత్రస్థాయిలో వారు ఉంటారు కనుక వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు వారి విధలు నిబద్ధతో చేయానలి కోరారు.



# తెలంగాణ వరదబాధితులకు పవన్ కల్యాణ్ కోటి విరాళం

## సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందించిన ఎపి డిప్యూటీ సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ వరద బాధితులకు రూ.1కోటీ విరాళం అందించిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్ తనను కలిశారని, వరద బాధితుల సహాయార్థం కోటీ రూపాయలను సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందించారని తెలిపారు. జన సేనానికి తన తరఫున, తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల వరద బాధితుల కోసం పవన్ కల్యాణ్ రూ.6కోట్ల విరాళం ఇచ్చారు. ఏపీ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటీ, తెలంగాణ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటీ ఇచ్చారు. అలాగే ఏపీలో 400 గ్రామ పంచాయ తీలకు ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున ప్రకటించారు. మొత్తం రూ.6 కోట్లను ఆయన వరద బాధితుల సహాయార్థం అందించారు. ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. అనంతరం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.



తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ ఎంతో సుహృద్భావంగా సాగిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పట్ల, జల వనరుల సంరక్షణ పట్ల ఆయనకు స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని కితాబిచ్చారు. ప్రకృతి విపత్తు కారణంగా ఏపీతో పాటు తెలంగాణ ప్రజలు కూడా ఇక్కట్ల పాలయ్యారని, ఈ నేపథ్యంలో తన వంతు అండగా తెలంగాణ ప్రభుత్వానికి రూ.1 కోటీ విరాళం అందించానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆప్యాయంగా స్వాగతించిన రేవంత్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారని వెల్లడించారు.

# ఆర్టీసీ బస్సులో విద్యార్థికి గుండెపోటు: కాపాడిన డ్రైవర్, సన్మానించిన ఎండి సజ్జనార్



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** బస్సులో గుండె నొప్పితో బాధపడుతున్న విద్యార్థికి సకాలంలో వైద్యసాయం అందించి మానవీయత చాటుకున్న తమ సిబ్బందిని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. భైంసా డిపోనకు చెందిన కండక్టర్ గంగాధర్, అద్దె బస్సు డ్రైవర్ బి.గంగాధర్‌ను హైదరాబాద్ బస్‌భవన్‌లో బుధవారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండి విసి సజ్జనార్ ఘనంగా సన్మానించి నగదు బహుమతులను అందజేశారు. ఈనెల 9న భైంసా నుంచి నిర్మల్‌కు వెళుతున్న బస్సులో ప్రయాణిస్తున్న 12 ఏళ్ల విద్యార్థి కిరణ్‌కు గుండె నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ జి.గంగాధర్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపించారు. డ్రైవర్ బి.గంగాధర్‌తో కలిసి ప్రాథమిక చికిత్సను అందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి విద్యార్థి ప్రాణాలు కాపాడిన ఇద్దరిని ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రశంసించారు. ఆపద సమయంలో సేవాతత్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని పేర్కొన్నారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.

# సిఎం సహాయ నిధికి పోలీసుశాఖ రూ.11.06కోట్ల విరాళం



**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన సామాన్యులను ఆదుకునేందుకు పోలీసుశాఖ ముందుకు వచ్చింది. ఇందుకుగానూ పోలీసు శాఖలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగుల ఒకరోజు వేతనం 11 కోట్ల ఆరు లక్షల 83 వేల 571 రూపాయలను సిఎం సహాయ నిధికి సమకూర్చింది. దీనికి సంబంధించిన చెక్కును డిజిపి జితేందర్ బుధవారం హిమాయత్‌సాగర్‌లోని రాజ్‌బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమిలో జరిగిన ఎస్‌ఐల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిఘా విభాగం డిజి శివధర్ రెడ్డితో పాటు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్ తదితరులు పాల్గొన్నారు. వరదల్లో నష్టపోయిన సామాన్య ప్రజలను ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఒక రోజు వేతనం అందించిన పోలీసు శాఖను సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభినం దించారు. ఎంతో మంచి ఆశయంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నందుకు అభినందించారు.

# పార్టీ ఫిరాయింపుల కేసు: కోర్టు ఆదేశాలను అమలు చేయండి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలపై బిఆర్‌ఎస్ యాక్షన్ మొదలు పెట్టింది. పార్టీ మారిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై తాము వేసిన పిటీషన్‌పై హైకోర్టు వెలువరించిన తీర్పు అమలుకు చర్యలు తీసుకోవాలని కోరేందుకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు బుధవారం అసెంబ్లీ కార్యాయలానికి వెళ్లారు. ఈ మేరకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కెపి వివేకానంద అసెంబ్లీ కార్యదర్శి వేదాంతం నరసింహాచార్యులును కలిసి పిటీషన్ అందజేశారు. బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లో చర్య తీసుకోవాలని, లేదంటే తామే సుమోటోగా కేసు మళ్లీ విచారిస్తామని హైకోర్టు ఇటీవల స్పీకర్‌కు సూచించిన విషయం తెలిసిందే. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ షెడ్యూల్‌ను తేదీలవారీగా ప్రొసీడింగ్స్ విడుదల చేయాలని హైకోర్టు అసెంబ్లీ సెక్రటరీని ఆదేశించింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు చెప్పిందని, అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలి అంటే ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని, కాలయాపన చేయకుండా చర్యలు ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చామని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మీడియా ప్రతినిధులతో చెప్పారు.

**అసెంబ్లీ సెక్రటరీని కలిసిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు**

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. కవిత, ఇతర నిందితులు వర్చువల్‌గా కోర్టుకు హాజరు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలల పాటు తీహార్ జైల్లో వుండి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత ఈ కేసులో బుధవారం నాడు ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టుకు హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. బెయిల్‌పై విడుదలయ్యాక ఆమె రెండవసారి వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. కవితతో పాటు ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా సహా ఇతర నిందితులు కూడా వారి వారి ప్రాంతాల నుంచి వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబిఐ అధికారులు కోర్టుకు నేరుగా హాజరై లిక్కర్ స్కాంలో ఛార్జిషీట్‌లో కొన్ని అంశాలు స్పష్టంగా లేవని, వీటిని వారి వారి భాషలో అనువదించి ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరినందున వీటిని తాజాగా అందిస్తున్నామని తెలిపారు.

ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కావేరి బవేజ తదుపరి విచారణను ఈ నెల 25వ తేదీకి వాయిదా వేశారు.

# శాసనమండలి ప్రతిపక్ష నేతగా మధుసూదనాచారిని గుర్తిస్తూ నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** శాసనమండలి ప్రతిపక్ష నేతగా మధుసూదనాచారిని గుర్తిసూ అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మధుసూదనాచారిని మండలిలో ప్రతిపక్ష నేతగా గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇటీవల మండలిలో మధుసూదనాచారిని బిఆర్‌ఎస్ పక్ష నేతగా నియామకం చేస్తూ ఆ పార్టీ అధినే కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే.

### ఎపి ఎక్సైజ్ శాఖలో

## సెబ్ రద్దు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాత వార్త:** వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి కేటాయించిన 4393 మంది ఎక్సైజ్ సిబ్బందిని తిరిగి మాతృ శాఖలోకి తీసుకు రానున్నారు. సెబ్ ఏర్పాటు కాక మునుపు ఎక్సైజ్‌శాఖ స్వరూపం ఎలా ఉండేదో అదే తరహా వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించ నున్నారు. సెబ్ రద్దుకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను డీజీపీ ద్వారకా తిరుమలరావు ఇవాళ విడుదల చేశారు. సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖలో ఉన్న 6274 మందిలో 1881 మందిని సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ ఉంచి మిగతా వారందరినీ సెబ్‌కు కేటాయించారు. ఇప్పుడు వారిని మళ్లీ ఎక్సైజ్‌లోకి తీసుకురానున్నారు. వీరంతా ఎక్సైజ్ కమిషనర్ నియంత్రణ , పర్యవేక్షణలో పనిచేస్తారు. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటుకానుంది.

# మంత్రి కోమటిరెడ్డికి భౌమాకోన్ ఎక్స్‌పో ఇండియా ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ మ్యాన్‌ఫ్యాక్చరర్స్‌తోకలిసి మెస్సిముంచన్ ఇండియా సంస్థ డిసెంబర్ 11నుంచి14 వరకు గ్రేటర్ నోయిడాలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన భౌమాకోన్ ఎక్స్‌పో ఇండియాకు ముఖ్యఅతిథిగా హాజరుకావడానికి నిర్వహకులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆహ్వానం అందించారు. ప్రతియేట నిర్మాణరంగంలో వస్తున్న ఆధునాతన పరికరాలు టెక్నాలోజిలను ప్రదర్శించేందుకు ఈ ఎక్స్‌ఫోలో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన వెయ్యికిపైగా సంస్థలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శనకు పెడుతాయి. కేంద్ర రోడ్డురవాణశాఖ మంత్రి నితిన్‌గడ్కారి ప్రారంభించే ఈ ప్రదర్శనలో టెక్నికల్ సెషన్స్ ప్రాడక్ట్‌సొల్యూషన్ ప్రెజెంటెషన్‌స ఉంటాయని మంత్రికి వివరించారు. అంతేకాదు, రోజువారిగా ప్రదర్శనకు సంబంధించిన విజువల్ ప్రజంటేషన్ ను మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డికి చూపించిన ప్రతినిధులు యేటా నిర్వహిస్తున్న భౌమాకోన్ ఎక్స్‌ఫో ఇండియాకు వస్తున్న స్పందన గురించి మంత్రికి వివరించారు అంతేకాదు ముఖ్యంగా టన్నెలింగ్ రంగంలో అడ్వాన్స్ టెక్నాలోజిని మంత్రికి చూపించారు.



# టెట్ వివరాలను ఎడిట్ చేసుకునే అవకాశం

## డిఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్11:** డిఎస్సీ అభ్యర్థులకు పాఠశాల విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. డిఎస్సీ అభ్యర్థులు టెట్ వివరాలను అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. ఎడిట్ చేసుకోవడానికి కన్ఫర్మ్ చేసుకోవడానికి పాఠశాల విద్యాశాఖ వెసులుబాటు కల్పించింది. ఈనెల 12,13 తేదీల్లో ఎడిట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 13వ తేదీ తర్వాత మార్పులకు ఎలాంటి ఛాన్స్ లేదని పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. తెలంగాణ టెట్ 2024 ఫలితాలు జూన్ 12వ తేదీన విడుదలైన విషయం తెలిసిందే. మే 20 నుంచి జూన్ 22 వరకు జరిగిన ఈ పరీక్షలకు పేపర్1కు 85,996 మంది, పేపర్2కు 1,50,491 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రిజల్ట్‌లో పేపర్-1లో 57,725 మంది అభ్యర్థులు, పేపర్2లో 51,443 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. టీజీ డిఎస్సీలో వచ్చిన మార్కులకు టెట్ మార్కులను కలిపి త్వరలో తుది ఫలితాలను ప్రకటించనున్నారు. అయితే తాజాగా డిఎస్సీ ఫైనల్ కీ వెలువడిన విషయం విధితమే. ఇదిలా ఉండగా రెండు,మూడు రోజుల్లో డిఎస్సీ ఫలితాలు కూడా విడుదల కానున్నాయి. ఈ క్రమంలోనే డిఎస్సీ మార్కులకు టెట్ మార్కులను కలిపి జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను విడుదల చేస్తే, తర్వాత టెట్ వివరాల అప్‌డేట్‌లో దొర్లిన తప్పును సవరించే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో టెట్ వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు పాఠశాల విద్యాశాఖ అవకాశం కల్పించింది.

# గోవిందమాల దీక్ష భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి

## ఆలయం ముందు భక్తుల వినతి

**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం కోసం తెలుగురాష్ట్రాల్లోనేగాక తిరుపతి, తిరుమలలో భక్తులు గోవిందమాలలు ధరించి దీక్ష చేపడతారని, ఇలాంటి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని దీక్ష భక్తబృందం విజ్ఞప్తి చేసింది, గతంలో 2017వరకు గోవిందమాల ధరించిన దీక్ష భక్తులకు ఇరుముడితో తిరుమలకు వస్తే ప్రత్యేక దర్శనం కల్పించేవారని, ఇప్పుడు అలాంటిదేమీ లేదని అన్నారు. గోవిందమాల దక్ష యుగయుగాల నుండి స్వామివారి అనుగ్రహం పొందడానికి అనేక మార్గాల్లో 49రోజులు దీక్ష చేపడతామన్నారు. దీక్షనియమాలు పాటిస్తూ ఆలయంకు వచ్చినపుడు టిటిడిఅధికారులు ప్రత్యేక దర్శనం కల్పించేలా చూడాలని దీక్షభక్తబృందం గ్యారగోపాల్ గురుస్వామి ఇతర భక్తులు బుధవారం ఉదయం తిరుమలలో కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి విజ్ఞప్తి చేస్తామన్నారు.

# 1000 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీల భర్తీకి చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ ప్రభుత్వం మరో 1000 ఉద్యో గాల భర్తీకి చర్యలు ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కేజీబీవీ)ల్లో ఖాళీగా ఉన్న మొత్తం 1000 ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఈ ఉద్యోగాలకు గత సంవత్సరం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ టెస్ట్ మెరిట్ ఆధారంగా, అభ్యర్థులను ఎంపిక చేయాలని నిర్ణయించింది. కాగా, కేజీబీవీల్లో ఇటీవల 450 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది బదిలీలు జరిగాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 1000కి పైగా ఖాళీలు ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఈ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని విద్యాశాఖ డీఈవోలను ఆదేశించింది.

# గాంధీలో మహిళా జూనియర్ డాక్టర్‌పై దాడి

## కేసు నమోదు చేసిన పోలీసులు

## జూనియర్ డాక్టర్ల ఖండన

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఓ జూనియర్ డాక్టర్‌పై పేషెంట్ బంధువు దాడి జరిపాడు. ఒకవైపు డాక్టర్‌లపై జరుగుతున్న దాడులపై ఆందోళన జరుపుతున్నారు. కోల్‌కతా సంఘటన మరువక ముందే గాంధీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై దాడి జరుగడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర విభాగంలో విధి నిర్వహణలో ఉన్న మహిళా జూనియర్ డాక్టర్‌పై చికిత్సకోసం వచ్చిన ఓ రోగి దాడి చేశాడు. ఇది గమనించిన తోటి వైద్యులు, సిబ్బంది రోగి చేతుల్లోంచి ఆమేను విడిపించారు. ప్రత్యక్ష సాక్షులు, గాంధీ అధికారులు, జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ బన్సీలాల్‌పేటకు చెందిన జి. ప్రకాష్ (60) దినసరికూలి. మద్యం, కల్లుతాగే అలవాటు ఉన్న ప్రకాష్ బుధవారం మద్యం సేవించి పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నాడు. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో వైద్య సేవల కోసం ప్రకాష్‌ను అతని భార్య గాంధీఆసుపత్రికి తీసుకువచ్చింది. అత్యవసర విభాగంలో భార్య పక్కనే ఉన్న ప్రకాష్ అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ వైద్య విద్యార్థిని చేయి పట్టుకుని గట్టిగా లాగాసాగాడు. అమే యాప్రాన్ పట్టుకుని బయటకు ఈడ్చుకెల్లేందుకు యత్నించాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో గమనించిన తోటి వైద్యులు, సిబ్బంది నిందితుడిని కొట్టి అతని చేతుల్లోంచి ఆమేను విడిపించారు. ఈ సంఘటన దృశ్యాలు అత్యవసర విభాగంలోని సీసీ కెమెరాలల్లో రికార్డు అయ్యాయి. నిందితుడిని గాంధీ ఆసుపత్రి ఆవుట్ పోస్టుకు. అక్కడి నుండి చిలకలగూడ పోలీస్‌స్టే షన్‌కు తరలించారు. మద్యం మత్తులో మతిస్థి మితంకోల్పోయి దాడికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. గాంధీ ఆసుపపత్రి సూపరింటెం డెంట్ రాజకుమారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటను జూనియర్ డాక్టర్‌ల సంఘం తీవ్రంగా ఖండించింది. ఇలాంఇ సంఘటనలు పునారావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంఘం అధ్యక్షుడు వంశీకృష్ణ, కార్యదర్శులు లౌక్య, గిరిప్రసాద్‌లు డిమాండ్ చేశారు.



# ఎపిలో 28 నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ఇసుక 14,19,065 మెట్రిక్ టన్నులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, బుదవరం ఉదయానికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,19,065 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 9637 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 863 మంది దరఖాస్తు చేసుకోగా, 723 దరఖాస్తుదారులకు 7830 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామని మీనా వివరించారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వరద ప్రభావిత ప్రాంతాలలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదన్నారు. పలు రీచ్‌ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గి, రవానా పరిస్థితులు మెరుగైన తరువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలి

## రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంస్థ అధ్యక్షుడు నర్సారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో వరి పంట ముంపునకు గురికావడంతో రైతులు ఆందోళన చెందుతున్నా రన్నారు. పంట చేతికొచ్చే దశలో ముంపునకు గురికావడంతో అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఉందని చెప్పారు. పంటలు నష్టపోయిన రైతులకు, నివాస గృహాలు పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న బాధితులకు పూర్తిగా ఆర్థిక సహాయం అందివాలని డిమాండ్ చేశారు.

# మరో రూ.1,500 కోట్ల రుణం

## ఈ ఆర్థికంలో ఇప్పటి వరకూ సర్కార్ రూ.31 వేల కోట్ల సేకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ తాజాగా మరో 1,500 కోట్ల రూపాయల మేర రుణం తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ నెల 3వ తేదీన 2,500 కోట్ల రూపాయల చొప్పున రుణం సేకరించిన ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే మరోసారి ఇప్పుడు మళ్లీ 1,500 కోట్ల రూపాయలను తీసుకు వచ్చింది. తాజాగా రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో అప్పు తీసుకొచ్చింది. బహిరంగ మార్కెట్లో ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను వేలం వేయడం ద్వారా ఈ మొత్తాన్ని సేకరించింది. దీంతో ఈ నెలలో 10 రోజుల వ్యవధిలో 4 వేల కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. దీంతో ఈ 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 5 నెలల 10 రోజుల కాలానికి 31 వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకొచ్చినట్లయింది.

కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 69,012 కోట్ల రూపాయల మేర రుణం సేకరించనున్నట్లు వార్షిక అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందులో బహిరంగ మార్కెట్ నుండి 57,112 కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం నుండి 3,900 కోట్ల రూపాయలు, ఇతర రుణాల కింద మరో 1,000 కోట్ల రూపాయలను సేకరించనున్నట్లు పేర్కొంది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరం ఇంకా దాదాపు 6 నెలల సమయంలో 38 వేల కోట్ల రూపాయల మేర రుణాలు చేయాల్సి ఉంటుంది.

# మొక్కజొన్నకు మద్దతు ధర మించి రేటు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొక్కజొన్నకు మంచి రేటు పలుకుతోంది. మద్దతు ధర కంటే మించి ధర వస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 2,225 రూపాయలుగా ఉంది. అయితే ప్రస్తుతం మొక్కజొన్న కొనుగోళ్లు మద్దత ధరకు మించి అదనంగా 900 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకూ చెల్లిస్తున్నారు. మార్కెట్‌లో మొక్కజొన్నకు ఇంత ఎక్కువ ధర రావడం ఇదే తొలిసారి. వరంగల్ జిల్లా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నకు గత నెల అత్యధికంగా 2,961 రూపాయల మేర రికార్డు ధరకు కొనుగోలు చేశారు.

కనిష్టంగా 2,712 రూపాయలు పలికింది. కాగా ఈ వారంలో మొక్కజొన్న రేటు కనిష్టంగా 2,902 రూపాయలు పలుకగా, గరిష్టంగా 2,961 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు.

# అంతామంచి జరగాలని వేడుకున్నా

## శ్రీవారి సేవలో కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్



**తిరుమల, సెప్టెంబర్11ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలతోబాటు కర్నాటక ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని, అంతామంచి జరగాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించినట్లు కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారి సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి సేవలో వరుణ్‌సంజయ్‌మాలి

**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంక టేశ్వర స్వామిని బుధవారం బ్రిటీష్ హై కమిషనర్ డిప్యూటీ హెడ్ వరుణ్‌సంజయ్‌మాలి కుటుంబంతో కలసి దర్శించు కున్నారు. స్వామివారి దర్శనా నంతరం టిటిడి అదికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందరికీ శుభాలు కలగాలి :కేంద్రమంత్రి సురేష్‌గోపి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని, దేశ ప్రజలం దరికీ శుభాలు కలగాలని వేడు కున్నట్లు కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి సురేష్‌గోపి తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మంత్రి సురేష్‌గోపి కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఒక్కొక్కప్పుడు మన సందేహాలే మనలను మోసం చేస్తాయి. సందేహం కలిగినప్పుడు భయం వల్ల మన ప్రయత్నాన్ని విరమిస్తాం. మనం సాధించగలిగే దాన్ని సైతం పోగొట్టుకుంటాం.

-ఫిలిప్స్

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

శక్తికి మించిన సహకారం కానీ, సహాయంకానీ చేయడం సమంజసం కాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదోఒకటి రెండు సందర్భాల్లో అయితే అర్థంచేసుకోవచ్చు. సమర్థిం చవచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకో కుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ సంస్థకు కానీ ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులు ఎత్తక తప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనా వస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న అనా లోచిత నిర్ణయాలతో ఆదేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం. ఇప్పటికీ ఆ దేశం ఆర్థికసంక్షోభం నుంచి పూర్తిగా కోలుకో లేకపోతున్నది. దేశంలోనూ, ప్రధానంగా తెలుగు రాష్ట్రా ల్లో చేపడుతున్న కార్యక్రమాలు వెచ్చిస్తున్న నిధులు వస్తు న్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తే ఆర్థిక నిపుణులే ఆందోళన చెందుతున్నారు. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతున్నది. ఆదాయ,వ్యయాలు మధ్య అంతరాయం విపరీతంగా పెరుగుతున్నది. దాన్ని పూడ్చేందుకు మితి మీరిన అప్పులు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలను పూర్తిచేసేందుకు నిధులకోసం వెతుక్కులాడుకోవలసి వస్తున్నది. అందుకోసం కూడా ఏదో ఒక మార్గంలో అప్పులు చేయక తప్పడం లేదు. అప్పు పుట్టని పరిస్థితి వస్తే ఏంచేస్తారు? మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్య వాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏమేరకు సహాయసహకారాలు అందించగలుగుతారు, వస్తున్న ఆదా యాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. కానీ ప్రస్తుతం అలాంటి ప్రయత్నాలు కానీ ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడం లేదు. ప్రస్తుతం తెలంగాణ నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ను అమలు చేసేందుకు రకరకాల విన్యాసాలు చేస్తున్నది. ఖజానాపరిస్థితి చూస్తేఇచ్చిన హామీలన్నీ ఎలా సంపూర్ణం గా అమలు చేస్తారో అర్థంకానీ పరిస్థితి. గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమే కాక లక్షలాది కోట్ల రూపాయలు అప్పు మిగిల్చిందని పాలక పెద్దలు శ్వేతపత్రమే విడుదలచేశారు. ఉచితంకింద ప్రజల సంక్షే మం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే వ్యయాన్ని తప్పనిసరి పెట్టుబడులుగా గుర్తించాలని పదహారవ ఆర్థిక సంఘాన్ని తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించింది. రైతు భరోసా, రుణమాఫీ, ఆహార రాయితీలు వంటివి నిరుపేదలకు ఆర్థిక స్థిరత్వాన్ని సామాజిక భద్రతను కల్పిస్తాయని నిన్న మంగళవారం ఆర్థిక సంఘానికి ఇచ్చిన ప్రతిపాదనలో వివరించింది. తెలంగాణకు బలమైన పునాదులు పటిష్ట మైన ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని ముఖ్యమంత్రి ఆర్థికసంఘం ముందు స్పష్టంచేశారు. ప్రధానంగా రుణభారం రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్‌గా పరిణమించిందని ప్రజాభవన్‌లో జరిగిన పద హారవ ఆర్థికసంఘం సమావేశంలో ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకువ చ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్స రంలో 91వేల428 కోట్లు ఉన్న అప్పు 2023-2024 నాటికి నాలుగు లక్షల ఒక వెయ్యి ఎనిమిదివందల నలభై నాలుగు కోట్లకు పెరిగింది. బడ్జెట్ వెలుపల తీసుకున్న అప్పులన్నీ కలిపి ఏడు లక్షల ఇరవైఏడువేల తొమ్మిది వందల నలభైతొమ్మిది కోట్లకు చేరుకున్నది. వడ్డీలు చెల్లిం చడానికే వేలాది కోట్లరూపాయలు వెచ్చించాల్సి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల్లో ప్రకటించిన హామీలను పూర్తి చేయడానికి మరెన్నో వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుంది. ఇందుకోసం కసరత్తుచేస్తున్నారు. అవి తీర్చేం దుకు కొత్త అప్పులు చేయడం లేక ప్రకటించిన పథకాల లో ఏదోరకంగా కోత విధించి, కుదించి హామీలు అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడా కన్పిస్తున్నది. తాజాగా ఇటీవల కురిసిన,కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేశాయి. వారిని ఆదు కునేందుకు నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. అటు ప్రాజె క్టులు, ఇటు పేదల ఇళ్ల నిర్మాణంతోపాటు సంక్షేమ పథ కాలు అమలు చేయాలంటే వేలాది కోట్లరూపాయలు అవ సరం ఉంటుంది. ఆ స్థాయిలో నిధులు సమకూర్చుకోవ డం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యమయ్యేపనికాదు. అప్పులు తేవడం, పన్నులు వేయడం తప్ప మరో మార్గం లేదు. ఇప్పటికే అప్పులు పరాకాష్ఠకు చేరుకున్నట్లు చెప్పొచ్చు. ఆదాయం పెంచేందుకు మిగిలింది ఇక పన్నులే. కానీ పెంచిన పన్నులు ఇప్పటికే ప్రజా జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి. ఏరకంగా చూసినా తెలుగురాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం గానేఉంది. కేంద్రప్రభుత్వం చేయూతనివ్వాల్సిన అవసరం ఉంది. మరొకపక్క తెలుగు రాష్ట్రాల పాలకులు కూడా ఆర్థికవిధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రధానమైన ప్రభుత్వశాఖల్లో సమ ర్థులు,నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టు దిట్టం చేస్తే రెవెన్యూ రాబడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో పాటు పొదుపుగురించి అన్నిస్థాయిల్లో ఆలోచించాలి. అప్పు లు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

ఉత్సాహంతో నిండిన మనస్సు మాత్రమే పట్టుదలను కలిగియుంటుంది. వెయ్యి కష్టాలను సైతం నిబ్బరంగా ఎదుర్కొనే మనస్సు మాత్రమే బలమైన మనస్సు.



స్వామి వివేకానంద

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ. జాన్సన్

# ఆపత్కాలంలో పార్టీల సమష్టి బాధ్యత ఏది?

**దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి,విపత్తు నిధులను ఇవ్వండి. ప్రజలుయాచ కులు కాదు?వారిహక్కులను బాధ్యతతో తీర్చుతారో, బదనామవుతారో ఆలోచించుకోండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకొనేలా అందించాలి. జలవనరులు, చెరువులు, కుంటలు, నాలాలు, మురుగునీటి పారుదల వ్యవస్థల దురాక్రమణదారుల నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాలతోపాటు జిల్లాకేంద్రాలకు విస్తరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల 'తిలాపాపం తలా పిడి కెడు'నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం.**

మేకిరి దామోదర్

తెలుగు రాష్ట్రాలలో నింగి నేల ఏకం చేసేలా కురిసిన కుండపోత వర్షాల వలన ప్రజలను బయట అడుగు పెట్టనివ్వలేదు. తినడానికి తిండి లేదు. తాగడానికి మంచి నీళ్లు లేవు. ఒక్కసారిగా మహోగ్రరూపం దాల్చినా జలప్రళ య బీభత్సంతో రెండు రాష్ట్రాల్లోని వరద ప్రాంతాలబాధిత జనం కట్టుబట్టలతో బిక్కుబిక్కుమంటూ ప్రాణభయంతో రక్షణ శిబిరాలకు తరిలారు. ఆ ప్రజల కష్టాలు,పాట్లు మాట లకందనంత హృదయ విదారకంగా ఉన్నాయి. ఈ విలయ తాండవం మూలంగా రెక్కాడితే డొక్కాడని పేదలు, చిన్న, సన్నకారు మధ్యతరగతి వారు, ప్రధానంగా అన్నదాతలు పంట నష్టం, ప్రాణనష్టం, ఆస్తుల విధ్వంసంతో బోరున విలపిస్తున్నారు. ఇలా మరెందరినో దారుణంగా కోల్కోలేని దెబ్బతీసింది. బాధితులను ఆదుకోవడంలో రెండు రాష్ట్రాల సర్కారీ యంత్రాంగం నిద్రాహారాలు మాని చెమటోడ్చి పని చేశారు. ఈ వరదలతో రోడ్లు, వంతెనలు, చెరువులు, ఆరు గాలం శ్రమించిన పంటలు, ఆస్తి నష్టంతో జనజీవనం ఛిద్ర మైపోయింది. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థల సంబం ధాలు తెగిపోయాయి. వీరు ఈ పరిస్థితుల నుండి కుదుట పడడానికి కొన్నిరోజులు పడుతుంది.అంతవరకు బాధితులకు బాసటగా నిలవడం భారతజాతి సమిష్టి బాధ్యత. ఇలా సమిష్టిగా మానవత్వం చాటాల్సిన చోట ఆపత్కాలంలో స్వార్థ శక్తులు 'శవాల మీద పేలాలేరుకునే దౌర్భాగ్య' చర్య లకు పాల్పడుతున్నారు. ఒకరిపై ఒకరు అనుచిత విమర్శ లు, వెటకారాలు, అవహేళన కౌగిలిలో మానవత్వం నలిగి పోతుంది. పొలిటికల్ మైలేజ్ ఎన్నికల వేళ చేయాలి. ఈ విషాద కాలంలో బాసటగా నిలవాలి. ప్రభుత్వాలు ప్రతిపక్షా లను కలుపుకొనిపోవాలి. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహక రించాలి. పాలకుల లోటుపాట్లను సద్విమర్శచేయాలి. విమ ర్శించడమే లక్ష్యంగా పెట్టుకోరాదు. పట్టణాలు, నగరాల్లోని చెరువులు, కుంటలు, నాలాలు, వరద నీరు నిలువ ఉండే జల వనరులను దురాక్రమణ చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టినవారు, వారికి సహకరించిన గత పాలకుల మూలం గానే ఈ విపత్కర పరిస్థితి దాపురించింది. దీంతో వరద నీరు వెళ్లే దారిలేక నగరాలు, పట్టణాలు, జన ఆవాసాల్లోకి చేరి విధ్వంసం సృష్టించింది. పాలకులు బాధితులను ఆదుకుంటున్నారు. ప్రతిపక్షాలు విమర్శల బురద చల్లేందుకే అన్నట్లుగా రాజకీయాలు మారాయి. వరద బాధితులకు సాయం అందించేందుకు కేంద్రం, పాలక, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలన్నీ సమిష్టి బాధ్యతతో మానవత్వంతో చాటాలి. ఓట్ల నాడు గల్లీ గల్లీ తిరిగి ఓట్ల కోసం భిక్షాటన చేసిన పార్టీలు, నాయకులు ప్రజల కష్టకాలంలో ఉన్న వేళ ఏ ఒక్క పార్టీగాని, నాయకులు కాని వరద బాధితుల వైపు కన్నెత్తి చూడని తీరు అమానుషం. ఈ ఆపత్కాలంలో



స్పందించి ఒక్కరోజు వేతనాన్ని మానవత్వంతో ప్రభుత్వ యంత్రాంగం, సినిమా ప్రముఖులు కొందరు నాయకులు, తమ శక్తిమేరకు సాయంగా ప్రకటించారు. కానీ ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే?రాజకీయ పార్టీలను, నాయకులను, దురాక్రమణ దారులను ఈ విపత్తు కదిలించ లేదు. రాజకీయపార్టీలు, నాయకులు సేవపేరుతో అధికారం లోకి వచ్చిన వారు, వారి వేతనాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ, అవినీతి బంధుప్రీతిలో ఉన్న చిత్తశుద్ధి, ఆకాశాహర్మ్యా ల్లో విలాసవంతంగా జీవిస్తున్న వారి సామాజిక బాధ్యత, స్పృహ కానరావడం లేదు. ఆ సంపద ఎవరిది?ఈ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనం కాదా! ఎవరూ సాయం చేయరా? స్వాతంత్ర్యానంతర పాలనలో అవినీతి పెరిగి పోయి, ఆర్థిక అసమానతల అగాధం పూడ్చలేని స్థాయికి వెళ్లుతుంది. పాలనా వ్యవస్థ కుళ్లిపోతుంది. అలాంటి పరిణామాల మూలంగానే ఈ మధ్య శ్రీలంకలో, మొన్న బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు పరిస్థితులు చూశాం. పాలకు ల్లారా మారండి జాతి సంపదను సమంగా పంచండి. ప్రజా స్వామ్య వ్యవస్థలో పార్టీలు పెట్టుకొని సేవ పేరుతో,వంతుల వారిగా ఇన్నాళ్లు అధికారం చెలాయించింది ఎవరిని ఉద్ధరిం చడానికి, మీ ఆస్తులు పెంచుకోవడానికి తప్ప! పార్టీలు, నాయకులు ఎన్నికల ముందు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో చేసిన కోట్ల రూపాయల చందాల దందా మరిచారో, ఇందు లో అన్ని పార్టీలున్నాయి.రెండు కమ్యూనిస్టు పార్టీలు తప్ప. ఏ ఒక్కపార్టీ కానీ, ప్రధాన నాయకులుగాని అన్నమో రామ చంద్రా అని తల్లడిస్తున్న బాధిత ప్రజల కోసం సాయం చేయరా? ఈ ఆపద కన్నా పెద్ద విపత్తుఏముంది. పార్టీలు, నాయకులు ప్రజలకు సేవ చేయడం కోసం ఏర్పడింది వాస్త వం. ఓట్ల నాడు ఇల్లు ఇల్లు తిరిగి కడుపులో తలపెట్టి, పొర్లు దండాలు పెట్టి, ఓట్లు వేయించుకున్న విషయం మరి చారా? నేడు ప్రజలు కష్టాల్లో ఉంటే తక్షణమే స్పందించి ఆదుకోవాల్సిన వేళ మీన మేషాలు లెక్కిస్తూ, నివేదికలు రావాలంటూ పరామర్శలు, ప్రవచనాలు వల్లిస్తూ కాలయా పన చేస్తున్నారు. ఇందులో అన్నిపార్టీలు బాధ్యులే. బాధి తుల పక్షాన నిలబడవలసిన చిత్తశుద్ధి ఏ ఒక్కరికి లేదు. స్వార్థంతో ఓటు బ్యాంకు, బురద రాజకీయాలు మానండి. మానవత్వం చాటండి. దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి,విపత్తు నిధులను ఇవ్వండి. ప్రజలుయాచ కులు కాదు?వారిహక్కులను బాధ్యతతో తీర్చుతారో, బదనా మవుతారో ఆలోచించుకోండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకొనేలా అందించాలి. జలవనరులు, చెరువులు, కుంటలు, నాలాలు, మురుగునీటి పారుదల వ్యవస్థల దురాక్రమణదారుల నిర్మాణాలను కూల్చి వేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాలతోపాటు జిల్లాకేంద్రాలకు విస్తరించి, నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల 'తిలాపాపం తలా పిడి కెడు'నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం. అలా కాని పక్షంలో ఆపత్కాలంలో తల్ల డిల్లుతున్న ప్రజల ఓపిక శృతిమించితే తట్టుకోలేరు. •

# ఎస్‌జిటిలపై వివక్ష ఇంకెంత కాలం!

అంకం నరేష్

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యావ్యవస్థలో అధిక సంఖ్యలో ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపైన అంతులేని వివక్ష కొనసాగుతున్నది. పాఠశాల విద్యావ్యవస్థ కు పునాది అయిన ప్రాథమిక పాఠశాలలను సంరక్షిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు అటు పదోన్నతుల్లో ఇటు వేతన స్థిరీకరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఉపాధ్యాయ సంఘాలకు సభ్యత్వాలు ఇవ్వడంలో వివిధ ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలకు ముందు వరుసలో ఉండే వీరికి అటు ప్రభుత్వం, ఇటు సంఘాలు పట్టించుకోకపోవడం వల్ల వారి సమస్యలు తీరక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో ప్రతి 30మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి అనే అశాస్త్రీయమైన నిబంధన వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. రాష్ట్రంలోని సింహభాగం ప్రాథ మిక పాఠశాలలో సగటున ఇద్దరు ఉపాధ్యాయులుమాత్రమే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఉన్న రెండు పోస్టు ల్లో ఒకటి తీసేస్తారు లేదా డిప్యూటేషన్ పంపిస్తారు.గ్రామం లోని తల్లిదండ్రులు ఒక్కరితో బడి ఎలా నడుస్తుందని వారి పిల్లలను ప్రైవేట్ బడులకు పంపిస్తున్నారు. చివరకు పిల్లల సంఖ్య జీరో అయి ఆ బడి మూసివేసే పరిస్థితి వస్తున్నది. రాష్ట్రంలో గత మూడేళ్లలో దాదాపుగా 1500 ప్రాథమిక పాఠశాలలను జీరో విద్యార్థుల నమోదు కారణం చేత మూసివేశారు. 317 జీవో వలన ఇటీవల జరిగిన బదలీల వల్ల రాష్ట్రంలో 20 శాతం పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠ శాలలుగా మిగిలిపోయాయి. విద్యాహక్కు చట్టం నిబంధన లు సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇచ్చి పని భారం తగ్గించాలి. పాఠశాల విద్యావ్యవస్థలో 65వేలకుపైగా ఉన్న ఎస్జిటిలకు ఇటీవల జరిగిన పదోన్నతులలో తీవ్ర అన్యాయం జరిగినది. ఉద్యోగులకు సంబంధించిన వివిధ క్యాడర్లలో రెండేళ్లకే పదోన్నతివస్తే ఎస్జీటి ఉపాధ్యాయులకు మాత్రం 20-25యేళ్ల గడిచినా పదోన్నతి అందని ద్రాక్షగా మారినది. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో అదనపు విద్య అర్హ తలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత



దాన్ని రద్దు చేయడం వల్ల ఉద్యోగ కాలంలో నాలుగు ఇంక్రిమెంట్లను ఎస్జీటిలు కోల్పోయినారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్జీటీలకు నెలకు రూ. 125అదనపు అలవెన్స్ ఇస్తున్నారు. ఇంత తక్కువ భత్యం ఇచ్చుట అత్యంత దారుణంగా అవ మానించడమే. అలాగే ఇటీవల జరిగిన పండిత పిఈటి అప్‌గ్రేడేషన్లో అన్ని అర్హతలు ఉన్న ఎస్జీటీలకు పదోన్నతులు దక్కకపోవడం వల్ల ఎస్జీటీలు తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్రంలో సింహభాగం ఉన్న ఎస్జిటి ఉపాధ్యాయులకు ప్రతి వేతన సవరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఒకే విద్యా అర్హతలు కలిగిన పాఠశాల విద్యలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఎస్‌జిటిలకు వేతన వ్యత్యాసం అంతకంతకు పెరుగుతున్నది. 2010 పిఆర్సిలో ఎస్జిటీలకు రూ.10900 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ.14860గా ఉంది. కానీ 2015 పిఆర్సిలో ఎస్‌జిటిలకు జీతం రూ. 21230 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ. 28940కి పెరిగినది.2020పిఆర్సిలో ఎస్జిటీల జీతం రూ. 31040కి పెరగగా స్కూల్ అసిస్టెంట్ల జీతం రూ.42300 అయినది. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఇవ్వనున్న రెండవ వేతన సవరణలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు ఎస్ఏల జీతం 77వేలకుపైగా ప్రతిపాదించగా ఎస్జిటీల వేతనాన్ని కేవలం 62000 మాత్రమే ప్రతిపాదించాయి. ఇటు సంఘాలుఅటు ప్రభుత్వం వేతన స్థిరీకరణలో ఎస్‌జిటిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు లేకపోవ డం వల్ల ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది.కావున మొదటగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిం చాలి. అలాగే ఎస్జిటీ, స్కూల్ అసిస్టెంట్‌ల వేతన వ్యత్యా సం తగ్గించి పిఆర్సిలో బేసిక్ జీతం పెంచాలి. 12 సంవ త్సరాల సర్వీస్ పూర్తిచేసుకున్న ప్రతి ఎస్‌జిటి ఉపాధ్యాయు డికి స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలి. అలాగే 24 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న ఎస్‌జిటికి జిహెచ్ఎం హోదా ఇవ్వాలి. విద్యాహక్కు చట్టం నిబంధనను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటా యించి ఎస్‌జిటిల పని భారాన్ని తగ్గించాలి. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమిం చాలి. ఎస్జీటీ ఉపాధ్యాయుడికి తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్న ఎఫ్ఎల్ఎన్, సిసిఈ కార్యక్రమాలను రద్దుచేయాలి.పాఠశాల విద్యలో పునాది అయిన ప్రాథమిక విద్యను సంరక్షిస్తే నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఎదుగుతారు. •

# ప్రజావాక్కు



## ఆపదలో ఆంధ్రప్రదేశ్

**భారీ వర్షాలు,** వరదలతో ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. బుడమేరు, కృష్ణా వరదలతో బెజవాడలో పౌర జీవనం తీవ్రంగా దెబ్బతినగా, ఆకష్టం తీరకముందే రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రను దారుణంగా దెబ్బతీశాయి. ఏజెన్సీ ప్రాం తంలో వందలాది గ్రామాలకురాకపోకలు కూడా ఆగిపో యాయి. బెజవాడలో పలు ప్రాంతాల్లో నిలిచిన వరద నీటికి లక్షలాది మంది నిర్వాసితులు కాగా అపార నష్టం వాటిల్లింది. వారిసహాయక చర్యల్లో ప్రభుత్వం తలమునక లుగా ఉండాల్సివచ్చింది. గండ్లు పూడ్చడానికి సైన్యం సహాయం సైతం తీసుకోవాల్సి వచ్చింది. పంటల నష్టం అపారం. తక్షణ పరిస్థితిని,దీర్ఘకాలిక ప్రభావాన్ని అంచనా వేసి ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## వైద్యుడి భాషాభిమానం

**వైద్యులు** రోగికి అవసరమైన మందుల చీటీని ఆంగ్లంలో నే రాయడం చూస్తుంటాం. ఇది ఒక ప్రాంతానికో, దేశా నికో పరిమితంకాదు. ప్రపంచమంతా వైద్యులు మందుల చీటీని ఆంగ్లంలోనే రాయడం రివాజు.అయితే బెంగళూరు నగరానికి చెందిన దంత వైద్యనిపుణులు డాక్టర్ సి.ఎస్. హరిప్రసాద్ మాత్రం మందుల చీటీని కన్నడ భాషలోనే రాయడం చేస్తున్నారు. కర్ణాటకలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్యులు మందుల చీటీలోని వివరాలను కన్నడ లోనే రాసేలా ఆదేశాలు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ అధికారు లు సన్నాహాలు చేపట్టారు.రాయచూరులో దీనిని అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## తెలంగాణ బతుకు చిత్రం చెరువు

**తెలంగాణ** బతుకు చిత్రం చెరువే. ఎందుకంటే ఈ యేడు ప్రవేశపెట్టిన ఆర్థికసామాజిక నివేదికలో మృత్స్యసంపదనే మేలైన ఉప రంగంగా ఉంది. ఆ తరువాతనే పంటలు నిలిచాయి.భౌగోళికంగా అంత సరైనపరిస్థితి లేకున్నా ఈ చెరువును ఆధారంగా చేసుకొని చాలా జీవితాలు ఆధార పడి ఉన్నాయి. హైదరాబాద్‌లో ఉన్న ఐదువేల చెరువు లను హైడ్రా రక్షించే ప్రయత్నం చేసిఅందులో 75 శాతం రక్షిం చినా విజయం సాధించినట్టే.

-భారత అవినాష్, జనగామ

## హైడ్రా తరహా చట్టం అమలు చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్న హైడ్రా తరహా చట్టం ఎపిలోనూ తీసుకురావాల్సిన అవసరం ఉంది. కొంత మంది ఆక్రమణల కారణంగా లక్షల మంది బాధితులుగా మారుతున్నారు. బుడమేరు వాగు కబ్జాల వల్ల వరదనీరు లో తట్టుప్రాంతాలకుచేరి లక్షలమంది ప్రజానీకం ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో చెరువులు, నదీ పరివాహక ప్రాం తాలు,కాల్వలు, ఆక్రమణ చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మా ణాలు చేశారు. రాజకీయ ఒత్తిళ్లు, ధనప్రలోభాలకు లోబడి చాలా వరకు నిర్మాణాలు అక్రమంగా వెలిశాయి.ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఏ నిర్మాణాలైతే నిబంధనలకు విరు ద్ధంగా ఏర్పాటు చేశారో వాటిని తక్షణం తొలగించేలా కార్యా చరణ రూపొందించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## లోతైన దర్యాప్తు జరపాలి!

**ప్రకాశం** బ్యారేజీని ధ్వంసం చేయడానికి వరద ఉధృతిలో పడ వలనువదలడం వెనుక భారీకుట్ర ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అసలు ఈ పడవలకు నదిలో తిరగడానికి అనుమతి ఉందా? అంటే అనుమతి ఎందుకు ఇచ్చారు? ఇసుక అక్రమ రవాణాకు ఆ పడవులను ఉపయోగిస్తున్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నా యి. మరి ఆ ఇసుక అక్రమ రవాణాదారులు ఎవరు? నదీ గర్భం నుంచి ఇసుక తవ్వకాలపై నిషేధం ఉన్నా అధికారులు ఏమీ చేస్తున్నట్లు? ఈ ఘటనల వెనుక అధికారుల ఉదాసీనత కూడాఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అన్ని జలాశయాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## పేదలకుశాపంగా మారిన హైడ్రా

**తెలంగాణ** రాష్ట్రప్రభుత్వం హైడ్రాపేరుతో పేదల ఇండ్లు కూల్చ డం అన్యాయం. వారు రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బుతో ఇల్లు నిర్మించుకుంటే, మరికొందరు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఎటువంటి నోటీ సులు ఇవ్వకుండా కూల్చడం సరైన నిర్ణయం కాదు. ఇండ్లు కూల్చివారికి పునరావాసం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యా నికి అద్దం పడుతుంది. బడాబాబులకు నోటీసులు ఇస్తున్నారు. పేదలవి మాత్రంనోటీసులు ఇవ్వకుండా కూల్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఏఐ వచ్చినా మావోలు మారరా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మొన్న ఉపాధ్యాయుల దినోత్స వం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కర్కగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఆరుగు రు మావోయిస్టులు మరణించారు. ఇద్దరు గ్రేహౌండ్స్ కమాండోలు తీ వ్రంగా గాయపడ్డారు. మృతుల్లో డివి జనల్ దళకమాండర్ కీలక గెరిల్లా నాయకుడు లచ్చన్న, అతని భార్య మరికొందరు ఉన్నట్టు పోలీసు ఉన్న తాధికారులు ప్రకటించారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో పెరిగిన అణచివేత నుంచి, అక్కడ పెరిగిన ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకుని తెలంగాణ లో షెల్టర్ ఏర్పాటు చేసుకుని తమ కార్యక్రమాల్ని ఉధృతం చేసేందుకు వస్తున్న క్రమంలో ఈభారీ ఎన్‌కౌంటర్ జరిగి నట్టు తెలుస్తోంది. లచ్చన్నపై ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల రివార్డు ప్రకటించిందని, అతనిపై దాదాపు 50 కేసులున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఎన్ కౌంటర్‌కు రెండు రోజుల ముందు అంటే సెప్టెంబర్ 3న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ -దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో జరిగిన మరో భారీ ఎన్‌కౌంటర్‌లో ఏకంగా ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, మిలటరీ వ్యవహారాల్లో దిట్ట అయిన మాచెర్ల ఏసోబు అలియాస్ జగన్, ఉరఫ్‌రణదేవ్‌తో సహా మొత్తం తొమ్మిది మంది మావోయిస్టులు మరణించారు. మావోయిస్టు డివిజన్ దళనాయకుడు లచ్చన్న ఎన్‌కౌంటర్ రోజునే జగన్ అంత్యక్రియలు టేకుల గూడెంలో జరిగాయి. వీరిద్దరి మరణం మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ. తెలంగాణలో అంతంత మాత్రంగా ఉన్న ఆ పార్టీ ఈ ఇద్దరి మృతితో మరింత సంకట స్థితిలోకి జారుకుంది. ఛత్తీస్‌గఢ్ లోనూ ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బ బలంగా తగులుతూనే ఉంది. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి దండకారణ్య ప్రాంతంలో 150కిపైగా నిషేధిత మావోయిస్టుపార్టీ సాయు ధ గెరిల్లాలు మరణించారని ఎందరో గాయపడ్డారని, ఎకె 47, ఆటోమేటిక్ ఆయుధాలు పెద్ద సంఖ్యలో కోల్పోయా రని గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో వందలాది మంది అరెస్టుకావడం, మరెంతో మంది లొంగిపోవడం జరిగింది. ఇన్‌ఫార్మర్ల పేర కొందరిని వారే చంపేశారు. వామపక్ష తీవ్ర వాదాన్ని త్వరలోనే రూపుమాపుతామని, 2026 మార్చి నాటికి మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని కేంద్ర హోంమంత్రి బలంగా చెబుతున్నారు. తదనుగుణంగానే క్షేత్రస్థాయిలో భద్రతా బలగాల క్యాంపుల సంఖ్య పెరుగుతోంది. ఈ పరిణామాలను బేరీజు వేస్తే, అంచనా కడితే మావోయిస్టుల భవిష్యత్ నిరాశాజనకంగా కనిపిస్తోంది. అయినా సాయుధంగా ఈ వ్యవస్థను, ప్రభు త్వాన్ని కూల్చి సోషలిజం కమ్యూనిజం నెలుకొల్పుతామని మావోయిస్టు నాయకులు అబూజ్‌మాడ్‌లో బీరాలు పలకడం విడ్డూరం. ఆపార్టీకి చెందిన కేంద్ర కమిటీ సభ్యులు, ఆయా రాష్ట్రాల కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నుమూ స్తున్నా, వారి ప్రేరణతో అనేక మంది ఆదివాసీలు అమా



యక ప్రజలు తమ ప్రాణాలను బలి పెట్టినా, విద్యార్థులు, యువకులు తమ భవిష్యత్‌ను పణంగాపెట్టినా గత ఐదు దశాబ్దాలకుపైగా రక్తం ఏరులైప్రవహించినా ఫలితంశూన్యం. ఏమాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. ఇంత సుదీర్ఘ కాలంగా శ్రమిస్తున్నా, అతి విలువైన ప్రాణాల్ని వనరులను హరిస్తున్నా ఫలితం కనిపించనప్పుడు ఆపార్టీ, వారి 'థింక్ ట్యాంక్' సీరియస్‌గా ఆత్మవిమర్శ చేసుకుంటున్న దాఖలాలు లేవు. మావోయిస్టులు ప్రవచిస్తున్న సిద్ధాంతం మొదటి పారి శ్రామిక విప్లవం పరిఢవిల్లిన కాలానికి చెందినది. ఇప్పుడు మనం నాల్గవ పారిశ్రామిక విప్లవఫలితాలు ఉచ్ఛదశలో కని పిస్తున్న కాలంలో జీవిస్తున్నాం. వర్తమాన రాజకీయ ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ఏమాత్రం అవగాహన, ఆలోచన లేకుండానే అడవులను ఎర్రబార్చేందుకు, ఎర్రదండు నిర్మిం చేందుకు తహతహలాడటం ఏరకంగా చూసినా సముచి తంగా లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ఇరుసుగా సమాజం ముందుకు సాగుతున్న సందర్భంలో మావోల కాలం చెల్లిన భావజాలానికి మాన్యత లేదు. ప్రాసంగికత అసలేలేదు. ప్రపంచమంతా సాంకేతిక జ్ఞానం ఇరుసుపై తిరుగుతోంది. నిద్ర లేచింది మొదలు రాత్రిపడుకునే వరకు ప్రజలు నేడు నాల్గవ పారిశ్రామిక విప్లవ ఫలితాలను అను భవిస్తూ తమ జీవితాలను పండించుకుంటున్నారు.మావోలు సైతం ఆ మీగడను ఆస్వాదిస్తూనే గరిష్టంగా అనుభవిస్తూనే సుత్తి-కొడవలి కాలం నాటిపల్లవి పాడితే అదెలా నప్పుతుం ది? శృతిఎలా కలుస్తుంది? మావోయిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జగన్ అంత్యక్రియలు జరిగిన లచ్చన్న ఎన్‌కౌంటర్ జరిగిన రోజు హైదరాబాద్‌లో ఏఐ (కృత్రిమ మేధ) గ్లోబల్ సమ్మిట్ పెద్దఎత్తున ప్రారంభమైంది.దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఈప్రతిష్టాత్మక సదస్సు లో తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త వైజ్ఞానిక, సాంకేతిక విప్ల వానికి నాందిపడింది. రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. హైద రాబాద్‌కు సమీపాన 200ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన 'ఫ్యూచర్ సిటీ' కాస్త ఏఐ సిటీగానూ రూపాంతరం చెందబో తోంది.ఇప్పటికే స్కూల్,యూనివర్సిటీకి శంకుస్థాపన జరిగిం ది.కృత్రిమమేధ ఇప్పుడు జనజీవితంలో అవిభాజ్యమైందన్న స్పృహ అందరిలో పెరుగుతోంది. దీన్ని విద్య,వైద్యం, వ్యవ సాయం,రవాణా తదితరరంగాలకు సమన్వయ పరిచిమేలైన సమర్థవంతమైన నాణ్యమైన ఫలితాలు రాబట్టేందుకు కృషి జరుగుతోంది.ఇదంతా నిత్యంప్రచార, ప్రసార మాధ్యమాల్లో ప్రముఖంగా కనిపిస్తోంది,వినిపిస్తోంది. సామాజిక మాధ్య మాల్లో వెల్లువెత్తుతున్న సరికొత్త సాంకేతికపరిజ్ఞాన సమాచా రం,దాన్నిఅల్లుకుని విస్తరిస్తున్న ప్రజాజీవితం ఎంతో చైతన్య వంతంగా,కొత్తతరాల కలల ప్రపంచం మూడుపూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్న దృశ్యమాలికలు అరచేతి లోనిస్మార్ట్ ఫోన్‌లో ఎంతోశక్తిమంతంగా కనిపిస్తుండగా,సృజనశక్తి, కృత్రి మ మేధకు,చాట్‌జిబిటికి, రోబోలకు,డ్రైవర్ లేనికార్లు, బస్సు లకు సృష్టికి,ప్రతిసృష్టి జరుగుతున్నతీరుకు అందరూ నీరాజ నాలు పలుకుతూ ఆలింగనం చేసుకుంటుండగా మావోలు ఇలా రక్తపుహోలి ఆడటంవిచిత్రం.ఉపాధ్యాయుల దినోత్సవ ంరోజున ప్రధాని నరేంద్రమోడీ సింగపూర్‌లో పర్యటించి ఆదేశంతో అనేకఒప్పందాలను కుదుర్చుకున్నారు.అందులో సెమికండక్టర్ డిజైన్, తయారీకి చెందిన ఒప్పందం ఒకటి ఉండడంగమనార్హం.వర్తమానంలో చిప్‌లేనిదే చలనంలేదు అన్నస్థాయికి ప్రపంచంచేరుకున్న తరుణంలో భారతదేశంలో పెద్దఎత్తున చిప్‌తయారీకి ఇప్పటికే బీజం పడింది. ఎవరికి ఇష్టమున్నాలేకున్నా రాబోయేది ఏఐప్రపంచం.ఇది అనివార్య మని తెలిసినా మావోలుఇలా కాలంచెల్లిన సిద్ధాంతాలతో, సూక్తులతో అల్లకల్లోలం సృష్టిస్తేఎలా? ఈదృక్పథం, దృక్కో ణం మానవాళికెలా ప్రేరణదాయకమవుతుంది? విజ్ఞులు, విచక్షణాజ్ఞానం గలవారు యోచించాల్సిన తరుణమిది. •

# సెమికండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్




## నోయిడా సెమికాన్ సదస్సులో ప్రధానిమోడీ

**గ్రేటర్‌నోయిడా (యుపి), సెప్టెంబరు 11:** ప్రపంచ వ్యాప్తంగా భవిష్యత్తులో సెమికండక్టర్ల కొరతను భారత్ తీరుస్తుందని, ఈవిభాగంలో భారత్‌లో పెట్టుబడులుపెట్టే విదేశీ కంపెనీలకు ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. యుపిలోని గ్రేటర్ నోయిడాలో బుధవారం ప్రారంభం అయిన ఇండియా ఎక్స్‌పోమార్ట్‌లోజరిగిన సెమీకాన్ ఇండియా 2024 కార్యక్రమానికి హాజరైమాట్లాడారు. సమీప భవిష్యత్తులో భారత కంపెనీలకు సెమికండక్టర్ల కొరతతీరనుంది. రానున్న రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా వీటికి ఏర్పడే డిమాండ్ భర్తీచేసే సత్తా భారత్‌కు ఉంది. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడిపెట్టేందుకు ముందుకు రావాలని, ఈరంగంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా సెమికండక్టర్ల తయారీ విభాగంలో సుమారు 85వేలమంది ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ఆర్అండ్‌డి నిపుణులు పనిచేసేలా ప్రణాళికలు సిద్ధంచేసామని, చిప్‌ల తయారీకి అవసరమయ్యే మౌలికసదుపాయాలు కల్పించడంపై దృష్టిపెడు తున్నట్లు తెలిపారు. ఈ రంగం అభివృద్ధిచే యడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా పెరుగుతున్నదని, భవిష్యత్తులో మరింతపెరుగు తుందని ప్రధాని అన్నారు. సెమీకండక్టర్ల తయారీలో దేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో సెమీకాన్ ఇండియా 2024 కార్యక్రమం ప్రారంభించారు. ఈ ఈవెంట్‌ను 13వ తేదీ వరకూ నిర్వహి స్తున్నారు. ప్రముఖ గ్లోబల్ సెమికండక్టర్ తయారీ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి ఆవిష్కరణలగురించి వివరిస్తారు.

దీనితో స్థానికంగా చిప్‌ల తయారీకి ఎంతో మేలు జరుగుతుందని మోడీ అన్నారు. సదస్సులో 250మందికిపైగా విదేశీ కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. సదస్సులో మోడీ మాట్లాడుతూ దేశీయంగా పెద్దసంఖ్యలో చిప్స్ తయారీపై భారత్ ఫోకస్ పెరిగిందని సెమికండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలుచేపట్టిందన్నారు. భారత్ అనుసరిస్తున్న విధానాలతో ప్రస్తుతం దేశంలో లక్షన్నరకోట్లకుపైగా విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ రంగం మార్కెట్ టర్నోవర్ 150 బిలియన్ డాలర్లకుపైగా ఉందని, మరింత విస్తరించాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి 500 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలన్న లక్ష్యం నిర్దేశించామని, భారత యువతకోసం ఈరంగంనుంచి ఏకంగా సుమారు 60 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నైపుణ్యాలు పెరిగితే పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు మన యువతకు పుష్కలంగా లభిస్తాయనిమోడీ అన్నారు.

భారత్‌లో సెమికండక్టర్ మార్కెట్ టర్నోవర్ ప్రస్తుతం 1.93 లక్షలకోట్ల విలువతో ఉంది. 2028 నాటికి సుమారు ఆరులక్షలకోట్లకు చేరుతుందని అంచనా. ఈ విభాగం 17.10 శాతం వార్షిక వృద్ధిరేటు నమోదుచేస్తుందని ఇన్వెస్ట్ ఇండియా సంస్థ నివేదించింది. ఇండియా సెమికండక్టర్‌మిషన్ రెండోదశలో భాగంగా సెమికండక్టర్ తయారీ యూనిట్లకు ఆర్థికప్రోత్సాహకాలు కొనసాగించాలని కేంద్రం యోచిస్తోంది. దాంతోపాటు కాంపౌండ్ సెమికండక్టర్ ఫ్యాబ్రికేషన్, సిలికాన్ ఫోటోనిక్స్‌లో ప్రత్యేకత ఉన్న మరిన్ని కంపెనీలను ఆకర్షించడంపై ప్రస్తుతం కేంద్రం దృష్టిసారిస్తోంది. దేశంలో ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా వృద్ధిచెందుతుండటంతో సెమికండక్టర్ చిప్స్‌కు గిరాకీ ఏర్పడింది. ఇపుడు వీటిని స్థానికంగానే అభివృద్ధిచేసేలక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం ముందుకురావడంతో ఈరంగంలో కంపెనీలు మరింతపెరుగుతాయి.



## కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** లిక్కర్‌పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్ కస్టడీని ట్రయల్‌కోర్టు పొడిగించింది. ఈనెల 25వరకూ జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయించింది. గతంలో విధించిన కస్టడీ బుధవారంతో ముగియడంతో మరోసారి కస్టడీ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. తీహార్ జైలునుంచి విడియోకాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులోని స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు హాజరుపరిచారు. ఇదే కేసులో మాజీ డిప్యూటి సిఎం మనిష్‌సిసోడియా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించాయి. జైలు నుంచి కూడా విడుదలయ్యారు. లిక్కర్‌పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసారు. అనంతరం ఆయన్ను తీహార్‌జైలుకు తరలించారు. పలుమార్లు బెయిల్ పిటిషన్లు వేసినా తిరస్కరణకు గురయ్యాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో మాత్ర ప్రచారంకోసం సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి జూన్2న తీహార్ జైలులో లొంగిపోయారు. అలాగే వచ్చేనెలలో హర్యానా అసెంబ్లీ ఎన్నికలున్నాయి. కేజ్రీవాల్ బెయిల్‌పై ఆప్‌శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. త్వరలోనే న్యాయస్థానం కేజ్రీవాల్ బెయిల్‌పిటిషన్‌పై విచారణ జరపనున్నది.

## ఉదంపూర్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, సెప్టెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆర్మీ ప్రత్యేకబృందాలు, జమ్ముకాశ్మీర్ పోలీసులు జరిపిన ప్రత్యేక కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతం అయ్యారు. ఇప్పటికీ ఎదురుకాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. స్పెషల్ ఆపరేషన్‌లో ఆర్మీ వన్ పారా, 22 గర్వాల్‌రైఫిల్స్, ఎస్ఒజి కేంద్ర పాలితప్రాంత పోలీసులు సంయుక్తంగా పాల్గొన్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఉగ్రవాదుల ఏరివేత కార్యాచరణ ముమ్మరంగా సాగుతోంది. అంతకుముందు బుధవారం బిఎస్ఎఫ్ సైనికుడు ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పాకిస్థాన్ దళాలు జమ్ముకాశ్మీర్‌లోని అఖునూర్ సెక్టార్‌లో రెచ్చగొట్టేవిధంగా కాల్పులు జరిపారు. దీనితో భారత్‌వైపు గస్తీలో ఉన్న బిఎస్ఎఫ్ జవాన్లు అప్రమత్తం అయ్యారు. భారత్ పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇటీవలికాలంలో రెచ్చగొట్టేచర్యలు పెరుగుతున్న సంగతి తెలిసిందే. 3323 కిలోమీటర్లమేర ఉన్న ఈ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి వివిధ సెక్టార్లలో విభిన్నరకాలుగా ఉద్రిక్తతలు, భద్రతా సవాళ్లు ఎదురవుతున్నాయి.

## మోడీపై నోరుజారిన మాల్దీవుల మంత్రుల రాజీనామా

### మొయిజ్జు పర్యటనకు ముందు కీలక పరిణామం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** భారత్‌తో సత్సంబంధాలపై పునరుద్ధరణకు ముయిజ్జు సర్కార్ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అతి త్వరలోనే న్యూఢిల్లీ పర్యటన చేపట్టనున్నట్లు ప్రకటించడానికి కొద్దిసేపటి ముందు ఇద్దరు కీలక మంత్రులు రాజీనామా చేశారు. గతంలో ఈ ఇద్దరు జూనియర్ మంత్రులను కేబినెట్ నుంచి సస్పెండ్ చేశారు. ఇక అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇరు దేశాల అధికారులు చర్చించి నిర్ణయించనున్నట్లు మాల్దీవులు తెలిపింది. గతేడాది నవంబరులో ముయిజ్జు అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన నాటి నుంచి భారత్, మాల్దీవుల సంబంధాలు క్షీణించాయి. కానీ ఈ ఏడాది ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి ఆయన హాజరుకావడంతో ఆ దేశ వైఖరిలో మార్పు వచ్చినట్లు సంకేతాలు వెలువడ్డాయి. గత నెల మన విదేశాంగ మంత్రి జైశంకర్ మాలేలో పర్యటించారు. ఆయన ముయిజ్జు, మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్‌లతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్య, ఆర్థిక శాఖల మంత్రులతోనూ సమాలోచనలు జరిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోడీ తరఫున ముయిజ్జుకు జైశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాల్దీవులకు భారత్ అందిస్తున్న అభివృద్ధి సాయానికి ముయిజ్జు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు మల్షా షరీఫ్, మారియమ్ సిహునా మరో మంత్రి పలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఈ ఘటన ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బ తీసింది. దీంతో నాడు ఆ దేశ విదేశాంగ శాఖ వీరి వ్యాఖ్యలతో విభేధించింది. తక్షణ చర్యల్లో భాగంగా వీరిని పదవి నుంచి సస్పెండ్ చేశారు. వీరిద్దరూ కేబినెట్‌లో డిప్యూటీ మినిస్టర్లు. ఈ వివాదం మాల్దీవుల పర్యాటక రంగంపై పెను ప్రభావం చూపింది. గత ఏడాది ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో 54,207 మంది భారతీయులు మాల్దీవుల్లో పర్యటించారు. ఈ యేడాది అదే కాలంలో ఆ సంఖ్య 28,604కు పడిపోయింది. తాజాగా వారు పదవులకు రాజీనామా చేశారు. తమ వ్యక్తిగత కారణాలతో మంత్రి వర్గం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.

## యుపిలో 513 మదార్సాల రద్దుకు

# యోగి సర్కార్ నిర్ణయం



**లక్నోసెప్టెంబరు 11:** రాష్ట్రంలోని యోగిసర్కార్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నది. ఆన్‌లైన్‌లో నమోదుచేయడంలో విఫలం అయిన 513 మదర్సాల గుర్తింపును రద్దుచేయబోతోంది. యుపిలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపులేని మదర్సాలపై సర్వేకి ఆదేశించి దాదాపు రెండేళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్ మంగళవారం జరిగిన సమావేశంలో 513 మదర్సాల అనుబంధాన్ని తొలగించాలని సిఫారసుచేసింది. వీటిలో చాలా మదర్సాలు బోర్డుకు సంబంధించిన పోర్టల్‌లో వివరాలను నమోదుచేయడంలో విఫలం అయ్యాయి. మిగిలి నవి వివిధ కారణాలవల్ల డిస్ అఫిలియే షన్‌ను కోరుకుంటున్నాయి. యూపి వ్యాప్తంగా సుమారు 25 వేలకుపైగా మదర్సాలున్నాయి. వీటిలో 16,500 మదర్సాలు ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్‌కుఅనుబంధంగా ఉన్నాయి. మదర్సాబోర్డుఛైర్మన్ ఇఫ్తికార్ అహ్మద్ జావేద్ మాట్లాడుతూ సమావేశంలో మొదటిప్రతి పాదనగా 2018 నుంచి 2024వరకూ మార్క్‌షీట్‌లను అప్‌లోడ్ చేయడంతోపాటు పాత మార్క్‌షీట్లనుకూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్త మదర్సాల అఫిలియేషన్ ఇవ్వడంపై చర్చ జరిగింది. అఫిలియేషన్‌కోసం కొత్తదా దరఖా స్తులు పోర్టల్ ద్వారా ఆమోదించబడతాయని అన్నారు. జిల్లాలనుంచి స్వీకరించిన సుమారు 513 మదర్సాల సరెండర్ మరియు గుర్తింపు రద్దుప్రతిపాదనలను బోర్డు ఆమోదించిన తర్వాత 2016 నిబంధల ప్రకారం తదుపరిచర్యలు తీసుకునేందుకు రిజిస్ట్రార్‌కి అధికారం ఇచ్చారు. వివిధ జిల్లాలనుంచి స్వయంగా బోర్డునుంచి డిస్ అఫిలియేషన్ కోరుతూ దరఖాస్తులు వచ్చాయని వీటికి కారణాలు తెలుసుకోవడంతోపాటు నిబంధనలప్రకారం వాటిరద్దు జరుగుతుందని అన్నారు. యుపి మదర్సా బోర్డుప్రతిపాదనపై ముస్లిం మతగురువు ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యుడుమౌలానా ఖలీద్ రషీద్‌ఫరంగి వమాలీ స్పందిస్తూ డీ అఫిలియేషన్ అంటే మదర్సాలకు రహదారి ముగింపు అని కాదు. అనేక ఇతర మదర్సాల మాదిరిగా సొసైటీ లేదా ట్రస్టు ఆధ్వర్యంలో సంస్థను కొనసాగించే అవకాశం వారికి ఇప్పటికీ ఉంటుందని అలాగే వారు ఇతర బోర్డులు లేదా నద్వతుల్ ఉలమా వంటి సంస్థలనుంచి అఫిలియేషన్ తీసుకోవచ్చని చెప్పారు.

## సిఎం కుర్చీ ఖాళీగా లేదు

### కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



**బెంగళూరు, సెప్టెంబరు 11:** కర్ణాటక రాజకీయాల్లో మైసూరు నగరాభివృద్ధి సంస్థ కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం దీనిపై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఒకవేళ ముఖ్యమంత్రి పదవినుంచి సిద్ధరామయ్య వైదొలిగితే తదుపరి సిఎం ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీనిపై తాజాగా సిద్ధు స్పందించారు. ఇప్పుడు సిఎం పీఠం ఖాళీగా లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో సిఎం సీటు ఎవరూ ఆక్రమించుకునేందుకు ఖాళీగా లేదు. దీనిపై ఇంతవరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. సిఎం పీఠం ఖాళీగా లేనప్పుడు ఇంకెవరు కొత్తగా ముఖ్యమంత్రి అవుతారు? ఆ పదవిలో నేను కొనసాగుతా. ఈవిషయంలోఎలాంటి సందేహం లేదు అని సిద్దరామయ్య విలేకరుల సమావేశంలో స్పష్టం చేసారు. ఒకవేళ రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగాల్సి వస్తే సిఎం పదవి కోసం పోటీ పడుతున్న మంత్రులు, సీనియర్లలను హెచ్చరించాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి పార్టీ నేతల బృందం లేఖ రాసింది. మరోవైపు సిఎం పదవిపై వస్తున్న ఊహాగానాలకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ భండారి, ఎమ్మెల్సీ దినేశ్ గూలిగౌడ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరారు. కాగా మైసూరు నగరాభివృద్ధి సంస్థ స్థలాల పంపిణీలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను 'ముడా' స్వాధీనం చేసుకుని మరొక చోట స్థలాలు మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూముల కంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలపై విచారణకు హాజరు కావాలంటూ సిద్ధరామయ్యకు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తాఖీదులు జారీచేశారు. దీన్ని సవాల్ చేస్తూ సిఎం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## జెకె ఎన్నికల ప్రచారంకోసం రషీద్ విడుదల



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఎన్నికల్లోప్రచారం చేసుకునేందుకుగాను తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌పై బారాముల్లా ఎంపి ఇంజినీర్ రహషీద్‌కు కోర్టు బెయిల్ మంజూరుచేసింది. అక్టోబరు రెండవ తేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదులకు నిధుల సాయం కేసులో అరెస్టు అయిన ఇంజినీర్ రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసి గెలు పొందిన సంగతి తెలిసిందే. బుధవారం తీహార్‌జైలునుంచి విడుదలయిన ఇంజినీర్ మాట్లాడుతూ తన ప్రజలకోసం తన పోరాటాన్ని ఆపివేయనని స్పష్టంచేసారు. రషీద్‌కుమారులు ఆయన మద్దతుదారులు తీహార్‌జైలునుంచి బయటకు రాగానే ఆయనకు సాదర స్వాగతం పలికారు. షేక్ అబ్దుల్ రషీద్ ప్రముఖంగా ఇంజనీర్ రషీద్‌అనే పిలుస్తారు. 2019లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై 2017లో కేసునమోదుచేసింది. ఉగ్రసంస్థలకు నిధులు చేరవేస్తున్నట్లు ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి.

అప్పటినుంచి జైలులోనే ఉన్న రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసారు. బుధవారం సాయంత్రం 4.15 గంటలకు ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లాను ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓడించారు. రషీద్ సంస్థ ఆవామి ఇత్తెహాద్‌పార్టీ కూడా ఇపుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తోంది. ఐదున్నరేళ్లుగా తాను జైలులోనే ఉన్నానని, తాను తన ప్రజలకోసం సేవచేసేందుకు కట్టుబడి ఉన్నానని, తాను ప్రజలను మరింత సమైక్యం చేసేందుకే విడుదలయ్యానని, వారిని విభజించేందుకుకాదని ఆయన మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కాశ్మీరీలు రాళ్లురువ్వే వాళ్లు కాదని నిరూపిస్తామన్నారు. అయితే మా రాజకీయ హక్కులపై రాజీ పడబోమని అన్నారు. రషీద్ విడుదలపై ఎన్సీ, పిడిపిలు విభిన్న ప్రకటనలు చేసాయి. రషీద్ విడుదలవడం వెనుక బిజెపి హస్తం ఉందని, ఆతడు బిజెపికి బీటీమ్ అని పిడిపి విమర్శించింది. ఓటుబ్యాంకు కోసమే రషీద్ విడుదలయ్యారని మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. అయితే రషీద్‌మాట్లాడుతూ వీరిద్దరే కాశ్మీర్‌ను నాశనంచేసారని అన్నారు. అదనపు సెషన్స్ జడ్జి చందర్‌జిత్‌సింగ్ రషీద్‌ను విడుదలచేసారు. రెండులక్షల రూపాయల వ్యక్తిగత పూచీకత్తుపై ఆయనకు రెండో తేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేసారు. కేసు విచారణగురించి మీడియాతో మాట్లాడకూడదని షరతులు విధించారు.

## 60స్థానాలకు అభ్యర్థులనుప్రకటించిన ఆమ్ ఆద్మీ

### వినేశ్‌పై కవితా దలాల్ పోటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీచేయడానికి అనువైన పరిస్థితులు లేవని భావిస్తున్న ఆమ్ ఆద్మీపార్టీ తన మూడో జాబితాను విడుదల చేసింది. 21 మంది అభ్యర్థులతో విడుదలచేసిన ఈజాబితాలో కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్‌పొగట్‌పైనా అదేస్థానంలో బిజెపి అభ్యర్థి యోగేశ్ బైరాగిపైనా పోటీచేసేందుకు కవితాదలాల్‌ను ఆప్ ఎంపిక చేసింది. ఆమె జులానా స్థానంలో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులపై పోటీకి దిగింది. రాజ్‌కౌర్ గిల్ ఆప్ అభ్యర్థిగా అంబాలా కంటోన్మెంట్ స్థానానికి పోటీచేస్తుంటే సునీల్ బిందాల్ కర్నాల్‌నుంచి పోటీలో ఉన్నారు. నిశాంత్ ఆనంద్‌ను గురుగ్రామ్‌నుంచి పోటీకి దించింది. ఆప్ మొదటి జాబితాలో 20 మంది అభ్యర్థులను పోటీకి దించింది. అప్పటికీ పొత్తులపై కొంతమేర ఉన్న ఆశలు కూడా గల్లంతు కావడంతో మొత్తం 61 మంది అభ్యర్థుల జాబితాని విడుదలచేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఈనెల 12మాత్రమే. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అక్టోబరు ఐదో తేదీ జరుగుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ ఉమ్మడిగా పోటీచేస్తే పంజాబ్‌లో మాత్రం వేరుగా పోటీచేసింది.

కాంగ్రెస్‌పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఒకస్థానం ఇస్తే ఆస్థానంలో కూడా గెలవలేకపోయింది. 2019లో కూడా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీచేసింది. 46 స్థానాల్లో పోటీచేసిన ఆమ్ ఆద్మీపార్టీ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. తాజా జాబితాల్లో గర్హి సంప్లా కిలోయ్ స్థానంనుంచి మాజీసిఎం భూపిందర్ సింగ్ హుడాపై ప్రవీణ్ గుస్సానీని పోటీలోకి దించింది.

# భారత్‌కు హిల్సాచేపల ఎగుమతులపై బంగ్లా నిషేధం



## పొరుగుదేశంపై పెరుగుతున్న వ్యతికరేక ధోరణి

**కోల్‌కత్తా, సెప్టెంబరు 11:** బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్‌వ్యతిరేక వైఖరిని మరింతగా పెంచుకుంటూ పోతోంది. ఇప్పటికే పలువురు ఉగ్రవాద నేతల్ని విడుదలచేయడంతో పాటు ఉగ్రవాద భావజాలం ఉన్న జమాతే ఇస్లామీ అనేపార్టీపై నిషేధం కూడా ఎత్తివేసింది. అక్కడ రాడికల్ ఇస్లామిస్టులు జమ్ముకాశ్మీర్‌ను విముక్తిచేస్తామని, ఈశాన్యభారతాన్ని మిగిలిన దేశంనుంచి కట్‌చేస్తామని భీరాలు పోతున్నారు. అలాగే బెంగాలీలు అత్యంత పవిత్రంగా భావించే దుర్గాపూజ సమయంలోనే భారత్‌కు బంగ్లాదేశ్ షాక్ ఇస్తోంది. ఆదేశంనుంచి పశ్చిమబెంగాల్‌కు ఎగుమతి అయ్యే పద్మ హిల్సా చేపలపై నిషేధం విధించింది. ప్రతి ఏటా దుర్గాపూజ సమయంలో హిల్సాచేపలతో విందుచేసుకోవడం బెంగాల్‌లో సాంప్రదాయంగా భావిస్తారు. బంగ్లాదేశీ ఐలిష్ అని ఇక్కడ పిలుస్తుంటారు. ఈ చేపలపై బ్యాన్ విధించడం ద్వారా బెంగాల్ వ్యాప్తంగా ఈ చేపల డిమాండ్‌పెరిగి ధరలు మరింతపెరిగే అవకాశాలు లేకపోలేదు. 2012నుంచి 2020 వరకూ హిల్సా చేపల ఎగుమతిపై సాధారణ నిషేధం కలిగి ఉన్నప్పటికీ షేక్ హసీనా ప్రభుత్వం మాత్రం భారత్‌కు మినహాయింపును ఇచ్చింది. బంగ్లాదేశ్ మత్స్యశాఖ, పశుసంపద మంత్రిత్వ శాఖ సలహాదారు ఫరీదా అక్తర్ మాట్లాడుతూ స్థానిక వినియోగదారులకు తగినంత సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం నిషేధం విధించిందని చెప్పారు.

మా ప్రజలు వాటిని కొనలేనపుడు మేం ఇలిష్‌ని ఎగుమతిచేయడానికి అనుమతించం. దుర్గాపూజ సమయంలో భారత్‌కు ఎలాంటి ఇలిష్ ఎగుమతులు జరగకుండా చూడాలని నేను వాణిజ్య మంత్రిత్వశాఖకు సూచించానని చెప్పారు. బంగ్లాదేశ్‌నుంచి ప్రపంచదేశాలకు 70శాతం పద్మా హిల్సాని ఎగుమతిచేస్తుంది. బంగ్లాదేశ్‌లో ఇది జాతీయ చేప 2012నుంచి తీస్తానది నీటిభాగస్వామ్య ఒప్పందంపై వివాదాల కారణంగా బంగ్లాదేశ్ ఐలిష్ ఎగుమతులపై నిషేధంప్రకటించింది. అయితే హసీనా ఎగుమతులను సులభతరం చేసింది. దుర్గాపూజ, సొయిలా బోయిసాఖ్ జమైసొష్టికి ముందు పద్మ హిల్సా బంగ్లానుంచి భారత్‌కు సరఫరా అవుతుంది.బంగ్లా దేశ్‌నుంచి సరఫరా నిలిచిపోవడంతో గతంలో 1నుంచి 1.3 కిలోల పరిమాణం ఉన్న చేపల ధర రూ.1800 నుంచి రెండువేలుగా ఉండేది. ఇపుడు 2200 నుంచి 2400కిపెరిగింది.

బెంగాలీ వంటకాల్లో హిల్సాకు ప్రత్యేకస్థానం ఉంది. బంగ్లానుంచి ప్రవహించే పద్మ, గంగా నదుల్లో లభించే ఈచేపలకు మంచి రుచి ఉంటుంది.

బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోసహా పలు సందర్భాల్లో ఆమె భారతీయ నాయకులకు హిల్సాను బహుమతిగా ఇచ్చారు. 1996లో గంగాజలాల భాగస్వామ్య ఒప్పందంపై సంతకంచేయడానికి ముందు అప్పటి బెంగాల్ సిఎం జ్యోతిబసుకు హసీనా హిల్సాను బహుమతిగా ఇవ్వడంతో ఈసాంప్రదాయం ప్రారంభం అయింది.

## సిఎం మమతతో చర్చలకు అంగీకరించిన వైద్యులు

### భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్



**కోల్‌కతా, సెప్టెంబరు 11:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీకర్ వైద్యకళాశాల, ఆసుపత్రికి చెందిన జూనియర్ వైద్యులు సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు జూనియర్ వైద్యులు చివరికి అంగీకారం తెలిపారు. అయితే ఈ భేటీకి కొన్ని కండిషన్లు పెట్టారు. ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రతినిధులు హాజరుకావాలని నిరసన చేపట్టిన వైద్యులు ప్రధాన షరతుగా పెట్టారు. ఈ చర్చలను బహిరంగ వేదికగా జరపాలని మరో కండిషన్‌గా పెట్టారు. మీడియా ప్రతినిధులు కూడా ఈ చర్చలకు హాజరుకావాలని వీటిని లైవ్‌లో ప్రసారం చేయాలని కోరారు.

నెల రోజులుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెర దించేలా చర్చల కోసం అపాయింట్‌మెంట్ కోరుతూ సిఎం మమతా బెనర్జీకి వైద్యులు లేఖ రాశారు. వైద్యులు తొలుత బుధవారం తెల్లవారుఝామున సిఎంకు మెయిల్ పంపగా తాజాగా తమ షరతు లను పేర్కొంటూ మరో మెయిల్ పంపించారు. వైద్య సంస్థల్లో సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేసిన వైద్యులు ముఖ్యమంత్రితో ఎప్పుడైనా. ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. మేం సిఎం మమతా బెనర్జీకి లేఖ రాశాం. మీటింగ్ ఇవాళ లేదా రేపు ఏసమయంలోనైనా ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఈ భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలి అని వైద్యులు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.



# ప్రజావాణికి 527దరఖాస్తులు

**హైదరాబాద్(బేగంపేట), సెప్టెంబరు 11,ప్రభాత వార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 527 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 80ధరఖాస్తులు,విద్యుత్ శాఖకు సంబంధించి 79ధరఖాస్తులు,మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 68దరఖాస్తులు,పంచాయితీ రాజ్ మరియూ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 63ధరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 63 దరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 237 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు పాల్గొని ప్రజావాణీకి వచ్చిన వారి నుంచి సమస్యలను తెలుసుకుని దరఖాస్తులను స్వీకరించారు.

# ఎంపి అనీల్‌కుమార్ నెల వేతనం విరాళం

**హైదరాబాద్,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు వరద బాధితులకు సహాయార్థం ఒక నెల వేతనాన్ని సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎంపి అనిల్‌కుమార్ యాదవ్ అందించారు. సెక్రటేరియట్ లోని ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయంకు వెళ్ళి ఓఎస్‌డి వేములు శ్రీనివాస్‌కు చెక్కును బుధవారం అందించారు. రాష్టంలో సర్వం కోల్పోయిన వరదబాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు,ఎంపిలు, ఎమ్మెల్సీలు విరాళాలు ప్రకటించిన రీతిలో వాణ్యిజ్వ్యాపార సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తెలంగాణలో గడిల ప్రభుత్వం పోయి ప్రజాప్రభుత్వం ఉందని ఆయన బాధితులకు ఊరటకలిగించే ప్రకటన చేశారు.

# సంక్షేమ హాస్టళ్లలో కనీసవసతులు కల్పించాలి:కృష్ణయ్య



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 11 ప్రభాత వార్త:** గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళలో సొంత భవనాలు లేక, కనీస వసతులు కరువైనాయని, ఫుడ్ ఫాయి జిన్‌తో 36 మంది విద్యార్థులు మృతి చెందారని, 800 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. 300 బిసి కళాశాలలకు సొంత భవనాలు లేవని, పాము కాటుకు విద్యార్థులు బలైవుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బిసి యువజన సంఘం రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. గత 4 సంవత్సరాలుగా పేరుకుపోయిన 4,500 కోట్లు ఫీజుల బకాయిలను వెంటనే చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలను 1500 నుంచి 3 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపకార వేతనాలు పెంపు న్యాయమైన డిమాండ్ అని దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ఈ సదస్సుకు బిసి యువజన సంఘం నూతన అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ అధ్యక్షత వహించగా, సమన్వయ కర్తగా జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ వ్యవహరించగా, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, నాయకులు గోరిగె మల్లేష యాదవ్, నీల వెంకటేష్, గుజ్జ సత్యం, పగిళ్ళ సతీష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ట్యాంక్‌బండ్‌పై జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

# వర్గీకరణపై 'సుప్రీం'తీర్పునకు వ్యతిరేకంగా ధర్నా

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 11 ప్రభాత వార్త:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, క్రీమిలేయర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాల, మాల ఉపకులాలకు చెందిన ఆనేక మంది బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఢిల్లీలోనూ, వివిధ రాష్ట్రాలలో వేలాది మంది చమార్‌లు, వివిధ పార్టీల నేతలు చేపట్టిన ధర్నాలకు సంఘీభావంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వ ర్యంలో ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమైనదని, రాజ్యాంగంలో ఆర్టికల్ 341ని పరిగణంలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఇది బిజెపి తీర్పు అని ఆరోపించారు. తక్షణమే ఈ తీర్పును రద్దు చేయాలని, అలాగే క్రీమిలేయర్‌ను కూడా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పెడచెవిన పెడితే వచ్చే ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, టిడిపి పార్టీలను బొందపెడతామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో పోరాట సమితి నాయకులు చెరుకు రాంచందర్, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాజు రమేష్, జంగా శ్రీనివాస్, ఆవుల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ సారధ్యంలో కాంగ్రెస్ సంస్థాగత అభివృద్ధి

## హనుమంతరావును కలిసిన టిపిసిసి అధ్యక్షుడు



**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** టిపిసిసి రాష్ట్ర నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ సారధ్యంలో కాంగ్రెస్ మరింత సంస్థాగతంగా బలోపేతం అవుతుందని పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. మాజి ఎంపి వి.హనుమంతరావును మర్యాదపూర్వకంగా టిపిసిసి నూతన అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బిసిల పక్షపాతి అని పార్టీలో బిసిలకు పెద్దపీట వేసిందని విహెచ్ అన్నారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన మహేశ్‌కుమార్ బాగ్‌అంబర్‌పేటలోని విహెచ్ ఇంటికి రాగా అక్కడ సందడి నెలకొంది. హనుమంతరావు నూతన అధ్యక్షుడిని శాలువతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి, శంభుల శ్రీకాంత్ లక్ష్మణ్‌యాదవ్, జ్ఞానేశ్వర్, నారాయణస్వామి, లక్‌పతియాదవ్, గరిగంటి రమేష్‌రాంబాబు, పులి జగన్, కృష్ణాగౌడ్ ప్రభాకర్‌షేక్ జమీర్, కోటం అనిల్, రావుల సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తు ఆరోగ్య అవసరాల కోసమే హెల్త్ ప్రొఫైల్

## రాష్ట్రంలోని ప్రతి గడపకూ వెళ్లి డిజిటల్ రూపంలో నమోదు చేయాలి

## పబ్లిక్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై సమీక్ష సమావేశంలో మంత్రి దామోదర

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని పబ్లిక్ హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 83.04 లక్షల కుటుంబాలలోని ప్రతీ గడపకూ తిరిగి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటల్ రూపంలో యాప్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. బుధవారం పబ్లిక్ హెల్త్ ప్రొఫైల్‌పై మంత్రి దామోదర అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్వి కర్ణన్, ఆరోగ్యశ్రీహెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాచ్చి, డీఎంఈ డా.వాణి, టివివిపి కమిషనర్ డా.అజయ్, రాష్ట్రంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రతినిధులు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో హెల్త్ ప్రొఫైల్ ఆఫ్ ఇండివిడ్యుయల్స్ ఇన్ ద ఫ్యామిలీ అనే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతీ గడపకు తిరిగి ఆ కుటుంబ సభ్యుల హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటల్ రూపంలో యాప్‌లో నమోదు చేయాలనీ, ఇందులో భాగంగా పర్సనల్ డిటెయిల్స్, హెల్త్ హిస్టరీ రికార్డులను ఇందులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఆశ ఏఎన్ఎంలు గ్రామీణ ప్రాంతంలోని ప్రతీ గడపకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులు ఇచ్చిన సూచనలు, సలహాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన సూచనలు, సలహాలను నోట్ చేసుకోవాలని మంత్రి దామోదర అధికారులను ఆదేశించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలకు గాజులు,చీరలు పంపుతా

## దమ్ముంటే రాజీనామా చేయాలి: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్11:** బిఆర్‌ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, కోర్టు తీర్పుపై పార్టీ మారిన ఎమ్మెల్యేలు స్పందించిన తీరును బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఖండించారు. అలాగే వారికి చీరలు,గాజులు పంపు తున్నాను అని బుధవారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సం దర్భంగా చీరలు, గాజులను మీడియా ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ మారిన నలుగురు ఎమ్మెల్యేలకు దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పూటకో పార్టీ మారు తున్నారని, అతన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు రిజక్ట్ చేశారని, త్వరలో దానం శాశ్వతంగా మాజీ ఎమ్మెల్యేగా నిలిచిపోతారని చెప్పుకొచ్చారు. కడియం శ్రీహరి కూడా చీటర్ అని, ఆయనకు ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదని జోస్యం చెప్పారు. హైకోర్టు తీర్పుతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాటలు మారుస్తు న్నారని,ఆయన నకిలీ గాంధీగా మారిపోయాడని, ఇంకా బిఆర్‌ఎస్ పార్టీలో ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరాడు. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు ప్రతినిధ్యం వహిస్తున్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు అనివార్యమని పేర్కొన్నారు. ఫిరాయింపులపై అసెంబ్లీ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు గట్టి వైఖరి తీసుకోలేదని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేకానంద విమర్శించారు. శ్రీధర్‌బాబు నిష్క్రియాపరత్వం వల్ల అసెంబ్లీ గౌరవం తగ్గడమే కాకుండా చట్టబద్ధత దెబ్బతింటుందని వాదించారు. పార్లమెంట్ పద్ధతులను ఉల్లంఘించి బిఆర్‌ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన అరెకపూడి గాంధీని పిఏసీ కమిటీ చైర్మన్‌గా ప్రతిపాదించడాన్ని వారు ప్రశ్నించారు.



# యాదాద్రి విద్యుత్ కేంద్రంలో సింక్రనైజేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో కీలకమైన సింక్రనైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కేంద్రంలోని 800 మెగావాట్ల రెండో యూనిట్‌కు బుధవారం సింక్రనేషన్ ప్రక్రియను అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా యూనిట్‌కు సంబంధించిన జనరేటర్‌ను విద్యుత్ సరఫరా చేసేందుకుగాను గ్రిడ్‌కు అనుసంధానం చేసి పరీక్షించారు. జనరేటర్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ గ్రిడ్ ఫ్రీక్వెన్సీ, వోల్టేజీ,ఫేజ్ యాంగిల్స్‌తో సరిచూసుకున్నారు. ప్రధానంగా ఎలక్ట్రికల్, మెకానికల్, కంట్రోల్ యూనిట్లు తదితర విభాగాలు విద్యుత్ ఉత్పత్తి చేసే విషయమై పరీక్షించారు. కాగా 5 యూనిట్లతో ఒక్కొక్కటి 800 మెగావాట్ల చొప్పున మొత్తం 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి 29,965 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. అయితే ఈ కేంద్రం నిర్మాణం పనుల్లో జాప్యం కాంఇంగా ప్రస్తుతం అంచనా వ్యయం 34,543 కోట్ల రూపాయలకు చేరింది. నిర్మాణ పనుల్లో భాగంగా 27,486 కోట్ల రూపాయల చొప్పున ఇంత వరకూ ఖర్చయింది.

# చీరలు, గాజుల వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు

## మహిళలను చులకన చేసిన పాడికౌశిక్‌రెడ్డికి'చెప్పు'తో సమాధానం: బండ్రు శోభరాణి

## ఆలోచనల్లో మార్పులు రావాలి చీరలు, గాజులేంది: వి.హనుమంతరావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి పార్టీఫిరాయింపు ఎమ్మెల్యలకు చీరలు గాజుల పంపుతామని అనడం దుమారం రేపుతున్నది. కాంగ్రెస్ మహిళా నేతల తోపాటు వి.హనుమంతరావు ఆలోచవిధానాలు మారాలని హితోక్తులు పలుకుతూ నిరసనలు వ్యక్తంచేశారు. చీరగాజుల ప్రకటనపై గాంధీ భవన్‌లో బుధవారం మాట్లాడిన కాంగ్రెస్ నేతల అబిప్రాయాలు ఇలా ఉన్నాయి. మహిళలను చులకనచేసి మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రుశోభారాణి తన కాలి "చెప్పు"ను చూపుతూ హెచ్చరించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ మహిళలు చాకలి ఐలమ్మ,ఆరుట్ల కమల పోరాట వారసుల మని అన్నారు.పాడికౌశిక్‌రెడ్డి చీరలు గాజులు పంపాలని అనుకుంటే మొదటి కెసిఆర్‌కు పంపాలని ఆమె సలహా ఇచ్చారు.పాడి కౌళిక్‌రెడ్డి మీద పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయనపై చర్యలు తీసుకోవాలని శోభ కోరారు. సుమోటోగా తీసుకొని విచారణకు పిలవాలని మహిళా కమీషన్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు. స్పీకర్ కౌశిక్‌ను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని చెప్పారు. పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ పురుషాధిక్యత ఆలోచన విధానం నుంచి మార్పురావాలని పాడికౌశిక్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు గాజులు చీరలు పంపించడం అనేది మహిళలను కించపరచడమే అన్నారు. టిడిపి,కాంగ్రెస్ ఎమ్మెల్యేలను మీరు తీసుకొన్న రోజు గవర్నర్‌ను కలిసేందుకు వెళ్ళితే నన్ను అరెస్టుచేశారు. నా సెక్యూరిటీ తొలగించారని ఆయన ఆరోపించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత మాట్లాడుతూ పాడికౌశిక్‌రెడ్డి పతివ్రత శిరోమణి లీడర్ అన్నట్లు మాట్లాడుతున్నారని మహిళలను అగౌరవపరిస్తే చెప్పుదెబ్బలు పాలు కాకతప్పదని ఆమె హెచ్చరించారు. పిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి ఒక బుదర్‌ఖాన్ అని ఎకసెక్కాలు చేశారు. మహిళలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.మరో అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి మావి వంటచేసే చేతులు అనుకుంటున్నావు పాడే కడుతాం అని హెచ్చరించారు.



# వక్ఫ్ భూబాధితుల సమస్యల పరిష్కారానికి కృషి: డికె అరుణ





వక్ఫ్ బోర్డు భూబాధిత రైతుల సమావేశంలో మాట్లాడుతున్న జెపిసి సభ్యురాలు, ఎంపి డీకే అరుణ

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వక్ఫ్ భూబాధితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జాయింట్ పార్లమెంట్ కమిటీ సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని నిర్వహించిన వక్ఫ్ భూబాధితులతో ముఖాముఖి సమావేశంలో డికె అరుణ పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి జెపిసి కమిటీకి తనకు వినతులు అందాయని,సమస్యపరిష్కారానికి జెపిసి కమిటి త్వరలోనే హైద్రాబాద్ రానున్నట్లు పేర్కొన్నారు.

**వక్ఫ్ భూముల పరిష్కారానికి వక్ఫ్ బిల్లు:** దేశంలోని ఆయా ప్రాంతాల్లో వక్ఫ్ భూముల వల్ల నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎన్డీయే ప్రభుత్వం గత పార్లమెంట్ సమా వేశంలో వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. సమస్యపై సుదీర్ఘంగా అధ్యాయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జెపిసి నియమించిందన్నారు. జెపిసి సమితి దేశంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి రైతుల నుంచి సమస్యలను తెలుసుకుంటుందని పేర్కొన్నారు. వక్ఫ్ భూ బాధితులలో అన్ని మతాల, కులాల వర్గాల వారు ఉన్నారని గుర్తు చేశారు. సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, న్యాయవాదులు వీరారెడ్డి, సాఎల్, సిపిఎం నాయకులు బి రామచందర్, రైతు హక్కుల సాధన సమితి కన్వీనర్ పి వెంకటేశ్వర్‌రెడ్డి, రైతులు పి చంద్రశేఖర్‌రెడ్డి, మొగుడంపల్లి మండల మాజీ జడ్పీటిసి సభ్యులు విజయ మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల వక్ఫ్ భూబాధిత రైతులు పాల్గొన్నారు.

# గురుగావ్‌జిల్లా కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడిగా చామల కిరణ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురుగావ్ జిల్లా పరిశీలకుడిగా భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం సందర్శించారు. గురుగావ్ జిల్లా బాద్షాపూర్ అసెంబ్లీ నియో జకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వర్ధన్ యాదవ్ నామి నేషన్ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. రాబోయే ఇరువై రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఇక్కడి ప్రజలకు సంక్షేమం అభి వృద్దిని రుచిచూపెడుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే రీతిలో కార్యాచరణ ఉండబోతుందని కిరణ్ కుమార్‌రెడ్డి వివరించారు. ప్రత్యర్థి విధా నాలను ధీటుగా ఎదుర్కొంటూ ప్రచార కార్యక్ర మాలు చేపట్టడానికి కార్యాచరణ తెలిపారు. వర్ధన్ యాదవ్‌కు పుష్పగుచ్చం అందించి కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు ఇస్తామన్న బోనస్ వట్టి బోగస్

## మాటల గారడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## హైదరాబాద్ ఇమేజ్‌ను పాడు చేసిన సిఎం: హరీష్‌రావు



బుధవారం నర్సాపూర్‌లో మీడియాతో మాట్లాడుతున్న హరీష్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 11. ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిన ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా పేరిట డ్రామా ఆడుతున్నాడని ఎమ్మెల్యే తన్నీర్ హారీష్‌రావు అన్నారు. బుదవారం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే సునీతారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హారీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందన్నారు. మాటల గారడీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు వరి ధాన్యానికి అదనంగా ఇస్తామన్న బోనస్ బోగస్ అయ్యిందని ఏద్దెవా చేశారు.కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన ఉపాధీ హామీ పథకం 80 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్ళించిందని మండిపడ్డారు. 9 నెలల రేవంత్‌రెడ్డి పాలనలో పించన్‌లు రెండు నెలలు బకాయి ఉందన్నారు. 4 వేల పింఛన్లు ఇస్తామని ఇంతవరకు అతీగతీ లేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్‌మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, బిఆర్‌ఎస్ నాయకులు సంతోష్‌రెడ్డి, సత్యంగౌడ్, వెంకట నర్సింగరావు, ఎర్రొళ్ళ శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షులు బోగ శేఖర్, మాజీ జడ్పిటీసి బాబ్య నాయక్, పంబళ్ళ బిక్షపతి,పంబళ్ళ రాంచందర్, బాల్‌రెడ్డి, రమణ గౌడ్,హరికృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, యాదాగౌడ్, జ్ఞానేశ్వర్‌గుప్త, షేక్‌హుస్సేన్, రింగుల ప్రసాద్,సూరారం నర్సింలు, జితేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## బర్త్‌డే పార్టీలో మందు, విందు, హుక్కా, గంజాయి..

# టిఎన్‌జిఓ కాలనీలో పార్టీపై పోలీసుల దాడి

## 40గ్రాముల గంజాయి స్వాధీనం, డ్రగ్ పాజిటీవ్ వచ్చిన ముగ్గురి అరెస్టు, 12 మంది యువకులు, ఆరుగురు యువతులపై కేసు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఐటి కారిడార్ నడిబొడ్డున పుట్టిన రోజు వేడుక పేరుతో పార్టీ ఏర్పాటు చేసిన కొంతమంది గంజాయి, హుక్కా, మద్యంతో వేడుక చేసుకుం టున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు దాడులు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఐటి కారిడార్ పరిధిలోని టిఎన్‌జీఓ కాలనీ ఫేజ్-1లో గల అలాయ్‌భలాయ్ చౌరస్తా వద్ద ఉన్న లక్ష్మి అనే మహిళ ఇంటిలో గత రెండు సంవత్సరాలుగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్న చరణ్, వినీల్, శివశంకర్‌లు అద్దెకు ఉంటున్నారు. వీరికి రాధా అనే స్నేహితుడు ఉండగా, అతని ద్వారా రైల్వేలో పనిచేసే ఆదిత్య అనే యువకుడు పరిచయం అయ్యాడు. ఆదిత్య పుట్టిన రోజు వేడుక మంగళవారం టిఎన్‌జీఓ కాలనీలో వీరు నివాసం ఉంటున్న ఇంట్లో ఏర్పాటు చేశారు. ఈ పార్టీలో మొత్తం 12మంది యువకులు, 6గురు యువతులు పాల్గొన్నారు. కాగా పార్టీలో గంజాయి, డ్రగ్స్ సేవిస్తున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఇంట్లో 40 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం కావడంతో పాటు హుక్కా పాట్స్, మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బర్త్‌డే పార్టీలో పాల్గొన్న మొత్తం 18మందికి డ్రగ్స్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా, అందులో ఆదిత్య, వీరపనేని వరుణ్, సాయిప్రవీణ్‌లకు డ్రగ్ పాజిటీవ్ రావడంతో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. మిగిలిన 15మందిపై న్యూసెన్స్ కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. కాగా వరుణ్ గంజాయిని దూల్‌పేట నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చినట్లు విచారణలో వెల్లడించాడు. మొత్తం 50 గ్రాముల గంజాయిని తీసుకురాగా, 10 గ్రాములు సేవించారు. మిగిలిన 40 గ్రాములను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. పట్టుబడిన వారిలో పలువురు జూనియర్ ఆర్టిస్టులు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు. ఈ మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, మద్యం బాటిళ్లు, డ్రగ్‌పాజిటీవ్‌తో అరెస్టయిన యువకులు

# హైడ్రా చూపించి సంక్షేమాన్ని మరిచారు?

## ఎన్నికల హామీలు వదిలేసి, సంక్షేమాన్ని ఆపేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేయాలి:ఎంపి రఘునందన్ రావు



బుధవారం కొత్తగూడెంలో జరిగిన బిజెపి సభ్యనమోదులో మాట్లాడుతున్న ఎంపీ రఘునందర్‌రావు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఎన్నో రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చకుండా హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తోందని, హైడ్రా అనే భూతం చూపి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేసిందని మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. పాత డిపో సెంటర్ నుంచి భారీ బైక్ ర్యాలీతో పాటు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వరకు ఎంపీని తోడ్కొని రాగా ఆయన అమర వీరుల స్థూపానికి నివాళుల ర్పించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాకే 1,18,000 ఓట్లు ఇచ్చిన జిల్లా ఓటర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. హూడ్రా అనేది మంచిదే అయినా ప్రకృతిని ప్రకృతి వనరులని కాపాడటం ప్రభుత్వ లక్ష్యం అని, ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూనే అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వంలో ఉన్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా... కొత్తగూడెం నుంచి కొవ్వూరు రైల్వేలైన్ ఏర్పాటు చేయడానికి వెంటనే సౌత్ సెంట్రల్ జీఎంతో మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. ప్రతీ సోమవారం ఈ కార్యక్రమాన్ని గురించి అప్‌డేట్ తీసుకొని మీ జిల్లా అధ్యక్షుడికి తెలిజేస్తానని వివరించారు. భద్రాద్రి జిల్లా అంటేనే చైతన్యం ఉన్న జిల్లా అని, తప్పకుండా కొత్తగూడెం నియోజకవర్గంలోని 27 వేల ఓట్లు ఇచ్చిన మీకు ప్రతీ బూత్‌కి 200 సభ్యత్వం చేసి అగ్ర భాగాన నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలో లేకపోయినా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటరు నమోదు జిల్లా ప్రభారి వర్ధన్‌రెడ్డి, సహ ప్రభారి రాజేష్, జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ తాటిపాము ఐలయ్య, ముసలయ్య, బైరి నిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు ఐలయ్య, ముసలయ్య, బైరి నిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు కోదమసింహం పాండు రంగాచార్యులు, ముసుకు శ్రీనివాసరెడ్డి, బానోత్ విజయలక్ష్మీ, కుంజా ధర్మ, పోడియం బాలరాజు, గొడుగు శ్రీధర్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మరో 4 వ్యవసాయ మార్కెట్లకు నూతన పాలకవర్గాలు

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతన పాలకవర్గాల నియామకం కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం మరో 4 వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతన కమిటీలను నియమించడం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు వీటికి సంబంధించి బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో కలిపి మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంత వరకూ 48 వ్యవసాయ మార్కెట్ యార్డులకు కమిటీల నియామకం జరిగినట్లయిందని చెప్పారు. బుధవారం నాడు రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఛైర్మన్‌గా అల్లూరి అశోక్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా విలాస్, అచ్చంపేట్ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా అంతటి రజిత, వైస్ ఛైర్మన్‌గా వెంకటయ్య, పరకాల మార్కెట్ యార్డుకు ఛైర్మన్‌గా చందుపట్ల రాజిరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా రవీందర్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఛైర్మన్‌గా ఇనాల చైతన్య, వైస్ ఛైర్మన్‌గా మదర్‌గౌడ్‌ను నియమించినట్లు వివరించారు.



బుధవారం ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, బాల్‌రాజ్‌గౌడ్, శ్యాం కురుమ, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

# కులగణనపై హైకోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలి

## రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని సిఎం ప్రకటించాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాదు, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** మూడు నెలల్లోగా తెలంగాణాలో రాష్ట్రంలో బిసిగణన చేపట్టి బిసి రిజర్వేషన్లు నిర్ధారించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, హైకోర్టు తీర్పుతోనైనా రాష్ట్ర ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని, సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ కాకుండా డెడికేషన్ కమిషన్ ద్వారా కులగణనను చేపట్టి జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ తాము హైకోర్టు పిటిషన్ వేశామని, బిసిల అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం వికాస్ కిషన్ రావు గావలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకుని ,అదేవి ధంగా ఇక్కడ కూడా రిజర్వేషన్లు నిర్ధారించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా హైకోర్టు తీర్పును కాల యాపన చేయకుండా రోడ్ మ్యాప్ వెలువరించాలని లేనిపక్షంలో ఈనెల 25న వేలది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు.

ఈకార్యక్రమంలో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, కన్వీనర్ బాలగోని బాలరాజుగౌడ్, కార్యనిర్వాహక అధ్య క్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కనకాల శ్యాంకురుమ, ఉప్పరి శేఖర్‌సగర, పానుగంటి విజయ్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ స్టేషన్‌లో కాపర్ దొంగల అరెస్ట్

## రూ.26లక్షల నగదు, 2 క్యాంపర్ వాహనాలు స్వాధీనం: వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్( వైటిపిఎస్)లో కాపర్ దొంగతనానికి పాల్పడుతున్న దొంగల ముఠాను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నల్లగొండ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ వెల్లడించిన వివరాలు ప్రకారం దామరచర్ల మండలం వీర్లపాలెం శివారులో నిర్మిస్తున్న యాదాద్రిథర్మల్ పవర్‌స్టేషన్ నిర్మాణ సంస్థ అయిన బిహెచ్ఇఎల్ కంపెనీకి చెందిన స్టోర్‌యార్డు నుండి గత కొంతకాలంగా కంపెనీ పరిసర గ్రామాలకు చెందిన కొంతమంది కాపర్ వస్తువులను దొంగిలించి తమ మహీంద్రా క్యాంపర్ వాహనంలో మిర్యాలగూడలోని పాత ఇనుప సామాను దూకాణంలో విక్రయిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ అదేశాలతో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ టూటౌన్ సిఐ పి.నాగార్జున, రూరల్ సిఐ కె.వీరబాబు, టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్య, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవిలు తమ సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెంలో పగడాల బాలరాజు పాత ఇనుము షాపు వద్ద మాటు వేసి నేరస్తులను పట్టుకున్నట్లు తెలిపారు. తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన పెండెం భాస్కర్‌రావు, చెన్నబోయిన నాగయ్య, వీర్లపాలెం శివారులోని సాత్‌తండాకు చెందిన గుగులోతు రఘు, గుగులోతు రాముడు, దుబ్బతండాకు చెందిన కొర్ర శివ, మిర్యాలగూడ పట్టణానికి చెందిన పాత ఇనుప సామాను దుకాణదారులు మేకల శ్రీను, బత్తుల జానకిరాములు, పగడాల బాలరాజులు సెక్యూరిటీ సిబ్బంది లేని సమయంలో అర్ధరాత్రి వైటిపిఎస్‌లోకి అక్రమంగా ప్రవేశించి స్టోర్‌యార్డ్ కాపర్ వస్తువుల్ని గత రెండేళ్లుగా దొంగిలించి తమ క్యాంపర్ వాహనాల ద్వారా మిర్యాలగూడకు తరలించి తమకు పరిచయం ఉన్న పాత ఇనుప సామాను దుకాణాలలో విక్రయించి సొమ్ము చేసుకునే వారన్నారు. వారి వద్ద నుండి రూ.26లక్షల నగదు, రెండు క్యాంపర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై మిర్యాలగూడ వన్, టూటౌన్ స్టేషన్‌లతో పాటు వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. చాకచాక్యంగా దొంగతనాలకు పాల్పడే సభ్యుల ముఠాను అరెస్ట్ చేసిన మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున, రూరల్ సిఐ వీరబాబు, సిసిఎస్ సిఐ జితేం దర్‌రెడ్డి, సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి, పుప్పాల గిరి, వహీద్‌షాపాలతో పాటు టూటౌన్, వాడపల్లి సిబ్బందిని అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి శరత్‌చంద్రపవార్

# బిసి సమస్యల జెండా ఎత్తితేనే బిఆర్‌ఎస్‌కు పూర్వ వైభవం

## మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** కులగణన ఉద్యమాన్ని బిఆర్‌ఎస్ భుజస్కంధాలపై వేసు కుంటేనే బిఆర్‌ఎస్‌కు తిరిగి పూర్వవైభవం వస్తుందని రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. బిఆర్ ఎస్ అధికారంలోకి రావాలంటే బిసి సమస్యల జెండా ఎత్తాలని తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ రాసి "కులగణన ,రిజర్వేషన్లు "శాస్త్రీయ అవగాహన అన్న పుస్తకావిష్కరణ కార్యక్రమానికి బిఆర్‌ఎస్ ఎంపి, వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ సలహాదారు కేశవరావులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మవ్యూహంలో చిక్కుకున్న బిసిలు అందులోంచి బయట పడేందుకు మార్గాలు అన్వేషించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. బిసిలకు రిజర్వేషన్లు అన్నది ఎవరో ఇచ్చే బిక్ష కాదని, అన్ని కులాలకు ప్రాతినిథ్యం కల్పించేందుకు కులగణన జరపాలన్నారు. ప్రభుత్వ సలహాదారు కేశవరావు మాట్లాడుతూ తమ వాటా తమకివ్వాలని ఎంతకాలమైతే బిసిలు అడగరో అప్పటివరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. బిసిలది కుల ఉద్యమం కాదని ప్రజాస్వామ్య ఉద్యమమని పేర్కొన్నారు. తాను బిఆర్‌ఎస్ జనరల్ సెక్రటరీగా ఉన్నప్పుడు మావాటా మాకు 50శాతం కావాలని అడిగామని...స్పందించకపోవడంతో ఆగ్రహించి రాజినామా చేసి బయటకు వచ్చానన్నారు. తన అరవైఏళ్ల రాజకీయ అనుభవంలో ఎక్కడైనా తిరగబడితేనే పనిజరిగిందని ..కానీ కోరుకుంటూ పోతే పనిజరగలేదన్నారు. ప్రభుత్వం కులగణన చేస్తే ఆతర్వాత మాటా మేం తీసుకుంటామని ప్రతి బిసి మందిలో ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, రౌతు కనకయ్య, దేవళ్ల సమ్మయ్య, ఆకుల రజిత్, దుర్గం రవీందర్ తదతరులు పాల్గొన్నారు.





# బుచ్చిబాబు టోర్నీలో హైదరాబాద్ ఘన విజయం

## ఏడేళ్ల తర్వాత తిరిగి ఈట్రోఫీని సాధించిన తెలంగాణ జట్టు

### ప్లేయర్లను అభినందించిన హెచ్‌ఎపి అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** అలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు ఏడేళ్ల తర్వాత తొలిసారిగా ట్రోఫీ సాధించింది. బుధవారం తమిళనాడులోని దిండిగల్‌లో ఛత్తీస్‌ఘడ్‌తో ముగిసిన ఫైనల్లో హైదరాబాద్ జట్టు 243 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్ జట్టు ఈట్రోఫీని సాధించడంపై హెచ్‌సిఏ అధ్యక్షులు జగన్మోహన్‌రావు, కార్యదర్శి దేవ్‌రాజ్ హర్షం వ్యక్తం చేశారు. టోర్నీ అసాంతం అద్భుతంగా ఆడి రాష్ట్రానికి ట్రోఫీ అందించినందుకు జట్టు మొత్తాన్ని అభినందించారు. ఫైనల్లో చెలరేగి, హైదరాబాద్ గెలుపులో కీలకపాత్ర పోషించిన సెంచరీ హీరో రోహిత్ రాయుడు (155 తొలి ఇన్నింగ్స్ ),హాఫ్ సెంచరీలతో అలరించిన అభిరత్‌రెడ్డి , కెప్టెన్ రాహుల్‌సింగ్, బౌలింగ్‌లో చెలరేగిన తనయ్ త్యాగరాజ్, ని, అనికేత్ రెడ్డిని ప్రత్యేకంగా ప్రశంసించారు. హైదరాబాద్ చేరుకున్నాక జట్టు సభ్యులను ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జగన్మోహన్‌రావు తెలిపారు.

# కొత్త కార్యవర్గానికి సన్నాహాలు చేయనున్న 'మహేష్'

## 15 మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించనున్న కొత్త అధ్యక్షుడు

**హైదరాబాద్,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మమహేష్ కుమార్ ఎంపిక కావడంతో కొత్తక్యావర్గం కూర్పుకోసం దృషిని సారించారు. ఈనెల 15న మధ్యాహ్నం రెండుగంటలకు గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్ పదివీ బాధ్యతలు స్వీకరించాక పాత కార్యవర్గం పూర్తిగా రద్దైపోతుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కొత్త పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌లు సోమవారం ఢిల్లీ వెళ్ళి కొత్త కార్యవర్గం ఏర్పాటుపై అధిష్ఠానంతో చర్చించే అవకాశం ఉంది. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమ్కార, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను కూడా కార్యవర్గం కూర్పులో భాగస్వాములు చేసే అవకాశం ఉంది. .సెప్టెంబర్ 16న ఢిల్లీలో క్యావర్గంకు తుది రూపం వెలువడే అవకాశం ఉంది.

# వరద ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటన,విపత్తు నష్టంపై ఆరా

## మొదట సచివాలయంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన కేంద్ర బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,' సెప్టెంబర్11:** రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. మొదట సచివాలయంలో వరద వల్ల జరిగిన నష్టాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. అనంతరం జిల్లాలకు కేంద్ర బృందం రెండు టీంలుగా విడిపోయి క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లింది. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున విపత్తు నిర్వహణ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఆరు గురు సభ్యులు రెండు బృందాలుగా విడిపోయి, ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం గ్రామీణం,తిరుమలాయపాలెం మండ లాల్లో తొలిరోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి బాధితులు, రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు.

# పోరుబాటలో ఆర్టీసీ కార్మికులు: 27న నల్ల బ్యాడ్జీలతో నిరసన

**అక్టోబర్ 1న ఇందిరాపార్కు వద్ద సామూహిక దీక్ష**

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** పెండింగ్ సమస్యల పరిష్కారం...కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై టి ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క హామీని సైతం నెరవేర్చలేదని మండిపడ్డారు. కార్మికుల సమస్యల పరిష్కారంపై రేవంత్ సర్కార్ తీరును ఎండగడుతూ గత నెల 27న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులంతా నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపగా, ఈనెల 10న డిమాండ్స్‌గా పాటించి నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.

కాగా అప్పటికీ ప్రభుత్వం దిగిరాని పక్షంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద సామూహిక దీక్ష నిర్వహిస్తామని ఆర్టీసీ జెఎసి నేతలు పేర్కొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతానికి పార్టీలు సహకరించాలి: సిఇఒ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల మద్దతును చీఫ్ ఎలక్టోరల్ అధికారి(సీఈవో) సుదర్శన్‌రెడ్డి కోరారు. బుధవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో ఆయన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన ఎన్నికల ప్రధాన అధికారి రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ల నమోదు కార్యక్రమ పురోగతిపై చర్చించారు. సమావేశానికి కాంగ్రెస్,బిజెపి,బిఆర్‌ఎస్,ఎంఐఎం,టిడిపి,సిపిఐ,సిపిఎం,ఆమ్ అద్మీ పార్టీ తదితర పార్టీలకు చెందిన 11 మంది ప్రతినిధులు పాల్గొన్నారు

# కుక్కకాట్లకు చిన్నారులు బలవుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** కుక్కకాటుకు రాష్ట్రంలో చిన్నారులు బలవడం దురదృష్టకరమని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు విచారం వ్యక్తం చేశారు. కుక్కలు పీక్కు తినడం, కుక్క కాటుకు మరణాలు అనే వార్తలు రాష్ట్రంలో సర్వసాధారణంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కుక్క కాట్లు పెరిగిపోతున్నాయని ముందు నుంచీ హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఎక్స్ వేదికగా ఆరోపించారు.


# కోచింగ్ సెంటర్స్‌ను కంట్రోల్‌లో పెడతాం: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లు,నీట్,ఎంసెట్ లాంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చే సంస్థలపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను రాష్ట్రంలో అమలు చేస్తామని ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. కోచింగ్ సెంటర్లపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో అభ్యర్థుల భద్రత,ఫీజుల భారంపై ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయామని తెలిపారు.

# 1284 ల్యాబ్ టెక్నిషియన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

## నవంబర్10న పరీక్ష,ఈనెల 21 నుంచి దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11: ఆరోగ్యశాఖలోని పబ్లిక్ హెల్త్,తెలంగాణ వైద్య విధాన పరిషత్,ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో 1284 ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులను తెలంగాణ సర్కార్ భర్తీ చేయనుంది. ఈ మేరకు బుధవారం బోర్డు కార్యదర్శి గోపికాంత్‌రెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. అర్హులైనఅభ్యర్థులు ఈనెల 21నుంచి అక్టోబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.



నాటిక పోటీల ప్రదర్శనను ప్రారంభిస్తున్న మామిడిహరికృష్ణ, సారిపల్లికొండలరావు, కృష్ణకుమారి, లంక తదితర అతిథులు

# అక్కినేని శతజయంతికి 7నాటికలతో ఘన నాటక నీరాజనం

## తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, డా. అక్కినేని నాగేశ్వరరరావు నాటక కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో డా. అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా రవీంద్రభారతి ప్రదానం మందిరంలో బుధవారం నుండి శుక్రవారం వరకు 3రోజులు, 7నాటికలతో నాటక నీరాజనం కావించడం హర్షదాయకమని భాషా సాంస్కృతి కశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు.

ఈ 30వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు-2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షుడు సారిపల్లి కొండలరావు, ప్రముఖ రచయిత్రి డా. కె.ఇ.కృష్ణకుమారి, లంక తదితరులతో కలిసి ముందుగా అక్కినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి, జ్యోతిప్రకాసనంచేసి నాటిక పోటీలను లాంఛనంగా ప్రారంభించి నాటిక ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. నాటక కళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు అధ్యక్ష ప్రారంభోపన్యాసంలో అక్కినేని నాగేశ్వరరావు పరమాభిమానినైన తాను కళా నాటకరంగాన్ని పోషించే దిశగా డా. అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్‌ను ఏర్పాటుచేసి గత 30 సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు, 2024 సంవత్సరానికిగాను 3రోజులపాటు (11, 12 రవీంద్రభారతి, 13న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం) ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు; ఇందులో మలిసంధ్య; హక్కు; సాహితీసూక్తం; ఉన్నది ఒకటే జీవితం; విముక్తి; అలీతో సరదాగా; కౌశల్యా సుప్రజా రామా నాటికల ప్రదర్శన ఉంటుందని, 13న చివరిరోజు సభాకార్యక్రమం లో ప్రముఖ సినీకథానాయకుడు డా. సుమన్ తల్వార్‌కు డా. అక్కినేని నాగేశ్వరరావు అభినయ పురస్కార ప్రదానంతోపాటు 3రోజుల నాటిక పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమాలుంటాయని సారిపల్లి వివరించారు.

# కబ్జాదారులు జైలుకే

>> ల ఆక్రమణ వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావని సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఉదహరించారు. వర్షాలు పడుతున్న సమయంలో ఆయా ప్రా ంతాలు ముంపుకు గురవుతున్నాయంటే అందుకు ఈ ఆక్రమణలే కారణమని ఆయన అన్నారు. వీటిని ఇదివరకే తొలగించాల్సి వుందని, అయితే ఇప్పటికైనా తొలగించ కుంటే భవిష్యత్తులో మరింత ముప్పు వుంటుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ ముప్పును తమ సర్కారు ముందు చూపుతో తెలుసుకుని చెరువులు, నాలాలలోని ఆక్రమణలను తొలగించాలని నిర్ణయించిందని, ఇందుకోసమే హైడ్రాను ఏర్పాటు చేశామని, దీనికి చట్టబద్ధత కల్పించామని ఆయన స్పష్టం చేశారు. హైడ్రాను పటిష్టం చే సేందుకు తగినంత మంది పోలీసు సిబ్బందిని కేటాయించామని, త్వరలో మరింత బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. హైడ్రా ఇప్పటి వరకు కూల్చివేసిన భవనా లన్నీ అక్రమమేనని సిఎం తెలిపారు. ఇవన్నీ చెరువులు, నాలాలను ఆక్రమించి నిర్మించుకున్నవేనని ఆయన వెల్లడించారు. హైడ్రా కూల్చివేతలపై కొందరు చేస్తున్న వ్యా ఖ్యలను సిఎం ఖండించారు. ఇవన్నీ అవగాహన రాహిత్యంతో, రాజకీయ కోణంలో చేస్తున్నవని రేవంత్ రెడ్డి తెలిపారు. జంట నగరాలు, శివార్లలో చెరువుల పరిరక్షకు తమ సర్కారు కట్టుబడి వుందని, ఇదే సమయంలో నాలాలకు పూర్వ వైభవం తెస్తామని, ఈ విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గబోమని ఆయన అన్నారు. ఫాం హౌజ్‌ల నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, ఎవరైనా ఎంతటి పెద్ద ఫాం హౌజ్ అయినా నిర్మించుకోవచ్చని, అయితే ఇందులోని మురుగునీరు జలాశయాలలో రా కూడదని, వీటివల్ల చెరువులతో పాటు జలాశయాలు కలుషితమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, గండీపేట్ ఎఫ్‌టిఎల్, బ ఫర్ జోన్ల వున్న అనేక ఫాం హౌజ్‌లు ఇలా నిర్మించినవేనని ఆయన వెల్లడించారు. చెరువులను కబ్జా చేసిన వాళ్లను జైళ్లకు పంపించి తీరుతామని ఆయన హెచ్చరించా రు. చెరువులు, నాలాల ఆక్రమణలు చేయాలనే ఆలోచన వచ్చిన వారికి వెన్నులో వణుకు పుట్టాలని, మోకాల్లో చలి జ్వరం రావాలని సిఎం ఘాటుగా వ్యాఖ్యానించా రు. ఆ దిశగా ప్రక్షాళన జరుగుతుందని ఆయన అన్నారు. మూసీ సందరీకరణ విషయంలోనూ వెనుకడుగు వుండబోదని రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ పరివా హక ప్రాంతంల వున్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని, ఇక్కడ వున్న 12 వేల మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఇక్కడ వారంతా ఆత్మ గౌరవంతో జీవించేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. శిక్షణ పొందిన ఎస్ఐలు 547 కాగా, అందులో మహిళలు 145 మంది ఉన్నారు.

**తెలంగాణ సాధించుకున్నా నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు...తమ సర్కారు హయాంలో కొలువుల జాతర**

**డ్రగ్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపాలి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై తొమ్మిదేళ్లు దాటినా నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. యువత ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు నిరుద్యోగులకు పెద్దగా ఒరిగింది ఏమీ లేదని, అయితే తమ సర్కారు ఏర్పడిన మూడు నెలల వ్యవధిలోనే 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ఆయన తెలిపారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా మారిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని, గ్రూప్ 2 పరీక్ష వాయి దా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో యువత రెట్టించిన ఉత్సా హంతో పరీక్షలకు సిద్ధమవుతున్నా రని ఆయన తెలిపారు. నిరుద్యోగుల ఆకాంక్షలను తమ సర్కారు ఎల్లవేళలా నెరవేరుస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల పేరు వినపడకుండా చేయా లని ఈ సందర్భంగా సిఎం యువ పోలీసు అధికారులను కోరారు. పోలీసు శాఖ ఈ దిశగా మరింత కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. డ్రగ్స్‌కు బానిసలు గా మారిన కొందరు నేరాలకు పాల్పడుతున్నారని, వీటిని నివారించాలని ఆయన అన్నారు. భవిష్యత్ సమాజం బాగుండాలంటే డ్రగ్స్ అనేది లేకుండా చేయాలని ఆ యన తెలిపారు. ఇదివరకే ప్రకటించినట్లుగా గ్రే హౌండ్స్ ప్రాంగణంలో 50 ఎకరాలలో పోలీసుల పిల్లల కోసం గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని,

దీంతో పా టు వరంగల్‌లో ఇటువంటిదే మరో పాఠశాలను నిర్మిస్తామని సిఎం హామీ ఇచ్చారు. రాబోయే రెండేళ్లలో ఇవి పూర్తవుతాయని ఆయన తెలిపారు. పోలీసు శాఖ గురిం చి సిఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ కాస్మెటిక్ పోలీసింగ్ కాకుండా కాంక్రీట్ పోలీసింగ్ అవసరం వుందని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ సామాన్యులకేనని, నేరగాళ్లకు ఎ ంతమాత్రం కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేస్తున్న కృషిని సిఎం కొనియాడారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పెట్టు బడులు భారీగా వస్తున్నాయని ఆయన తెలిపారు. కేవలం 28 రోజుల్లో 22 లక్షల 22 వేల 685 మంది రైతుల ఖాతాల్లో 18 వేల కోట్ల రూపాయలు జమాచేసి వా రిని రుణ విముక్తులను చేశామని సిఎం తెలిపారు.

## అకాడమిలో క్రీడా భవనం ప్రారంభం...

కాగా అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో అకాడమిలో నూతనంగా నిర్మించిన క్రీడా భవనాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిజిపి జితే ందర్, నిఘా విభాగం డిజి శివధర్ రెడ్డి, అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్ తదితరులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు క్రీడల్లో తర్ఫీదును పొందేందుకు ఈ భవనం దోహదం చేస్తుందని ఈ సందర్భంగా డిజిపి జితేందర్ సిఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా కూడా పాల్గొన్నారు.

# ఎఆర్ఎమ్' ప్రి రిలీజ్ ఈవెంట్

స్టార్ హీరో టోవినోథామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా పాంటసీ ప్రాజెక్ట్ 'ఎఆర్ఎమ్'తో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధంగా వున్నారు. టోవినో



థామస్ 50 మైల్ స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభిలక్ష్మి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. డెబ్యుటెంట్ జితిన్‌లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్ ఫ్రేమ్స్, యుజిఎమ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషన్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీమూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఎఆర్ఎమ్ సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా 'ఎఆర్ఎమ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రి రిలీజ్ ఈవెంట్‌లో హీరో టోవినో థామస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం మైత్రీ మూవీ మేకర్స్ అంటే ఒక బ్రాండ్. వారు మా సినిమాని రిలీజ్ చేయడం హానర్‌గా భావిస్తున్నాం. దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు మూడు క్యారెక్టర్స్ ప్లే చేయమని అడిగినప్పుడు.. మూడు క్యారెక్టర్స్ చేయగలనా? అనిఆలోచించాను. మరో ఇద్దరు యాక్టర్స్‌ని తీసుకోవచ్చు కదా అని అడిగారు. మూడు పాత్రలని నేను ఎందుకు చేయాలో వారు చెప్పిన తర్వాత కన్విన్స్ అయ్యాను. అక్కడి నుంచి ఈ సినిమా ఒక డ్రీంలా జరిగింది. మరో మూడు రోజుల్లో ఆ డ్రీం నిజం కాబోతుందని ఈ సినిమా నమ్మకంగా వున్నామని అన్నారు. హీరోయిన్ కృతిశెట్టి మాట్లాడుతూ, ఇప్పటి వరకు ముంబై, చెన్నై, కర్ణాటక కేరళలో ప్రమోట్ చేశాం. ఇప్పుడు హైదరాబాద్‌లో ప్రమోట్ చేయడం మళ్లీ ఇంటికి వచ్చినట్లుగా వుంది. ఇది మంచి సినిమా. ఒక మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ సపోర్ట్ చేస్తారని నమ్మకం ఉంది. చాలా అద్భుతమైన కథ ఇదిజితిన్ ఈ సినిమా కోసం ఎనిమిదేళ్లు కష్టపడ్డారు. సినిమాని అద్భుతంగా తీశారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. మలయాళంలో ఈ సినిమా నా డెబ్యు. అందరి సపోర్టుతో ఈ జర్నీ అద్భుతంగా జరిగింది. ఈ సినిమా త్రీడీలో వస్తుంది. తప్పకుండా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, ఇందులో జోది అనే క్యారెక్టర్ చేశాను. నా పాత్రని చాలా బ్యూటీఫుల్‌గా డ్రాయింగ్ వేసి డైరెక్టర్ నేరేట్ చేసినప్పుడు చాలా నచ్చింది. ఈ సినిమా తనకి చాలా పెద్ద విజయాన్ని ఇవ్వబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్‌కి ఈ సినిమా బ్లాక్ బస్టర్ కాబోతోంది. ఈ సినిమా నిర్మాతలకు ధన్యవాదాలు నిర్మాతల వలెనే ఇలాంటి సినిమాలు సాధ్యమౌతాయి. కృతితో పాటు ఈ సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్‌యూ. డిస్ట్రిబ్యూటర్ శశిధర్ మాట్లాడుతూ, ఎఆర్ఎమ్ సినిమా అవకాశం ఇచ్చిన నిర్మాత లిస్టిన్ స్టీఫెన్‌కి ధన్యవాదాలు. ఈ సినిమా రిలీజ్ చేయడం హానర్‌గా భావిస్తున్నాం. స్క్రీన్‌ప్లే విజువల్‌గా ఈసినిమా చాలా గ్రాండ్‌గా వుంటుంది. ఈ సినిమా చాలా పెద్ద బిగ్‌బ్లాస్టర్ అవుతుందనే నమ్మకం వుంది అని అన్నారు.

# 'విశ్వం' నుంచి మొరాకో మగువా సాంగ్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసేటెడ్ మూవీ 'విశ్వం'. రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనెపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనెపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మేకర్స్ ఎలక్ట్రిఫైయింగ్, గ్రూవీ నంబర్ మొరాకో మగువతో మ్యూజిక్ జర్నీ స్టార్ట్ చేశారు. చేతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ డైనమిక్ సాంగ్‌కు పృధ్వీ చంద్ర, సాహితీ చాగంటి ఎనర్జిట్ వోకల్స్ అందించారు. లైవ్లీ టెంపో, షిఫ్టింగ్ రిథమ్స్‌తో సాంగ్ అదిరిపోయింది. రాకేందుమౌళి లిరిక్స్ తెలుగు, ఇంగ్లీష్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసింది. గోపీచంద్, కావ్యథాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ, ఎలిగెన్స్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేశారు. ఎక్సోటిక్ లొకేషన్స్‌లో చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మొరాకో మగువా సాంగ్ మ్యూజిక్ ప్రమోషన్‌లుకు చార్ట్ బస్టర్ స్టార్ట్ ఇచ్చింది. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీనువైట్ల పలు బ్లాక్‌బస్టర్‌తో అనుబంధం ఉన్న మోహన్ స్కీన్‌ప్లే రాశారు. ఎడిటర్ అమర్‌రెడ్డి కుడుమల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్‌మన్నె. టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో ఈ సినిమాపై భారీ బజ్ ఉంది. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: 'మాచోస్టార్' గోపీచంద్, కావ్యథాపర్, వెన్నెలకిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: శ్రీను వైట్ల సమర్పణ: దోనెపూడి చక్రపాణి, నిర్మాతలు: టిజి. విశ్వప్రసాద్ అండ్ వేణు దోనెపూడి క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతిప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ సహనిర్మాత: వివేక్ కూచిబొట్ల, డీవోపీ: కెవి గుహన్, సంగీతం: చేతన్ భరద్వాజ్, రైటర్స్: గోపీ మోహన్, భాను - నందు, ప్రవీణ్‌వర్మ, ఎడిటర్: అమర్‌రెడ్డి కుడుమల, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె, ఫైట్‌మాస్టర్: రవివర్మ, దినేష్‌సుబ్బరాయన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కొల్లి సుజిత్‌కుమార్, ఆదిత్య చెంబోలు, కో- డైరెక్టర్: కొంగరపి రాంబాబు, లోకనాథ్, డైరెక్షన్ టీం: శ్రీహర్ష, రంజిత్, వీర ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: పూజ్యం శ్రీరామచంద్రమూర్తి, ప్రొడక్షన్ మేనేజర్స్: టివినయ్, డి బాలకృష్ణ, పీఆర్వో: వంశీశేఖర్, డిజైనర్స్: అనంత్‌కంచర్ల (పద్మశ్రీ యాడ్స్).



# 6 లక్షల విరాళం ప్రకటించిన శింబు




ఆపదలో వున్న వారికి ఆపన్న హస్తం అందించడానికి భాషా పరిమితులు, ప్రాంతీయ బేధాలు వుండవు. కష్టాల్లో వున్న వారిని ఆదుకోవాలనే మంచి హృదయం వుంటే చాలు. ఇప్పుడు అలాంటి కోవలోకి వస్తాడు తమిళ కథానాయకుడు శింబు గతంలో కూడా పలుసార్లు తన మంచితనాన్ని సహృదయతను చాటుకున్న ఈ తమిళ కథానాయకుడు మరోసారి తన ఉదారతను చాటాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదముంపులో చిక్కుక్కుని సహాయం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితుల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అహర్నిశలు శ్రమిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఇక వారి వరదవల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో శింబు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి తన వంతు సహాయంగా ఆరులక్షల విరాళం ప్రకటించారు. వరదల వల్ల తీవ్రంగా నష్టంపోవడం తనకు ఎంతో బాధను కలిగిస్తుందని అందరూ త్వరితగతిన ఈ విపుత్తునుండి బయట పడాలని ఆ దేవుడ్ని కోరుకుంటు న్నానని తెలిపారు శింబు.

# దేవర' థియేట్రికల్ ట్రైలర్




మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. అభిమానులు సహా అందరూ ఎంతో ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ. కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ సైఫ్ అలాఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి విడుదలైన మూడు సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీరెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ 'దేవర' మూవీని థియేట్రికల్ ట్రైలర్‌ను ముంబైలో ఘనంగా నిర్వహించారు. నిర్మాత కరణ్ జోహార్, అనిల్ తడాని సహ పలువురు ప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. 2 నిమిషాల 35 సెకన్లున్న ఈ ట్రైలర్ మాస్ ఎలిమెంట్స్ ప్యాక్డ్‌గా ఉంది. ఎన్టీఆర్ అభిమానులకు, యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో నిండి ఉంది. ఈ మూవీకోసం దర్శకుడు కొరటాల శివ క్రియేట్ చేసిన ప్రత్యేక ప్రపంచం, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయి. ట్రైలర్‌ను గమనిస్తే ప్రకాష్ రాజ్ గంభీరమైన వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమైంది. తీర ప్రాంతంలో ఎలాంటి భయాలు లేని ప్రజలు నివసిస్తుంటారు. అక్కడ ఉండే భైరా (సైఫ్ అలీఖాన్) ఓ క్రూరమైన గ్యాంగ్‌తో అకృత్యాలకు పాల్పడుతుంటాడు. ఆ ముఠా అక్కడకొచ్చే ఓడలను దోచుకోవటమే కాకుండా, కోస్ట్ గార్డులను కూడా చంపేస్తూ రక్తపాతాన్ని సృష్టిస్తుంటారు. ఇలాంటి కొంత మంది కరుడుగట్టిన గ్రామస్థులకు భయాన్ని పరిచయం చేస్తాడు 'దేవర' (ఎన్టీఆర్). ఆ గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించే పవర్‌ఫుల్‌పాత్రలో ఎన్టీఆర్ పాత్ర మనకు పరిచయం అవుతుంది. ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజెన్స్, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, ఆశ్చర్యపరిచే ఎలివేషన్ సన్నివేశాలతో ఉన్న ఈ ట్రైలర్ అందరిలో సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతోంది. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. భయానికి అర్థం చెప్పే ప్రతి రూపమైన పాత్ర ఒకటైతే.. భయపడుతూ ఉండే మరో పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నారు. భైరా అనే భయంకరమైన పాత్రలో సైఫ్ అలీఖాన్ కనిపించారు. ఎన్టీఆర్, సైఫ్ మధ్య ఉన్న సన్నివేశాలను చూస్తుంటే సినిమా నెక్ట్‌లెవెల్ అనేంతగా అంచనాలు పెరిగిపోతున్నాయి.

# 'శార్వా 37' నుంచి సంయుక్త పరిచయం



చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్‌కు జోడీగా సాక్షి వైద్య, సంయుక్త హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సంయుక్త పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, పోస్టర్ ద్వారా ఆమె పాత్రను దియాగా పరిచయం చేశారు మేకర్స్. సంయుక్త సంప్రదాయ శాస్త్రీయ నృత్యం చేస్తూ కనిపించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా, జ్ఞానశేఖర్ విఎస్ సినిమాటోగ్రాఫర్. భాను బోగవరపు కథ అందించగా, నందు సావిరిగాన డైలాగ్స్ రాశారు. బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్. అజయ్ సుంకర సహ నిర్మాత, కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తారాగణం: శర్వానంద్, సంయుక్త, సాక్షి వైద్య. సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు, నిర్మాతలు: అనిల్‌సుంకర, రామబ్రహ్మం సుంకర, రామబ్రహ్మం సుంకర, బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, కథ: భానుబోగవరపు, డైలాగ్స్: నందు సవిరగాన, సహనిర్మాత: అజయ్ సుంకర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికిపాటి, పీఆర్వో: వంశీ-శేఖర్, డిజిటల్: విశ్వ సీఎం తదితరులు.




# సెప్టెంబర్ 13న 'ఉత్సవం'

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలకపాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్‌తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈనేపథ్యంలో హీరో దిలీప్ ప్రకాష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఉత్సవం ఎలా బిగైన్ అయ్యింది? మీ జర్నీ గురించి చెప్పండి?**



హీరో దిలీప్‌ప్రకాష్

స్కూల్ డేస్ నుంచే సినిమాల పట్ల ఆసక్తి వుండేది. చిన్నప్పుడు స్కూల్‌లో నాటకాలు రాయడం, ప్రదర్శించడం జరిగేది. ఎంబీఏ పూర్తి చేశాను. మధ్యలో ఓ సినిమాలో చిన్న రోల్ ఆఫర్ వచ్చింది తర్వాత క్రేజీ బాయ్ అనే కన్నడ సినిమా చేశాను. ఆ సినిమా సక్సెస్ లోనే డైరెక్టర్ అర్జున్ సాయిని కలిశాను. ఆరేళ్ల జర్నీలో ఆయన ఉత్సవం కథ చెప్పారు. ఇది చాలా రెస్పెక్టబుల్ సబ్జెక్ట్ చాలా గర్వంగా చెప్పుకునే సినిమా.

**'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?**

-చాలా అద్భుతమైన కథ. ఇందులో కథనే హీరో. ప్రకాష్‌రాజ్. నాజర్, రాజేంద్ర ప్రసాద్ బ్రహ్మానందం ఇలా చాలా మంది అద్భుతమైన యాక్టర్ వున్నారు. ఇది వండఫుల్ జర్నీ. వారిందరి నుంచి చాలా నేర్చుకున్నాను.

**రెజీనాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** రెజీనా స్వీట్ కో యాక్టర్. చాలా హెల్ప్ చేశారు. తన నుంచి చాలా నేర్చుకున్నాను. చాలా కంఫర్ట్‌గా యాక్ట్ చేశాను.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?** రంగస్థల కళాకారుల మీద తీసిన సినిమా ఇది.సురభి నాటక సమాజం స్ఫూర్తి వుంది. సినిమా వచ్చిందే నాటకాల నుంచి మన రూట్స్‌ని గుర్తు చేసేలా వుంటుంది. ఇందులో మంచి ఫ్యామిలీ డ్రామా, రోమాన్స్ కూడా వుంటుంది. అనూప్ రూబెన్స్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. ఆడియన్స్‌ని అలరించే అన్ని ఎలిమెంట్స్ ప్యాకెజ్ లా వుంటుంది. చాలా గొప్ప నటులు ఇందులో వున్నారు. సినిమా చూసిన కొందరు 'ఫీల్ గుడ్ సినిమా, లైట్ హార్ట్ సినిమా' అని ప్రశంసించారు.

**ప్రకాష్‌రాజ్‌లాంటి సీనియర్ యాక్టర్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ప్రకాష్‌రాజ్ లాంటి వెర్సటైల్ యాక్టర్‌తో స్కీన్ షేర్ చేసుకోవడం వెరీ ఛాలెంజ్. ఈ ప్రాసెస్‌ని చాలా ఎంజాయ్ చేశాను. ప్రకాష్‌రాజు నా నటన చూసి 'గుడ్ జాబ్' అని చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ తెలుగులో రిలీజ్ చేయడం ఎలా అనిపిస్తుంది?**

- మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ శశి ఈ సినిమా చూశారు. ఆయనకి కంటెంట్ చాలా నచ్చింది. అలా హోంబలే వారు కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. నార్త్‌లో సినీ పోలీస్ రిలీజ్ చేస్తున్నారు. ఇలాంటి ప్రముఖ సంస్థలో సినిమా విడుదల చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. **ఈ సినిమాలో సందేశం వుంటుందా?**

ఇందులో హీరోది నాటకాలకి మళ్లీ తీసుకొచ్చే క్యారెక్టర్. అయితే ఇదంతా సందేశం చెప్పేలా కాకుండా ఒక ఎంటర్టెన్మెంట్ విధానంలోనే చూపించాం. ఇందులో తెలుగుకల్చర్, ట్రెడిషన్ చాలా అద్భుతంగా చూపించాం.

**అనూప్ రూబెన్స్ మ్యూజిక్ గురించి?**

నా మొదటి సినిమాలోనే ఇంత అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు ఈ. విషయంలో అనూప్‌కి థాంక్స్ చెపుతున్నాను.

**నిర్మాత సురేష్‌పాటిల్ గురించి?**

ఆయనకి స్పెషల్‌గా థాంక్స్ చెబుతున్నా. ఆయన వలనే ఈ సినిమా పాజిబుల్ అయ్యింది.

**మీరు తెలుగులో మాట్లాడుతున్నారు కదా?**

-నాన్న సైడ్ తెలుగు. హిందూపూర్. అమ్మ సైడ్ కన్నడ. జై బాలయ్య. **మీ ఫేవరేట్ జోనర్ ఏంటి?** నాకు యాక్షన్ సినిమాలు ఇష్టం. నేను చేయబోయే నెక్ట్స్ సినిమా యాక్షన్ జోనర్‌లో వుంటుంది.

# కమిటీ కుర్రోళ్లు రీ రిలీజ్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.పి. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదువంశీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 9న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి ఈటీవి విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' టీం ప్రీ స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది. ప్రి స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్‌లో ప్రొడ్యూసర్ నిహారిక కొణిదెల మాట్లాడుతూ, మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి మరోసారి థాంక్‌యూ సోమచ్. నా ఇండస్ట్రీ జర్నీ ఈటీవీ డీ జూనియర్స్ షోతో స్టార్ట్ చేశారు. నన్ను ఆడియన్స్‌కి పరిచయం చేసేన ఈటీవీకి థాంక్‌యూ సోమచ్. ఈటీవిలో వచ్చే కంటెంట్ మీ మా మన అనుకునేలా వుంటుంది.'కమిటీ కుర్రోళ్ళు' అలాంటి సినిమానే. మీ సినిమాలా అనుకొని తీశాం. ఈ సినిమా ఈటీలో రావడం మేము తీసుకున్న బెస్ట్ డెసిషన్. సెప్టెంబర్ 12న ఈటీవి విన్‌లో మా 'కమిటీ కుర్రోళ్ళు' రీ రిలీజ్ అవుతుంది. థియేటర్‌లో ఎలా అయితే పండగ, జాతరలా ఎంజాయ్ చేశారో, ఈటీవీ విన్‌లో కూడా చూసి అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అన్నారు. డైరెక్టర్ యదువంశీ మాట్లాడుతూ, 'కమిటీ కుర్రోళ్ళు'ని ప్రేక్షకులు వోన్ చేసుకున్నందుకు థాంక్‌యూ సోమచ్. మీ అందరికీ రుణపడి వుంటాను. ఈ సినిమాలో నటించిన అందరూ గొప్పనటులుగా కెరీర్‌లో ముందుకు వెళ్తారు. ఈ అవకాశం ఇచ్చిన నిహారికకి, రమేష్‌కి ధన్యవాదాలు. ఒక మెమరినీ బంధించి, అందరి బయోపిక్‌గా సినిమా మీ ముందు పెట్టాం.ఈ సినిమా ఈటీవి విన్‌లో రావడం చాలా ఆనందంగా వుంది. ఇది పక్కా తెలుగు సినిమా. ఇలాంటి సినిమా ఈటీవీ విన్‌లో వుండాలి. ఈ సినిమాని ప్రోత్సహించి నిహారికకి, ఈటీవి విన్‌కి ధన్యవాదాలు.12న ఈ సినిమా ఈటీవీ విన్‌లో వస్తుంది. అందరూ సపోర్ట్ చేయాలి అని కోరారు. 'కమిటీ కుర్రోళ్ళు'గా నటించిన యాక్టర్స్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమా విడుదలై నెలరొజులౌతుంది. కానీ ఈ రోజే రిలీజైన ఫీలింగ్ వుంది. చూసిన ప్రతి ఒక్కరి నుంచి ప్రశంసలు అందుతూనే వున్నాయి. మంచి కంటెంట్ ఇస్తే కొత్త పాత చూడకుండా థియేటర్స్‌కి వచ్చి హిట్ చేస్తారని మా తెలుగు ఆడియన్స్ మరోసారి ప్రూఫ్ చేశారు. మాకు ఒక గుర్తింపు ఇచ్చారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మంచి కంటెంట్ వున్న సినిమాలు చేస్తాం. మా సినిమా ఈ టీవీ విన్‌లో రావడం చాలా ఆనందంగా వుంది అన్నారు.



# చిన్న రూపాలు.. పెద్ద విజయాలు !



ఇంటి పనులు పూర్తయిన తర్వాత ఖాళీ దొరికితే చాలు చాలామంది టివి సిరీయల్స్‌కో, మొబైల్‌కో అంకితమవుతారు. కానీ సుజాత ఆలోచనలు వేరు. సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకున్నారు. పెన్సిల్‌తో వివిధ పదార్థాలపై ఆకృతులు వేస్తూ.. వాటికి రంగులద్దుతూ 'ఔరా' అనిపిస్తున్నారు. దీనికోసం ఈమె ఏ శిక్షణా తీసుకోలేదు. యూట్యూబ్ వీడియోలూ చూడలేదు. మరెలా సాధ్యమైంది.

నడకుడితి సుజాతది కృష్ణా జిల్లా యనమలకుదురు. భర్త ఆదిశేషవర్మ రవాణాశాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తుంటారు. సాధారణ గృహిణిగా ఉన్న ఆమెకు తానూ ప్రత్యేకంగా నిలబడాలనే కోరికైతే బలంగా ఉంది. నిత్యం పత్రికలు చదువుతుండేవారు. వాటిలో సూక్ష్మ చిత్రాల వచ్చిన కథనాలు సూజాతను బాగా ఆకట్టుకునేవి. ఈ క్రమంలోనే తానూ అలా ఎందుకు చేయకూడదనే 15 ఏళ్ల క్రితం ఆలోచన వచ్చింది. అప్పటినుంచి నిరంతరం సాధన చేసేవారు. పక్షుల గుడ్లు, విత్తనాలు, పప్పు, మసాలా దినుసులు.. ఇలా అనిననటిపై చిత్రాలు గీసేవారు. ఓసారి సుజాత ఇల్లు శుభ్రం చేస్తుండగా నాలుగు బల్లి గుడ్లు దొరికాయి. వాటిలో మూడు ముట్టుకోగానేపగిలిపోయాయి. మిగలిన ఒక్కదానిపై పెన్సిల్‌తో భారత చిత్రపటాన్ని వేసి రంగులు అద్దారు. దానికి 2023 ఆగస్టులో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు వచ్చింది అదే ఏడాది వివిధ రకాల విత్తనాలను సేకరించి వాటిని రంగులు అద్దారు. దానికి 2023 ఆగస్టులో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు వచ్చింది. అదే ఏడాది వివిధ రకాల విత్తనాలను సేకరించి వాటికి రంగులద్ది..



ఇండియా మ్యాప్ ఆకృతిని తయారుచేశారు. దీనికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. ఇటీవల టూత్‌పిక్‌ల మీద రాసిన వందేమాతం గేయానికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించారు. ఇటువంటి అవార్డులకు ఆప్షై చేసేందుకు తన ముగ్గురు కూతుళ్లు సహాయం చేస్తుంటారని సుజాత చెబుతున్నారు. ఏదైనా పండుగలు, స్నేహితుల పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలకు తానే స్వయంగా చిత్రాలు గీసి బహుమతిగా ఇస్తుంటారు. ఇవేకాకుండా పుచ్చ కాయలు, కందిపప్పు, పుట్నాల పప్పు, బాదంపప్పు వంటి వాటిపై 150 వరకు డిజైన్లువేశారు. ఇదండీ సుజాత కళాత్మక కథాకమామీషు.

# వీటిని వేడినీళ్లలో కరిగించేయొచ్చు !



నెలసరిలో వినియోగించే ప్రతి శానిటరీ న్యాప్‌కిన్ మొదట చెత్తబుట్టకు చేరుతుంది. ఆపై పర్యావరణ కాలుష్యంలో భాగమై, పలు అనారోగ్యాలకూ కారణమ వుతుంది. ఇలా కాకూడదనుకుంది సారిక పాలక్ కులకర్ణి. పర్యావరణానికి అనుకూలంగా, రసాయనరహితంగా, అలాగే వినియోగించిన తర్వాత తేలికగా నీటిలో కరిగిపోయేలా ప్యాడ్ రూపొందించాలను కుంది. దీనికోసం అధ్యయనం చేసింది. పలు పరిశోధనలూ చేపట్టింది. అలా 'క్రెసా' శానిటరీ న్యాప్‌కిన్ తయారీతో పర్యావరణ సమస్యకు చక్కటి పరిష్కారాన్నిస్తోంది.

సారికది పుణె. ఎమ్ఐటిలో మెకానికల్ ఇంజినీరింగ్ చేసింది. భర్తతో కలిసి అమెరికా వెళ్లి, ఫిలడెల్ఫియా విశ్వవిద్యాలయంలో ఇండస్ట్రియల్ డిజైనింగ్‌లో మాస్టర్స్‌లో చేరింది. అప్పుడే శానిటరీ న్యాప్‌కిన్‌ల మెరుగుదలపై యూనివర్సిటీ అందించిన ప్రాజెక్టుకు పనిచేసే అవకాశం దొరికిందిమెకు. 'ప్యాడ్స్‌ను వినియోగించిన తర్వాత వాటిని పారవేయడంలో నేనెదుర్కొన్న ఇబ్బందులు మిగతావారందరికీ ఉంటాయనే ఆలోచన నా మనసులో నిత్య ఉండేది. ఇది పర్యావరణానికెంతో చేటు చేస్తోందని, ప్రపంచస్థాయిలో ఈ సమస్య ఎంతో పెద్దదనీ తెలుసు. ఈ సమస్యకు ప్రత్యామ్నాయంగా ఏదైనా చేయాలను కునేదాన్ని. ప్రాజెక్టులో భాగంగా ఓ అంతర్జాతీయ ఫార్మా కంపెనీలో ప్యాంటీ లైనర్ రీడిజైన్ కూడా చేశా. చాలామంది నుంచి ప్రశంసలూ అందుకున్నా. ఆ తర్వాత చదువు పూర్తయింది. మహీంద్రా హినోడె, ఆక్వాఫైన్ కార్పొరేషన్‌వంటి సంస్థల్లో పనిచేసి పలు రకాల ఉత్పత్తులను డిజైన్ చేసిన అనుభవనాన్ని అందుకున్న తర్వాత ఇండియాకు తిరిగొచ్చానని చెబుతుందీమె.

**పరిశోధనలతో...** ప్యాడ్‌లను పారవేసే పాత, అపరిశుభ్రమైన పద్ధతికి ముగింపు పలకాలను కుంది సారిక. ప్యాడ్ తొలగించిన తర్వాత దాన్ని బయటకు పారవేయడానికి బదులు, స్నానాల గదిలోనే సులభంగా కరిగించే పద్ధతి కనిపెట్టాలనే ఆలోచన వచ్చిందిమెకు. అలాగే ప్యాడ్‌లు చేతి పర్సులో సులభంగా ఇమిడిపోయేలా ఉండాలనుకుంది. దాంతో పుణె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లోని బీహెచ్ఏయూ ఇన్‌స్టిట్యూట్‌ను సంప్రదించిందీమె. మహిళల ఆరోగ్యం, పర్యావరణాన్ని ప్రభావితం చేయగలిగేలా ఆలోచన ఉండడంతో ప్రభుత్వం నుంచి రూ.15 లక్షల నిధులు అందాయి. దీంతో



అధ్యయనంతో పాటు పలు పరిశోధనలు చేపట్టగలిగా. 'క్రెసా గ్రీన్‌టెక్' స్థాపించి, ప్లాస్టిక్ రహిత, కాలుషనయంలేని, స్నానాల గదిలోనే వేడినీటిలో తేలికగా కరిగించగలిగే శానిటరీ న్యాప్‌కిన్‌ను తయారుచేశా. దీనికి పేటెంట్‌నూ తీసుకున్నా. ఎగ్జిబిషన్లలో ప్రదర్శించడం, స్టార్టప్ పోటీల్లో నాల్గొనడం వంటివన్నీ మా ఉత్పత్తిని మార్కెట్‌లోకి వెళ్లేలా చేశాయి. వీటి తయారీలో పెట్రోకెమికల్ ఉత్పత్తులు, రసాయనాలు వినియోగించలేదు. దీంతో ఎటువంటి అలర్జీలు, అనారోగ్యాలు రావు. త్వరితగతిని పీల్చుకునే గుణం ఇందులో ఉంటుంది. ముఖ్యంగా వినియోగించిన తర్వాత ఈ ప్యాడ్‌లను వేడినీళ్లలో ముంచినా లేదా వాటిపై వేడినీటిని పోసినా చాలు వెంటనే కరిగిపోతాయి. ప్లాస్టిక్ రహితం కావడంతో ఇది పర్యావరణానికీ చేటు చేయదు. పర్యావరణ పరిరక్షణగానే కాకుండా, ఈ ఆవిష్కరణ ద్వారా మహిళల ఆరోగ్యం, పరిశుభ్రతను మెరుగుపరచాలనే లక్ష్యం నెరవేరింది. ప్రస్తుతం మార్కెట్‌లో మా ఉత్పత్తి లభ్యమవుతోందని చెబుతున్న సారిక పరిశోధన మహిళలందరికీ ఓ వరమే కదూ.


# చిలుకే సింగారమాయెరా !












పెరట్లోని చెట్లపై వాలితే చాలు.. ఆ ప్రదేశానికే ప్రత్యేకత. అయితే, సాధారణంగా చిలుకనగానే పచ్చరంగు, వంపు తిరిగిన ఎర్రటి ముక్కుతో ఉన్నవే గుర్తొస్తాయి. కానీ, పంచ రంగుల్లోనూ ఇవి కనిపిస్తాయి. పైగా పక్షుల్లోకెల్లా తెలివైనవి. అందుకే, చూడముచ్చటగా ఉండే చిట్టి చిలకమ్మలంటే చిన్నా, పెద్దా అందరికీ ఇష్టం. ఇవన్నీ పక్కనపెడితే.. ఇప్పుడివి నేటితరం అమ్మాయిల ఫ్యాషన్‌లో ఫేవరెట్ ట్రెండ్‌గా సందడి చేస్తున్నాయి. ముఖ్యంగా నగల డిజైన్లలో ఒదిగిపోయి.. ఇటు ఆధునికత కోరుకునేవారినీ, అటు సంప్రదాయంగా కనిపించాలనుకునేవారిని కూడా మెప్పిస్తున్నాయి. దాంతో లోలాకులూ, నెక్లెస్‌లూ, ఉంగరాలు..ఒకటేమిటి అమ్మాయిలు ధరించే అన్ని రకాల ఆభరణాలపైనా చేరి అదరహో అనిపిస్తున్నాయి. అచ్చంగా బంగారంతో చేసిన చిలుకలే కాదు, నవరత్నాలు పొదిగినవీ, పోల్కీ కుందన్లు, పచ్చలూ, ముత్యాలు వంటివి చేర్చినవి, కుందన్లతో జత కట్టినవీ.. ఇలా చాలానే ఉన్నాయి. అన్నీ అందంగా కనిపించేలా చేయడమే కాదు, ఆడంబరతనూ తెచ్చిపెడుతున్నాయి. మరింకెందుకాలస్యం ఈ ట్రెండ్‌ని మీరూ ఫాలో అయ్యి పచ్చని చిలుకలు తోడుంటే అంటూ మురిసిపోండి.





# టీ తలనొప్పిని తగ్గించేస్తుందా?





ఈ రోజు ఉదయాన్నే టీ తాగలేదు.. అందుకే తలనొప్పి.. ఎన్నిసార్లు వినుంటాం, అనుంటాం? అంతెందుకు తలనొప్పి వచ్చినా, దీన్నే ఆశ్రయిస్తుంటాం. నిజంగానే టీ దాన్ని తగ్గించేస్తుందా? ఉదయాన్నే పనులు చకాచకా అవ్వాలంటే మనల్ని నడిపే ఇంధనం.. చాలావరకూ టీనే! అల్లం, యాలకులు,దాల్చినచెక్క మెత్తగా దంచి వేస్తాం కదా! ఆ ఘుమఘుమకే సంగం ప్రాణం లేచొస్తుంది. ఇక తాగాక తెలియని ఉత్సాహం శరీరంలోకి చేరుతుంది. బయట వాతావరణం చల్లగా ఉన్నా, పనులు ఒత్తిడిలో బుర్ర పని చేయనని మొరాయించినా మనలో చాలామంది చూసేది దానివైపే కదూ! ఆఫీసైనా, పనుల్లో పడ్డామంటే తిండి సరికదా.. నీళ్లూ గుర్తుండవు మన ఆడాళ్లకు. ఆ డీహైడ్రేషన్ కాస్త తలనొప్పికి దారితీస్తుంది. ఓ కప్పు వేడివేడిగా తీసుకుంటామా..కాస్త నీళ్ల భర్తీ ఉండె అయ్యి ఉపశమనం కలుగుతుంది. అదీకాక ఉదయాన్నే లేస్తాం కదా.. ఆచల్లగాలికీ తలపట్టేస్తుంది. అల్లం, యాలకులతోపాటు టీలో ఉండే కెఫీన్ ఆ సమస్యకు చెక్ పెట్టేస్తాయి. ఇక వాటి సువాసనలైతే ఆరోమా థెరపీలా పనిచేస్తాయి. కాబట్టి, ఉపశమనం దొరుకుతుంది. అయితే ఇంకేం చక్కగా తాగేయొచ్చు అనుకుంటున్నారేమో! టీ.. ఐరన్, కొన్ని మైక్రో న్యూట్రియంట్లను శరీరం గ్రహించకుండా చేయగలదు. ఆందోళన, కడుపుబ్బరం,నిద్రలేమికీ దారితీయగలదు. వీటి కారణంగానూ తలనొప్పి వస్తుంది. కాబట్టి, తాగండి.. అయితే రెండుసార్లకు మించొద్దు. తలనొప్పి, ఒత్తిడి అంటూ పదే పదే తాగితే మాత్రం అనారోగ్యాలను కొని తెచ్చుఉన్నట్టే. ఇంకా ఈ కాలం తప్పక అల్లం, దాల్చినచెక్క వంటివి చేర్చుకుంటే ఆరోగ్యానికీ ప్రయోజనం. అయితే భోజనానికి, నిద్రకు ముందు మాత్రం తీసుకోవద్దు. అదండీ టీ సంగతి ఆస్వాదించండి కానీ.. అలవాటుగా మార్చుకోకండి.. సరేనా?

## చెలి చిట్కా

గుండె నొప్పి వున్నచోట 200 గ్రాములు దురదగుండాకు ముద్దవేసి నొప్పి వున్నచోట పెట్టే ఇత్తడి చెంబులో వేడిబొగ్గులు వేసి కాపడం పెడితే గుండెనొప్పి కొన్ని సం.ల వరకు అగుపడదు. మోకాలు నొప్పులకు కూడా ఈ వైద్యం పని చేయను.

# భయాన్ని జయించండి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: నన్ను విచిత్రమైన భయాలు వెంటాడుతున్నాయి. వీధులు లేదా రోడ్డు మీద ఎవరైనా నిమ్మకాయలు దిష్టి తీసి వుంటే ఆ దారిలో పోలేను. తప్పదు అనుకుంటే అతికష్టం మీద రోడ్డు చివరగా తప్పించుకుని పోవాలనిపిస్తుంది. అలావెళితే ఇక అదే మనసులు మెదులుతూ అలజడి సృష్టిస్తుంది. రాత్రుల్లో కలలో ఆ దృశ్యాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో కలలో పాములు కనిపించి కాటేయడానికి వెంటబడుతున్నట్టు కనిపిస్తాయి. ఒక్కోసారి నా ప్రక్కన ఉన్నవారిని కాటేసినట్టుకనినపిస్తుంది. ఆ సమయంలో వల్లంతా చమటపట్టి మెలుకువ వస్తుంది. నీళ్ల తాగి, ధైర్యం తెచ్చుకోవడానికి చాలా సమయం పడుతుంది. ఇదిలా ఉండగా ఏదైనా వస్తువును ముట్టుకుంటే కనీసం ఏడుసార్లు ముట్టుకోవాలి అనిపిస్తుంది. ఒక్కోసారి ఇంకా ఎక్కువసార్లు ముట్టుకుంటాను. అలాగే చేసిన పనులను పదేపదే చేయాలి అనిపిస్తుంది. ఎంబిబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న నాకు ఇదొక మానసిక సమస్య అని తెలుసు అర్థం లేని భయాలకు గురవుతున్నాను అన్న విషయం కూడ అర్థం అవుతున్నది. అయితే నా అంతకు నేను ఈ సమస్య నుంచి బయట పడలేక పోతున్నాను. పదవతరగతి నుంచి ఈ సమస్య వెంటాడుతున్నది. అయితే ఎవరికీ చెప్పలేదు. ఆరు నెలల క్రితం మా అమ్మ గుర్తించి ఆరా తీసింది. బలవంతంగా సైక్రరియాట్రిస్టు వద్దకు తీసుకెళ్లించి ఆయన అన్ని పరీక్షలు చేసి మందులు రాసిచ్చారు. ఈ రుగ్మతను (ఓసిడి అబ్సెసిస్ కంపల్సివ్ డిజార్డర్) అంటారని, దీర్ఘకాలం మందులు వాడాలని చెప్పారు. ఆరు నెలల నుంచి మందులు వాడుతున్నప్పటికి కొద్దికూడ తగ్గలేదు. దీనితో మా అమ్మ బెంగళూరు నిమ్‌హాన్స్ ఆసుపత్రికి వెళదాం అంటోంది. ఈ దశలో ఈ సమస్యనుంచి బయటపడేమార్గం చెప్పండి.

- ఒక సోదరి, విజయవాడ



జవాబు : అమ్మా సైకియాట్రిస్టు చెప్పిట్టు మీరు ఓసిడి సమస్యతో బాధపడుతున్నారు. ఆయన చెప్పినట్టు దీర్ఘకాలం మందులు వాడాల్సి వుంటుంది. మీరు పదవతరగతి చదివేటప్పటినుంచి ఉందంటున్నారు. సహజంగా మానసిక రుగ్మతల్లో సగం టీనేజ్‌లోనే ప్రారంభం అవుతాయి. ప్రారంభ దశలోనే గుర్తించి కౌన్సెలింగ్ లేదా చికిత్స తీసుకుంటే కొద్ది రోజుల్లోనే తగ్గిపోతాయి. సంవత్సరాలు గడిచే కొద్దీ రుగ్మత తీవ్రరూపదాల్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి దశలో ఎక్కువ రోజులు ఒక్కోసారి సంవత్సరాల తరబడి మందులు వాడాల్సి ఉంటుంది. సహజంగా ఓసిడి ఉన్నవారిలో భయం, ఆందోళన ఒత్తిడి, అనుమానం, సెంటిమెంట్లు ఎక్కువగా ఉంటాయి. దీనికి అనేక కారణాలు ఉంటాయి. వంశాను గత లక్షణాలు, పెంపక లోపం బాల్యం నుంచి అతి జాగ్రత్తలు పాటించడం, మూఢనమ్మకాలు హార్మోన్ల అసమతుల్యత తదితర అంశాలు కారణాలుగా ఉంటాయి. కాబట్టి ముందు అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవడానికి ప్రయత్నం చేయండి వైద్య విద్యార్థిఅయిన మీకు అన్ని తెలుసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. భయం, ఆందోళన నుంచి బయటపడే మార్గాలు చూడండి. ఒత్తిడి నిర్వహణ పద్ధతులు నేర్చుకోండి. ఆత్మ విశ్వాసం పెంచుకుని అసంకల్పితంగా మమ్మల్ని అలజడకి గురిచేసే పరిస్థితులను ఎదుర్కోండి. సమతుల ఆహారం మంచి వ్యాయామం చేస్తూ శారీరక శక్తి సామర్థ్యం పెంచుకోండి. ధ్యానం, సెల్ఫ్ హిప్నాటిజం ద్వారా మానసిక నియంత్రణ అలవాటు చేసుకోండి. సంకల్పంతో పదే పదే చేయాలన్న తపనను జయించండి. వీలైతే ధైర్యంగా దిషి తీసిన నిమ్మకాయలను ధైర్యంగా దాటి భయాన్ని జయించండి. మందులతో పాటు వీటిని ఆచరిస్తే త్వరగా బయటపడుతారు. నిమ్‌హార్డ్ ఆసుపత్రి గొప్పదే అయినప్పటికి, మీ సైకియాట్రిస్టే చాలనిపిస్తుంది.

వ్యధ

# నోరూరించే బాల్ మిఠాయి


ఉత్తరాఖండ్ వాసుల తియ్యటి వంటకం బాల్ మిఠాయి. ఇది గబుక్కున చూస్తే మన జీడీల్లా కనిపిస్తూ నోరూరిస్తుంది.



దీన్ని చేసేందుకు.. ఖోయా 3 కప్పులు, పంచదార 2 కప్పులు, నెయ్యి చెంచా, గసగసాలు చారెడు కావాలి. ఈ మిఠాయి ఎలా చేయాలంటే. గసగసాలను వేయించి పక్కనుంచాలి. ఒక కప్పు పంచదారను అర కప్పు నీళ్లపోసి చిక్కగా పాకం అయ్యాక దించేయాలి. పాన్‌లో చెంచా నెయ్యి, 3 కప్పుల ఖోయా వేసి లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేడి చేయాలి. అందులో కప్పు పంచదార వేసి..కలియ తిప్పుతుండాలి. రెండు నిమిషాల తర్వాత పంచదార పాకంలో ఒక పావు కప్పు చిన్న పాత్రలోకి తీసి.. మిగలింది ఇందులో వేసి మూడు నిమిషాలు ఉడికించాలి. చిక్కబడి, ముదురు రంగు వచ్చేవరకూ ఉంచి, దించేయాలి. ఒక శుభ్రమైన ట్రేలో కుంచె సాయంతో నెయ్యి రాసి.. ఖోయా మిశ్రమాన్ని సమంగా సర్దాలి. కాస్త చల్లారాక.. నచ్చిన ఆకృతిలో ముక్కలు కోయాలి. దీర్ఘచతురస్రాల్లా ఉంటే బాగుంటాయి. వీటిని పాకంలో ముంచి తీసి.. వేయించిన గసగసల్లో దొర్లించి తీస్తే సరి. తియ్యతియ్యటి బాల్ మిఠాయి తయారై పోతుంది. తిని ఆనందించడమే తరువాయి.

# మోక్ష గురువు

ఆధ్యాత్మికం



గురుగీత **వివిధ రకాల గురువులను గూర్చి ప్రస్తావిస్తుంది.** ఉద్దవేశ్ బువా అసలు పేరు శ్యామదాస్, జూన్ 9, 1865లో జన్మించాడు. బాల్యం నుండి ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపేవాడు. ఆయన సాధు సంతులను దర్శించే వాడు, సేవించే వాడు. ఒకసారి కాలి నడకన యాత్ర సాగించాడు. షేగాంలో గజానన్ మహారాజును దర్శించాడు. ఆయన ఇక్కడ నుండి పశ్చిమం వైపు పో నీ మోక్ష గురువు లభిస్తాడు అని పలికారాయన. షిరిడీని గూర్చి, అందుండే సాయినాథుని గూర్చి ఉద్దవేశ్ విన్నాడు. షిరిడీ చేరాడు. ద్వారకామాయిలో సాయి బాబా లేదు. ఎక్కడికో అడవులలోకి వెళ్లి ఉంటారని అక్కడ ఉన్న ఒక ముసలమ్మ చెప్పింది. సాయిని వెతుక్కుంటూ అడవులలోని వెళ్ళాడు. అక్కడొక వ్యక్తి కనిపిస్తే, సాయి బాబాను గూర్చి అడిగాడు. ఆ వ్యక్తి మొరటుగా సమాధానమిచ్చాడు. మరల ద్వారకామాయికి వచ్చాడు. అక్కడ ఉన్న ముసలమ్మకు ఆ విషయం చెప్పాడు. ఆమె ఆయనసాయిబాబాయే అన్నది. ఆశ్చర్యపోయాడు ఉద్దవేశ్ బువా. ఆ వ్యక్తి ద్వారాకామాయిలోనికి రాగానే, పాద నమస్కారం చేశాడు ఉద్దవేశ్. నా మోక్ష గురువు ఎలా లభ్యమవుతాడు అని అడిగాడు ఉద్దవేశ్. మోక్ష గురువు కోసం 5 సంవత్సరాలు వేచి యుండు. రొట్టెనంతా ఒకేసారి ఎలా మింగగలవు? సహనంతో కూడిన నిరీక్షణ సాధకునికి అవసరం అన్నాడు సాయిబాబా. అతడు 5 సంవత్సరాలు ఆగాడు. 5 సంవత్సరాలు గడిచాక (సాయి) నా మోక్ష గురువు అని తెలిసింది. అన్నాడు ఉద్దవేశ్. సాయి ఉద్దవేశ్‌కు అనేక అనుభవాలను ప్రసాదించాడు. నీవే అలనాటి ఉద్దవుడవు. నేను కృష్ణుడను అని అనుభవ పూర్వకంగా సాయి అతనికి తెలిపాడు. సాయి 11 నాణాలు సమర్పించు అన్నారు. ఉద్దవేశ్ సాయిబాబాతో బాబా 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, మనకు కలిపి మొత్తం 11 సమర్పించాను అన్నాడు. భక్తుడు సర్వస్య శరణాగతి చేసిన నాడే గురు కటాక్షం లభిస్తుంది. అంతటి సమర్పణ సాయికి చేయగలిగిన నాడే, సాయి మోక్ష గురువు అవుతాడు సాధకునకు.

- యం.పి.సాయినాథ్

ఆట



# ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లు ఖరారు

## భారత్, పాక్ మధ్య మ్యాచ్ సందిగ్ధం

## ఫస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో టీమిండియా ఢీ

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనే టీమ్‌లు ఖరారయ్యాయి. ఈ ట్రోఫీ కోసం ఎనిమిది జట్లు నిర్ధారించబడ్డాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. ఫిబ్రవరి 19న టోర్నీ ప్రారంభం కానుంది. అయితే భారత్ జట్టు పాకిస్థాన్‌తో ఆడుతుందా లేదా అనేది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ ఎనిమిది జట్లలో ఆరు ప్రంచ కప్‌లు గెలిచిన రెండు టీమ్‌లు లేకపోవడం గమనార్హం. ఈ రెండింటిలో వెస్టిండీస్, శ్రీలంకక జట్లు ఉన్నాయి. ఇప్పటికే రెండు టీమ్‌లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించ లేదు. పాకిస్థాన్ వెళ్లి అక్కడ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడే పరిస్థితి టీమిండియాకు లేదు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న దృష్ట్యా పాక్‌లు వెళ్లి అక్కడ మ్యాచ్ ఆడేందుకు భారత్ సర్కార్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు. ఇదే సమయంలో ఇప్పటికే ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. ఈ నేపథ్యంలో ఒక వేళ భారత్ జట్టు పాకిస్థాన్‌కు వెళ్లపోయినా, టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించకపోయినా శ్రీలంకకు అవకాశం దక్కుతుంది. అయితే ప్రస్తుతం అనర్హులుగా ఉన్న శ్రీలంక, వెస్టిండీస్ జట్లకు ఐసీసీ నిబంధన కలిసి వచ్చే అవకాశం కూడా ఉంది. వన్ డే ఇంటర్నేషనల్ (ఓడిఐ) ప్రపంచ కప్-2023 టోర్నమెంట్‌లో టాప్ 8లో స్థానం సంపాదించడం తప్పనిసరి. కానీ ఈ రెండు జట్లు టాప్ 8లో లేవు. శ్రీలంక పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉండగా, వెస్టిండీ టీమ్ 2023 వన్డే ప్రపంచ కప్‌కు అర్హత సాధించ లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుండి శ్రీలంక జట్టు తొలిసారి నిష్క్రమించింది. గత సీజనులో కూడా వెస్టిండీస్ జట్టు అర్హత సాధించ లేదు. కానీ ఈ టోర్నీలో ఆఫ్గనిస్థాన్ జట్టు తొలి సారి ఆడనుంది. వన్డే ప్రపంచ కప్‌లో ఆఫ్గనిస్థాన్ జట్టు 6వ స్థానంలో నిలిచిలింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్గనిస్తాన్‌కు చోటు దక్కింది. దక్షిణాఫ్రికా తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. 1998లో వెస్టిండీస్‌ను ఓడించి విజయం సాధించింది. తదుపరి 2000లో న్యూజిలాండ్, 2002లో శ్రీలంక-భారత్ జాయింట్ విన్నర్స్‌గా, 2004లో వెస్టిండీస్, 2006-2009లో ఆస్ట్రేలియా, 2013లో భారత్, 2017లో పాకిస్థాన్ టైటిల్ గెలిచాయి. పాకిస్థాన్, ఆఫ్గనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. తొలి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ మధ్య ఫిబ్రరి 20న జరగనుంది. ఇక మార్చి 1వ తేదీన షెడ్యూల్ ప్రకారం ఇండియా పాకిస్థాన్ హై వోల్టేజీ మ్యాచ్ జరగనుంది.





## కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో..

# నైట్ రైడర్స్ జయభేరి

### లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ జయభేరి మోగించింది. సొంత మైదానంలో తొలుత బ్యాటింగ్ చేసిన లూయిస్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఈ లక్ష్య సాధనలో నైట్ రైడర్స్ 19.1 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో 189 పరుగులు చేసి విజయం సాధించింది. నైట్ రైడర్స్ తరపున వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ కీరన్ పోలార్డ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. సిక్సర్ల వర్షం కురిపిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపించాడు. కేవలం 19 బంతుల్లోనే 52 పరుగులు సాధించి సత్తా చాటాడు.

కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)-2024లో భాగంగా సెయింట్ లూసియా కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో పోలార్డ్ తుఫాన్ న్నింగ్స్‌తో అదరగొ ట్టాడు. కాగా సీపీఎల్ తాజా ఎడిషన్‌లో పోలార్డ్ ట్రిన్‌బాగో నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఓపెనర్లు, కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 26 బంతుల్లో 34 పరుగులు, జె చార్ల్స్ 14 బంతుల్లో 29 పరుగులు చేసి శుభారంభం అందించగా, రోస్టన్ చేజ్ హాఫ్ సెంచరీతో రాణించారు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన చేజ్ 40 బంతుల్లో 56పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడికి తోడు భను క రాజపక్స 29బంతుల్లో 33పరుగులు చేసి ఫర్వాలేద నిపించాడు. ఫలితంగా లూసియా కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 187 పరుగులు సాధించింది. ట్రిన్‌బాగో బౌలర్లలో సునిల్ నరైన్, వకార్ సలామ్‌ఖీల్ రెండేసి వికెట్లు తీయగా, టెర్రాన్స్ హిండ్స్, పోలార్డ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ క్రమంలో లూసియా కింగ్స్ విధించిన లక్ష్య ఛేదనకు దిగిన ట్రిన్‌బాగోకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు జేసన్ రాయ్ 15 బంతుల్లో 16 పరుగులు, సునిల్ నరైన్ 8 బంతుల్లో 14 పరుగులతో విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ షకెరె పారిస్ 33 బంతుల్లో 57 పరుగులతో రాణించి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. మిగిలిన వాళ్లలో నికోలస్ పూరన్ 17 పరుగులు, కేసీ కార్టీ 15 పరుగలతో పూర్తి నిరాశపరచగా, పోలార్డ్ రంగంలోకి దిగిన తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. ప్రత్యర్థి జట్టు బౌలర్లను ముప్పు తిప్పలు పెడుతూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఏడు సిక్సర్ల సాయంతో 19 బంతుల్లో 52 పరుగులు చేసి జేయంగా నిలిచాడు. 19వ ఓవర్లోనే నాలుగు సిక్సర్లు బాది జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక ఆఖరి ఓవర్‌లో అకీల్ హోసేన్ ఫోరు బాదడంతో మరో 5 బంతులు మిగిలి ఉండగానే ట్రిన్‌బాగో గెలుపు ఖాయమైంది. లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిసిన పోలార్డ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు..

# బుచ్చిబాబు టోర్నీలో.. జోరు కొనసాగిస్తున్న హైదరాబాద్

### ఛత్తీస్‌గఢ్ ముందు 518 పరుగుల భారీ లక్ష్యం

**ఢిల్లీ:** ఆలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు తమ జోరు కొనసాగిస్తోంది. చెన్నైలో ఛత్తీస్‌గఢ్ జట్టుతో జరుగుతున్న ఫైనల్లో హైదరాబాద్ ప్రత్యర్థి జట్టుకు 518 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. మ్యాచ్ మూడో రోజు హైదరాబాద్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 281 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ నాహుల్ సింగ్ 68 పరుగులు, 8 ఫోర్లు, 2 సిక్స్‌లు, రాహుల్ రాధేశ్ 41 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించారు. ఛత్తీస్‌గఢ్ బౌలర్ జీవేశ్ 6 వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు ఛత్తీస్‌గఢ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌట్ కావడంతో హైదరాబాద్‌కు 236 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. హైదరాబాద్ బౌలర్లలో అనికేత్‌రెడ్డి 4 వికెట్లు తీయగా, రోహిత్ నాయుడు, తనయ్ త్యాగరాజన్‌లకు తలో 3 వికెట్ల చొప్పున లభించాయి. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 118.4 ఓవర్లలో 417 పరుగులు చేసింది. రోహిత్ రాయుడు155 పరుగులు, 8ఫోర్లు, 8 సిక్స్‌లతో భారీ సెంచరీ సాధించాడు. అభిరత్ 85 పరుగులు, 10 ఫోర్లు, 1 సిక్స్, రాహుల్ రాధేశ్ 48 పరుగులు, 7ఫోర్లు చేసి ఆకట్టుకున్నారు. ఇక తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం శ్రేయస్, సర్ఫరాజ్ దులీప్ ట్రోఫీతో బిజీగా ఉండగా, సూర్య, ఇషాన్ గాయాల బారిన పడ్డారు.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పైకి రోహిత్, కోహ్లీ, జైస్వాల్

### ఆడకపోయినా మెరుగుపడిన ర్యాంకింగ్స్!

**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పలువురు టీమిండియా ప్లేయర్లు తమ స్థానాన్ని మెరుగుపరచుకున్నారు. ఈ వారం ర్యాకింగ్స్‌లో శ్రీలంక ఆటగాళ్లు భారీగా ర్యాకింగ్స్‌ను మెరుగుపర్చుకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో భారీ లబ్ది పొందిన లంక ప్లేయర్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఈ టెస్ట్ ర్యాంకింగ్స్‌కు సంబంధించి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధారం ప్రకటించింది. ర్యాంకింగ్స్‌లో భారత్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ తలో స్థానాన్ని మెరుగుపరుచుకున్నారు. ఈ ముగ్గురు తాజా ర్యాకింగ్స్‌లో 5, 6, 7 స్థానాలకు ఎగబాకారు. గత కొంతకాలంగా భారత్ టెస్ట్ క్రికెట్ ఆడనప్పటికీ ఈ ముగ్గురి ర్యాంకింగ్స్ మెరుగుపడటం గమనార్హం. వీరితో పాటు, టాప్-10లో ఉస్మాన్ ఖ్వాజా, మొహమ్మద్ రిజ్వాన్, ఖర్నస్ లబూషేన్ కూడా తో స్థానం మెరుగుపర్చుకుని 8, 9, 10 స్థానాలకు ఎదిగారు. అలాగే జో రూట్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, స్టివ్ స్మిత్ టాప్-4 బ్యాటర్లుగా కొనసాగుతున్నారు. ఇక ఈ వారం ర్యాంకింగ్స్‌లో లంక ప్లేయర్లు తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో సత్తా చాటిన ధనంజయ డిఇసిల్వ మూడు స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి, అదే టెస్టులో రాణించిన కమిందు మెండిస్ ఆరు స్థానాలు పైకి ఎగబాకి 20వ స్థానానికి చేరకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో పై పైకి ఎగబాకిన లంక ఆటగాళ్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన నిసాంక ఏకంగా 42 స్థానాలు మెరుగుపర్చుకుని 39వ స్థానానికి ఎగబాకాడు. కాగా టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లోనూ లంక ఆటగాళ్లు భారీగా లబ్ది పొందారు. మిలన్ రత్నాయకే 26వ స్థానం, విశ్వ ఫెర్నాండో 13, లహీరు కుమార 10 స్థానాలు మెరుగుపర్చుకుని 85, 31, 32 స్తానాలకు ఎగబాకారు. ఇక ఈ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్, జోష్ హాజెల్‌వుడ్, జస్ప్రిత్ బుమ్రా టాప్-3లో కొనసాగుతున్నారు. భారత్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ హ్యాట్రిక్

### మలేసియాపై గ్రాండ్ విక్టరీతో సెమీ ఫైనల్స్

**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో భారత్ హాకీ జట్టు హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఈ టోర్నీలో ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌లు నెగ్గిన టీమిండియా, బుధవారం మలేషియాతో తలపడింది. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చలాయించిన భారత్ 8-1 తేడాతో భారీ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లోఓ రాజ్‌కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. అతడు తొలి మూడు క్వార్టర్స్‌లో అదరకొట్టాడు. రాజ్‌కుమార్ 3వ నిముషం, 25వ నిముషం, 33వ నిముషం బంతిని నెట్స్‌లోకి పంపాడు. అత్యుత్తమ ఆట తీరుతో ఈ విజయంలో రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషించాడు. ఇక పెనాల్టీ కార్నర్ ద్వారా అరజీత్ సింగ్ హుందాల్ ి6వ నిముషం, 39వ నిముషంగా రెండు గోల్స్‌తో ఆకట్టుకున్నాడు. జుగ్‌రాజ్ సింద్ 7వ నిముషంలోను, హర్మన్ ప్రీత్ సింగ్ 22వ నిముషం, ఉత్తమ్ సింగ్ 40వ నిముషంలో ఒక్కో గోల్స్‌తో రాణించారు. మరోవైపు గత ఏడాది రన్నర్స్ మలేషియా ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓటమి చెందగా, మరొటి డ్రా చేసుకుంది. దీంతో మలేషియా సెమీ ఫైనల్స్ ఆశలు సంక్లిష్టంగా మారాయి. మలేషియా చివరి రెండు మ్యాచ్‌ల్లో జపాన్, కొరియాను ఢీకొట్టనుంది. కాగా ఇదే టోర్నమెంట్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో చైనాపై 3-0, రెండో మ్యాచ్‌లో జపాన్‌పై 5-1 తేడాతో నెగ్గింది. ఇక ఈ టోర్నీలో భారత్ తదుపరి మ్యాచ్‌లు కొరియాతో ఈ నెల 12న, పాకిస్థాన్‌తో 14న ఆడనుంది.

## వాణిజ్యం

# ఇండియన్ మేడ్ చిప్ మా కల: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్‌లో చిప్‌లకు ఎప్పుడూ కొరత రాదని భరోసా ఇచ్చారు. ఢిల్లీలో సెమికాన్ 2024 కాన్ఫరెన్స్‌లో సెమీకండక్టర్ల రంగానికి చెందిన కంపెనీల ప్రతినిధులు, నిపుణులను ఉద్దేశించి ఆయనప్రసంగించారు. దేశంలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా వారిని కోరారు. 'ప్రపంచంలో ప్రతి పరికరంలో భారత్‌లో తయారైన చిప్ ఉండాలన్నది మా కల. భారత్‌ను సెమీ కండక్టర్ పవర్‌హౌస్‌కు మార్చేందుకు చేయాల్సిందంతా చేస్తాం. దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్‌ఉంది. ఆ మూడు సంస్కరణలకు అనుకూల ప్రభుత్వం, తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం, ఆశావహమార్కెట్. టెక్నాలజీ రుచి ఏంటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరో చోట దొరకడం కష్టం' అని భారత్‌లో వృద్ధికి అనుకూలంగా ఉన్న వాతావరణం గురించి మోడీ వారికి వెల్లడించారు. 'ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అత్యంత ముఖ్యం. ఆర్థిక వ్యవస్థల్లో వివిధ రంగాల్లో అలాంటి సరఫరా గొలుసును సృష్టించడానికి భారత్ కృషి చేస్తోంది. కొవిడ్ సమయంలో ఈ విషయంలో మనకు ఎదురుదెబ్బలు తగిలాయి. మీరు భారత్‌లో పెట్టుబడులు పెడితే, 21వ శతాబ్దంలో చిప్స్ కొరత ఎప్పటికీ రాదు. ఒక డయోడ్ దాని శక్తిని ఒక దిశలోనే తీసుకెళ్తుంది. కానీ భారత్ చిప్ పరిశ్రమకు ప్రత్యేక డయోడ్లు ఉన్నాయి. వాటికి శక్తి రెండువైపులా వెళ్తుంది. మీరు పెట్టుబడి పెట్టండి. విలువను సృష్టించుకోండి. మీకు ప్రభుత్వం స్థిరమైన విధానాలను అందిస్తుంది. మీ వ్యాపారాఆన్ని సులభతరం చేస్తుంది' అని మోడీ హామీ ఇచ్చారు. కరోనాకు పుట్టినిల్లయిన చైనాలో వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన ఆంక్షలు అమలు చేయడంతో ఆదేశ దిగుమతులపై ఆధారపడిన పలు దేశాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. అలా ఇబ్బందులకు గురైన విభాగాల్లో సెమీకండక్టర్ల రంగం ఉంది.



# 200 మంది ఎగ్జిక్యూటివ్‌లకు శాంసంగ్ ఉద్వాసన!

**ముంబై, సెప్టెంబర్ 11:** ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ శాంసంగ్ ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వ్యాపారం మందగించడంతో భారత్‌లోని కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్‌లుగా విధులు నిర్వహిస్తున్న 200 మందిని తొలగించనుంది. మొత్తం 2వేల మందికిపైగా ఉన్న ఎగ్జిక్యూటివ్‌లలో దాదాపు 10శాతం మందిపై ఈ ప్రభావం పడనుంది. సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించారు. యూజర్ల డిమాండ్ తగ్గడంతో శాంసంగ్ విక్రయాలు క్షీణించాయి. దీంతో స్మార్ట్‌ఫోన్ వ్యాపారంలో శాంసంగ్ వాటా క్రమంగా తగ్గింది. ఈ క్రమంలో కంపెనీ ఖర్చులను తగ్గించే పనిలో పడింది. అందులో భాగంగా లేఆఫ్‌ల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, సపోర్ట్ ఫంక్షన్ విభాగంలోనే తొలగింపులు ఉండనున్నాయి. ఉద్యోగం కోల్పోయిన వారికి ఒప్పందం ప్రకారం మూడు నెలల వేతనం, ఇతరత్రా ప్యాకేజీలు ఇవ్వనున్నారు. అయితే ఈ ప్రకటనను కంపెనీ వెల్లడించక ముందే ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాన్వేషణ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. శాంసంగ్ గతంలో వృద్ధిపథంలో దూసుకుపోతున్న తరుణంలో ఉద్యోగుల జీతాలను దాదాపు రెట్టింపు




చేసింది. ప్రస్తుతం వ్యాపారం గణనీయంగా మందగించడంతో దిద్దుబాటు చర్యలకు సిద్ధమైంది. అయితే దీపావళి తర్వాత కూడా విక్రయాల్లో పురోగతి కనిపించకపోతే లేఆఫ్‌లు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గతేడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ విభాగంలో శాంసంగ్ వాటా 18.4శాతంగా ఉండేది. ఈ యేడాది అదే సమయానికి 18.1 శాతానికి పడిపోయింది. గత త్రైమాసికంలో షావోమీ 18.9 శాతం వాటా, వివో 18.8శాతం వాటా కలిగి ఉంది.

# నాలుగేళ్ల కనిష్టానికి క్రూడ్ ధరలు

**ముంబై, సెప్టెంబర్ 11:** గ్లోబల్ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలకు అనుగుణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ విక్రయ ధరలను చమురు కంపెనీలు మార్పులు చేస్తుంటాయి. అయితే ఈ క్రమంలో క్రూడ్ ధరలు ఏకంగా 4 యేళ్ల కనిష్టానికి చేయడంతో భారతీయ వాహన ప్రియుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. దీపావళిలోపు రేట్ల తగ్గింపు గిఫ్ట్ మోడీ ప్రభుత్వం అందించాలని ఆశిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించి త్వరలో శుభవార్త వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు వేగంగా పడిపోవడం ఆశలను పెంచుతున్నాయి. వాస్తవానికి డిమాండ్ పడిపోవచ్చనే అంచనాలు క్రూడాయిల్ ధరలను దాదాపు 33 నెలల కనిష్టానికి తగ్గించాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. డబ్ల్యూటిఐ ముడిచమురు అక్టోబర్ ఫ్యూచర్స్ 3.5శాతం పడిపోయి బ్యారెల్‌కు 66.34 డాలర్లకు చేరుకుంది. అలాగే బ్రెంట్ ముడి చమురు నవంబర్ ఫ్యూచర్స్ కూడా బ్యారెల్ 69.70 డాలర్లకు పడిపోయింది. దీంతో క్రూడాయిల్ ధరలు 70 డాలర్ల కంటే తక్కువగా 2021 స్థాయికి తగ్గడం విశేషం. ముడి చమురు ధరల పతనానికి అనేక కారణాలున్నాయి. చైనాలో వినియోగం క్షీణించడం ఒపెక్ దృక్పథాన్ని బాగా ప్రభావితం చేసింది. దీని కారణంగా వారి డిమాండ్ అంచనా గతనెలలో కూడా తగ్గింది. ప్రపంచ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్న ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల పెరుగుదల కారణంగా చైనాలో డిమాండ్ తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ప్రపం చంలోనే అతిపెద్ద ముడి చమురు కొనుగోలుదారైన చైనా కొనుగోళ్లను తగ్గిస్తోంది. దీంతోపాటు ఫ్రాన్సిస్ తుపాను కూడా సరఫరాపై ప్రభావం చూపుతోంది. ఇక భారతదేశం విషయానికి వస్తే, ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు ఈ యేడాది మార్చిలో ఇంధన ధరలను తగ్గించాయి. మార్చి 14, 2024న పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు రూ.2 తగ్గింది. ఈ విషయాన్ని ప్రభుత్వ చమురు మార్కెటింగ్‌కంపెనీలు ఐఒసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రకటించాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి తగ్గింపులను వారు వాహనదారులకు అందించ లేదు. అయితే క్రూడాయిల్ భారీగా పతనం కావడంతో ఇంధన ధరలు తగ్గుతాయన్న అంచనాలు మరోసారి పెరిగాయి.




# 20 లక్షల కోట్లకు భారత్ 'ఇవి' మార్కెట్: నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇదే స్థాయిలో కొనసాగితే 2023 నాటికి దేశ ఇవి మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని తెలిపారు. అలాగే అదే సమయానికి యేటా కోటి ఇవి వాహనాలు అమ్ముడవుతాయని అంచనా వేశారు. సియామ్ వార్షిక సదస్సులో మాట్లాడిన రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ, 2030 నాటికి ఇవి ఫైనాన్సింగ్ మార్కెట్ రూ.4 లక్షల కోట్లకు చేరవచ్చు. అలాగే భారత ఆటోమొబైల్ రంగం 5 కోట్ల ఉద్యోగాలను సృష్టించగల సామర్థ్యం ఉంది. ప్రస్తుతం దేశంలో 30 లక్షల ఇవిలు రిజిస్టర్ అయ్యాయి. మొత్తం అమ్మకాల్లో 56శాతం టూ-వీలర్లు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇవి విక్రయాలు 45 శాతం పెరిగాయని గడ్కరీ చెప్పారు. ఇదే సమావేశంలో పాత వాహనాల స్క్రాపేజ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు స్క్రాపేజ్ చేసే వాహనాలకు బదులు కొత్త వాటిపై 3శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నాయి. మరిన్ని ప్రయోజనాలతో పరిశ్రమ స్క్రాపేజ్ విధానాన్ని ప్రోత్సహిచే చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో మరో రెండేళ్లలో ఇవి ధరలు పెట్రోల్, డీజిల్ వాహనాలతో సమానంగా మారుతుందని గడ్కరీ ప్రస్తావించారు.




# అదానీతో ఒప్పందంపై కెన్యాలో విమానాశ్రయ సిబ్బంది ఆందోళన

**కెన్యా, సెప్టెంబర్ 11:** కెన్యా ప్రభుత్వం, అదానీ గ్రూప్ మధ్య జోమో కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయ సుందరీకరణ, అభివృద్ధిపై జరగనున్న ఒప్పందాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. బిల్డ్ అండ్ ఆపరేట్ విధానంలో జరగనున్న ఈ ఒప్పందం కింద ఎయిర్‌పోర్టు 30యేళ్ల పాటు అదానీ గ్రూప్ నిర్వహణలో ఉండనుంది. ఎయిర్‌పోర్టులో అత్యాధునిక సౌకర్యాలు, అదనపు రన్‌వే, టెర్మినల్‌ను నిర్మించనున్నారు. కెన్యా ఎయిర్‌పోర్టు వర్కర్స్ యూనియన్ మాత్రం ఈఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది జరిగితే చాలా ఉద్యోగాలుపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఒప్పందంలోని నియమ నిబంధనలు కెన్యాకు ప్రతికూలంగా ఉన్నాయని చెబుతోంది. వాస్తవానికి గత వారమే అదానీ గ్రూప్‌తో మిగిలిన చర్చలను విరమించుకోవాలని ఉద్యోగ సంఘం హెచ్చరించింది. లేకపోతే సమ్మెకు వెళతామని తేల్చి చెప్పింది. ఉద్యో గుల సమ్మె కారణంగా విమానాల రాకపోకల్లో జాప్యం నెలకొందని కెన్యా ఎయిర్‌వేస్ ప్రకటిం చింది. కొన్ని సర్వీసులు రద్దయ్యే అవకాశం కూడా ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు సోమవారం కెన్యా కోర్టు ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. లాసొసైట్, కెన్యా మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన కేసు విచారణ జరిగే వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య నష్టాల్లో మొదలైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. సెన్సెక్స్ ఉదయం 81,928.12 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లో కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 398 పాయింట్లు నష్టపోయి 81,523 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 122



పాయింట్లు నష్టపోయి 24,918 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఒఎన్‌జిసి, విప్రో, ఎస్‌బిఐ, హిండాల్కో, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, అదానా ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, కోల్‌ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.